

# సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

ఉత్తరాంధ్ర
విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం

సోమవారం 13-10-2025 పేజీలు: 15


## భారత్ ఘోర పరాజయం..!

- ఆసీస్ ఘన విజయం
- రెండో ఓటమి
- ఆస్ట్రేలియా చేతిలో ఓడిన భారత మహిళ జట్టు
- భారత్ భారీ స్కోరు చేసినా ప్రయోజనం శూన్యం
- 49 ఓవర్లకే మ్యాచ్ ఫినిష్ చేసిన ఆస్ట్రేలియా
- ఉత్కంఠ భరితంగా సాగిన మ్యాచ్



6వ పేజీలో





## విశాఖకు మహర్దశ

2వ పేజీలో

- విశాఖ లో డేటా సెంటర్, ఓపెన్ కేబుల్ ల్యాండింగ్ స్టేషన్ ప్రారంభించిన మంత్రి నారా లోకేష్
- ఏపీ ఆర్థిక రాజధానిగా విశాఖ ఎదుగుతుంది
- 2047 నాటికి ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా విశాఖ అభివృద్ధికి కృషి
- హైదరాబాద్ అభివృద్ధికి 30 ఏళ్లు పడితే విశాఖకు పదేళ్ళు చాలు
- అభివృద్ధి ప్రణాళికలతో మారనున్న విశాఖ దశాదిశ
- ప్రజాప్రతినిధులకు, అధికారులకు మంత్రి నారా లోకేష్ దిశానిర్దేశం



- స్టేడియం 'ఏ-గ్యాలరీ స్టాండ్' కు మిథాలిరాజ్ పేరు
- మూడో నంబర్ గేట్' కు రావి కల్పన పేరు పెట్టిన మంత్రి లోకేష్
- భారత్- ఆస్ట్రేలియా మధ్య మహిళల వన్డే ప్రపంచకప్ మ్యాచ్ ను వీక్షించిన మంత్రి

## సిపి ఔదార్యం..

- బాల బాలికలకు నేరుగా క్రికెట్ మ్యాచ్ తిలకించే అవకాశం
- 300 బాల బాలికలకు మ్యాచ్ పాస్ ల ఏర్పాటు

2వ పేజీలో

ఏపి ఆర్చరీ అసోసియేషన్ అధ్యక్షులుగా

## నందమూరి తేజస్విని



2వ పేజీలో



2 లో

వి ఏం ఆర్ డి ఏ

## కమిషనర్ కు ఆత్మీయ వీడ్కోలు


VMRDA

Visakhapatnam Metropolitan Region Development Authority

SALE OF RESIDENTIAL PLOTS

THUMMAPALA



Available Plots -14

Rate Per Sq.yd in Rs- 12,000/-

For More Details Contact

9848716168

Chairperson, VMRDA

UB Complex,Siripuram Junction,Visakhapatnam.

Metropolitian Commissioner, VMRDA

# విశాఖ కు మహర్దశ

**విశాఖ సిటీ, అక్టోబర్ 12, మేజర్‌న్యూస్:** ఏపీ ఆర్థిక రాజధానిగా విశాఖపట్నాన్ని తీర్చిదిద్దుతామని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ఏఐ ఎడ్జ్ డేటా సెంటర్, ఓపెన్ కేబుల్ ల్యాండింగ్ స్టేషన్ కు ఆదివారం ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం రుషికొండలో ఉన్న ఏ1 గ్రాండ్ కన్వెన్షన్ లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ విశాఖ 2047 నాటికి ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా మారుతుందని అంచనా వేశారు. హైదరాబాద్ అభివృద్ధికి 30 ఏళ్లు పైనే పట్టిందని విశాఖ అభివృద్ధి పదేళ్లకు మించి పట్టదన్నారు. కంపెనీలు తీసుకురావడం వెనుక ఉన్న తమ శ్రమను ప్రజలు గుర్తించాలని లోకేశ్ కోరారు. పెట్టుబడుల కోసం ఇప్పుడు మనం ఇతర దేశాలతో పోటీపడుతున్నామని ఈ కష్టాన్ని ప్రజలు అర్థం చేసుకున్నారని తెలిపారు.

**ఏపీ ఆర్థిక రాజధానిగా విశాఖపట్నం**

నేటి పెట్టుబడులు ఒక్కరోజులో రాలేదు. మంతెన రామరాజు, ఎన్ఆర్ఐ టీడీపీ నేత దొడ్డపనేని సాగర్, కాటంనేని భాస్కర్ ఈ ప్రాజెక్ట్ ను విశాఖపట్నానికి తీసుకురావడంలో ఎంతో కీలకపాత్ర పోషించారు. ఈ ప్రాజెక్ట్ వెనుక ఎంతో మంది కృషి ఉంది. గ్రేటర్ విశాఖపట్నం ఎకనామిక్ రీజియన్ 2047 నాటికి ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా మారుతుంది. విశాఖపట్నం ఏపీకి ఆర్థిక రాజధాని. ఇది మా అజెండా. ఒకే రాష్ట్రం-ఒకే రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణ మా విధానం. ప్రజలు ఆ విధంగానే ఎన్నికల్లో తీర్పు ఇచ్చారు. 94 శాతం సీట్లతో విజయం సాధించాం. సమర్థ పాలనకు, ఉద్యోగాల సృష్టికి, విశాఖను ఆర్థిక రాజధానిగా చేయడానికి ప్రజలు స్పష్టమైన మెజార్టీ ఇచ్చారని పేర్కొన్నారు.

**విశాఖ ప్రజలు ఎప్పుడూ టీడీపీతోనే ఉన్నారు**

ఈ నగరంపై నాకు ప్రత్యేకమైన ప్రేమ ఉంది. 2019లో రాష్ట్రంలో, ఇతర ప్రాంతాల్లో మేం ఓడిపోయినా విశాఖ ప్రజలు మాత్రం మాతోనే ఉన్నారు. విశాఖ ప్రజలు ధైర్యవంతులు. 2014 సమయంలో హుద్ హుద్ విపత్తు వచ్చినప్పుడు నగరం తీవ్రంగా నష్టపోయింది. అప్పుడు విశాఖ ప్రజలు నగర పునరుద్ధరణకు చంద్రబాబునాయుడు గారికి ఎంతో మద్దతుగా నిలిచారు. ఆ సమయంలో ప్రధాని మోదీ గారు కూడా నష్టాన్ని స్వయంగా చూశారు. ఇంత విధ్వంసం తర్వాత కూడా ప్రజలు చిరునవ్వుతో చేతులు ఊపుతూ స్వాగతం పలికారు. అది విశాఖ ప్రజల స్ఫూర్తిగా కొనియాడారు.

**దేశ చరిత్రలోనే అతిపెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి విశాఖకు వస్తోంది**

గత 17 నెలల్లో ఏపీకి వచ్చిన 120 బిలియన్ డాలర్ల పెట్టుబడుల్లో 50 శాతం కంటే ఎక్కువగా గ్రేటర్ విశాఖపట్నం ఎకనామిక్ రీజియన్ కు వచ్చాయి. దేశంలోనే అతిపెద్ద స్టీల్ ప్లాంట్ విశాఖకు వస్తోంది. భారతదేశ చరిత్రలోనే అతిపెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి విశాఖపట్నానికే వస్తోంది. దీనివల్ల శక్తివంతమైన ఎకోసిస్టమ్ అభివృద్ధి చెందుతుంది. సూపర్ సిక్స్ హామీల్లో చెప్పినట్లుగా 20 లక్షల ఉద్యోగాలు కల్పించడమే మా ప్రధాన లక్ష్యం. విశాఖలో 5 లక్షల ఐటీ ఉద్యోగాలు కల్పిస్తామన్నారు.

**ఏపీలో డబుల్ ఇంజన్ సర్కార్ బుల్లెట్ రైలులా దూసుకెళ్తోంది**

టీసీఎస్ కు 99 పైసలకే భూమి కేటాయించారని కొంతమంది నన్ను విమర్శించారు. కొంతమంది కోర్టుకు కూడా వెళ్లారు. అయినా మా నిర్ణయం వల్ల కాగ్నిజెంట్, యాక్సెంచర్, సత్వా, గూగుల్ వంటి సంస్థలు విశాఖకు వచ్చాయి. ఒక విధాన నిర్ణయం ఎన్నో మార్పులకు కారణమైంది. డబుల్ ఇంజన్ సర్కార్ మాత్రమే కాదు.. డబుల్ ఇంజన్ సర్కార్ బుల్లెట్ రైలులా దూసుకెళ్తోంది. ఏపీ ఆర్థిక అజెండాకు ప్రధాని నరేంద్ర మోదీ సహకరిస్తున్నారు. కేంద్రం చేపట్టే ఆర్థిక సంస్కరణల్లో ఏపీకి ప్రాధాన్యం ఇస్తున్నారు. విశాఖలో 3 లక్షల మంది యోగాంధ్ర నిర్వహించి గిన్నీస్ బుక్ వరల్డ్ రికార్డ్ సృష్టించాం. ఇది చూసి ప్రధాని గారు ఆశ్చర్యపోయారు. ఇదీ విశాఖ ప్రజల నిబద్ధత.

**ఏపీలో డబుల్ ఇంజన్ సర్కార్ వల్ల విశాఖ స్టీల్ ప్లాంట్ ను కాపాడుకోగలిగాం**

ఏపీలో డబుల్ ఇంజన్ సర్కార్ వల్ల విశాఖ స్టీల్ ప్లాంట్ ను కాపాడుకోగలిగాం. కేంద్రం స్టీల్ ప్లాంట్ కు రూ.11వేల కోట్ల సాయం చేసింది. రాష్ట్ర ప్రభుత్వం రూ.3వేల కోట్లు అందించింది. మూడు ఫర్నేస్ లు ఇప్పుడు పనిచేస్తున్నాయి. వంద శాతం సామర్థ్యంతో నడిపి ప్లాంట్ ను లాభదాయకంగా మారేలా చేస్తాం. నిధులు అడగాల్సిన అవసరం రాకూడదు. ఇదే మా లక్ష్యం. రూ.14వేల కోట్ల సాయం ద్వారా విశాఖ స్టీల్ ప్లాంట్ ను రక్షించడమే కాదు.. అభివృద్ధి దిశగా తీసుకెళ్తాం. ఇది కేవలం ఏపీ ఆర్థిక వ్యవస్థకు మాత్రమే కాదు.. దేశ ఆర్థిక వ్యవస్థకూ దోహదం చేస్తుంది. రైల్వే జోన్ సాధించాం, స్టీల్ ప్లాంట్ ను కాపాడుకున్నాం. ఇప్పుడు టీసీఎస్, కాగ్నిజెంట్, యాక్సెంచర్ వంటి ఐటీ కంపెనీలు వస్తున్నాయి. వచ్చే మూడు నెలల్లో విశాఖకు మరిన్ని పెట్టుబడులు వస్తాయి. ఏ ఒక్క పెట్టుబడి పొరుగు రాష్ట్రాలకు వెళ్లకూడదనే లక్ష్యంతో పనిచేస్తున్నాం. ఇది తొలి అడుగు మాత్రమే. మొత్తం ఎకో సిస్టమ్ రావాల్సిన అవసరం ఉంది. ఆ దిశగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సిఫీ ఛైర్మన్ రాజు వేగేశ్న, ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్స్ హర్షా రామ్, రాజేష్ తిరుమల రాజు, ఏపీఐఐసీ ఛైర్మన్ మంతెన రామరాజు, ఎమ్మెల్యే పెన్మత్స విష్ణుకుమార్ రాజు, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్, ఐటీ కమ్యూనికేషన్ అండ్ ఎలక్ట్రానిక్స్ సెక్రటరీ కాటంనేని భాస్కర్, ఏపీఐఐసీ ఎండీ అభిషిక్త్ కిషోర్, ఇతర ఉన్నతాధికారులు ఎన్.యువరాజ్ తదితరులు పాల్గొన్నారు.

విశాఖపట్నంలో భవిష్యత్ లో చోటు చేసుకునే మార్పులు,అవసరాలను దృష్టిలో పెట్టుకొని ప్రణాళికలు సిద్ధం చేయాలని రాష్ట్ర మానవ వనరులు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ప్రజాప్రతినిధులను, అధికారులను ఆదేశించారు. ప్రణాళికలు తయారీ విశాఖపట్టణం దశాదిశ మారేలా ఉండాలనీ సూచించారు. అభివృద్ధి చెందిన బెంగళూరు, పుణెలాంటి నగరాల్లో ఉండే ట్రాఫిక్ సమస్యలు ఇక్కడ ఉత్పన్నం కాకుండా చూడాలన్నారు. విస్తారమైన రోడ్లను అభివృద్ధి చేయాలని సూచించారు. విశాఖ వేదికగా బోలెడన్ని కంపెనీలు వస్తున్నాయని, దానికి తగ్గట్టుగా మాస్టర్ ప్లాన్లు సిద్ధం చేసుకొని ముందుకు వెళ్లాలని హితవు పలికారు. ఉత్తరాంధ్ర జిల్లాల అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులతో కలెక్టరేట్ మీటింగు హాలులో ఆదివారం ప్రత్యేకంగా సమావేశమైన ఆయన విశాఖపట్టణం, అనకాపల్లి, విజయగరం, శ్రీకాకుళం జిల్లాలతో కూడిన రీజియన్ అభివృద్ధి, ఇతర అంశాలపై సంక్షిప్తంగా సమీక్షించారు. ముప్పై ఏళ్ల భవిష్యత్తును ఊహించి ప్రణాళికలు రూపొందించాలని, ప్రజాప్రతినిధులు, అధికారుల మధ్య సమన్వయంతో కూడిన మేధోపరమైన చర్చ జరగాలని మంత్రి పేర్కొన్నారు. వివిధ కంపెనీలు ఏర్పాటు తద్వార ఈ రీజియన్ లో 5 లక్షల ఉద్యోగాలు యువతకు కల్పించటమే లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని, వాటికి అనుగుణంగా మౌలిక సదుపాయాలు వంటి అంశాలు ఇక్కడి నేతలు, అధికారులు సరైన విధంగా ఆలోచించి ప్రణాళికలు తయారు చేయాలని నిర్దేశించారు. ప్రజలకు ఇబ్బంది లేని విధంగా మిషన్ మోడ్ లో అభివృద్ధి జరగాలని, వారి ఆమోదయోగ్యమైన విధంగా నిర్ణయాలు తీసుకోవాలన్నారు. అలాగే రానున్న రోజుల్లో విశాఖ రీజియన్ లో ఐటీ పార్కులను ఏర్పాటు చేసేందుకు అనువైన ల్యాండ్ బ్యాంకులను సిద్ధం చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఐటీ సెక్రటరీ కాటమనేని భాస్కర్, శాసన సభ విప్ గణబాబు, నగర మేయర్ పీలా శ్రీనివాసరావు, తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు, ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్టు ఛైర్మన్ సీతంరాజు సుధాకర్, ఏపీ గ్రోవర్స్ ఆయిల్స్ సీడ్స్ కార్పొరేషన్ ఛైర్మన్ గండిబాబ్జీ, విశాఖపట్నం జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, అనకాపల్లి, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల కలెక్టర్లు విజయ కృష్ణన్, రాంసుందర్ రెడ్డి, స్వప్నిల్ దినకర్ పుండర్కర్, వి.ఎం.ఆర్.డి.ఎ. కమిషనర్ కె.ఎస్. విశ్వనాథన్, విశాఖపట్నం జేసీ కె. మయూర్ అశోక్, జిల్లా రెవెన్యూ అధికారి బీహెచ్ భవానీ శంకర్, భీమిలి ఆర్డీవో సంగీత్ మాధుర్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

**విశాఖ ఏసీఏ-వీడీసీఏ** అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో జరిగిన మహిళా క్రికెట్ ను విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఐసీసీ ఛైర్మన్ జై షా తో కలిసి తిలకించారు. విశాఖ స్టేడియంలో భారత మహిళా క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ మిథాలీ రాజ్ పేరుతో 'ఏ-గ్యాలరీ స్టాండ్' మరో క్రికెటర్ రావి కల్పన పేరుతో 'మూడో నెంబర్ గేట్' ను ఐసీసీ ఛైర్మన్ జై షా తో కలిసి మంత్రి నారా లోకేష్ లాంఛనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బీసీసీఐ అధ్యక్షులు మిథున్ మన్హాస్, ఏసీఏ అధ్యక్షులు కేశినేని శివనాథ్, ఏసీఏ కార్యదర్శి సానా సతీష్ పాల్గొన్నారు. అనంతరం భారత్- ఆస్ట్రేలియా మధ్య జరుగుతున్న మహిళల వన్డే ప్రపంచ కప్ మ్యాచ్ ను జై షాతో కలిసి మంత్రి నారా లోకేష్ వీక్షించారు.

# సిపి ఔదార్యం..

**(విశాఖ క్రైం : మేజర్ న్యూస్)**

విశాఖ నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చీ తన ఔదార్యాన్ని చాటుకున్నారు. ఒక పోలీస్ ఉన్నత అధికారి గానే కాకుండా, మానవీయత కలిగిన వ్యక్తిగా అందరిచే మన్ననలు పొందుతున్నారు. ఆయన ఏ పని తలపెట్టిన అందులో ఒక పరమార్థం ఉంటుంది, ఒక ప్రయత్నం ఉంటుంది, ఒక ప్రయోజనం ఉంటుంది. అందులో ఒక గొప్పతనం ఉంటుంది.



అందుకే ఆయన అందరికీ ఆత్మీయుడయ్యారు. పలు స్వచ్ఛంధ సంస్థలలో ఉంటున్న బాల బాలికలకు స్టేడియంలో ఐ.సి.సి మహిళా క్రికెట్ ప్రపంచ కప్ మ్యాచ్ ప్రత్యక్షముగా మ్యాచ్



వీక్షించేందుకు ఆయన అవకాశం కల్పించారు. నగరంలో గల పలు స్వచ్ఛంధ సంస్థలలో ఉన్న ఉన్న బాల బాలికలకు నగరంలో జరుగుతున్న



ఐ.సి.సి మహిళా క్రికెట్ ప్రపంచ కప్ మ్యాచ్ ప్రత్యక్షముగా వీక్షించే అవకాశం కల్పించాలనే సదుద్దేశంతో పోలీసు కమిషనర్ పదకుండు ఆర్గనైజేషన్ల నుండి సుమారు 300 మంది బాలబాలికలకు క్రికెట్ మ్యాచ్ పాస్ లు ఏర్పాటు చేయడం జరిగింది. సిపి సదరు బాలబాలికలను స్టేడియంలో కలిసి ముచ్చటించడం జరిగింది. ఇటువంటి అవకాశం కల్పించిన సిపికి ఆ బాల బాలికలు తమ కృతజ్ఞతలు తెలియజేస్తూ, సిపి తో ప్రత్యేకంగా ఫోటోలు దిగడం జరిగింది. ఈ సందర్భంగా వారందరూ సిపికి కృతజ్ఞతలు తెలియజేయడం కూడా జరిగింది.

# కమిషనర్ కు ఆత్మీయ వీడ్కోలు

**(మేజర్ న్యూస్, సిటీ బ్యూరో)**

ప్రజా సంబంధ శాఖకు డైరెక్టర్ మరియు సాధారణ పరిపాలన శాఖ ఎక్స్ అఫిషియో డిప్యూటీ సెక్రెటరీగా బదలీపై వెళ్తున్న విం ఆర్డీఏట్రోపాలిటన్ కమిషనర్ విశ్వనాథన్ ను జిల్లా కలెక్టర్, ఇంచార్జీ కమిషనర్ హరేంద్ర ప్రసాద్, వి ఎం ఆర్ డి ఏ చైర్మన్ ప్రణబ్ గోపాల్ ఇరువురు కలిసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భముగా వి ఏం ఆర్ డి ఏ చైర్మన్ ప్రణబ్ గోపాల్ మాట్లాడుతూ తాను బాధ్యతలను చేపట్టిన నుంచి ఇప్పటి వరకు మెట్రో పాలిటెన్ కమిషనర్ విశ్వనాథన్ తో కలిసి సమన్వయంతో ఇద్దరం కలసి పనిచేసి సంస్థను ముందుకు తీసుకొని వెళ్లేందుకు అనేక అభివృద్ధి ప్రణాళికలు రూపొందించుకోవడం జరిగిందన్నారు. వాటిలో కొన్ని కార్యరూపం దాల్చాయి మరికొన్ని కార్యరూపం దాల్చే సమయంలో ఈ బదలీ జరిగిందన్నారు. జిల్లా కలెక్టర్ హరేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ ఆయన చేపట్టిన పలు కార్యక్రమాల్లో ముఖ్యముగా బృహత్తర ప్రణాళిక రహదారుల నిర్మాణం ఆచరణలోకి తీసుకొని రావడం, గొలుసు కట్టు చెరువుల పునరుద్ధరణ వంటివి చాలా గొప్పవని, ప్రజాప్రతినిధులను సమన్వయం చేసుకొంటూ నగరాభివృద్ధికి ఎంతో కృషి చేసారని గుడియాడారు. విశ్వనాథన్ బదలీ విశాఖ నగరానికి గొప్ప నష్టమని ఆయన అభిప్రాయపడ్డారు. అనంతరం విశ్వనాథన్ మాట్లాడుతూ విశాఖలో పనిచేయడం ఒక గొప్ప అనుభూతి అని, చిరుద్యోగి నుంచి ఉన్నతఉద్యోగి వరకు అందరి సహకారంతో పలు అభివృద్ధి పనులు చేపట్టడం ఆనందమన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కమిషనర్ రమేష్, కార్యదర్శి మురళీకృష్ణ, ప్రధాన ఇంజనీర్ వినయ్ కుమార్, ఎస్టేట్ అధికారి దయానిధి, పర్యవేక్షక ఇంజనీర్లు భవానీ శంకర్ మధుసూదన రావు, ముఖ్య ప్రణాళిక అధికారిని శ్రీమతి శిల్ప, ముఖ్య గణాంకాధికారి హరిప్రసాద్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఏపి ఆర్చరీ అసోసియేషన్ అధ్యక్షులుగా

# నందమూరి తేజస్విని

**విశాఖ ఎడ్యుకేషన్, అక్టోబర్ 12, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ఆర్చరీ అసోసియేషన్ సమావేశంలో విశాఖ ఒక హోటల్లో జరిగింది. ఆర్చరీ అసోసియేషన్ ఆఫ్ ఇండియా పరిశీలకులుగా తెలంగాణ ఆర్చరీ అసోసియేషన్, జనరల్ సెక్రటరీ పి. అరవింద్ కుమార్, స్పోర్ట్స్ ఆథారిటి ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ పరిశీలకులుగా డియస్ఎ ఎన్ వెంకటేశ్వరరావు వ్యవహరించారు. ఆంధ్రప్రదేశ్ ఆర్చరీ అసోసిఏషన్ చైర్మన్ గా చెరుకూరి సత్యనారాయణ, అధ్యక్షులుగా నందమూరి తేజస్వీణి, ప్రధాన కార్యదర్శిగా బి. వెంకటరమణ, కోశాధికారి గా చెరుకూరి కృష్ణకుమారి, ఉపాధ్యక్షులుగా జి. ప్రేమ్ కుమార్, బి. శ్రావణ కుమార్, కె.నాగరతనమయ్య, పి.ఎ. రమణ తదితరులు 19 స్థానాల్లో ఎంపికయ్యారు. ఎన్నికల అధికారిగా అడ్వకేట్ కె.యస్ సురేష్ కుమార్, పి.రాజశేఖర్ వ్యవహరించారు.

# లోకేష్ కు టీమిండియా గిఫ్ట్

**విశాఖపట్నం, అక్టోబర్ 12, మేజర్‌న్యూస్:** టీమిండియా ప్లేయర్స్ సంతకాలు చేసిన స్పెషల్ టీ షర్ట్ ను ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ అందుకున్నారు. మహిళ క్రికెట్ పోటీలు తిలకించడానికి ఆదివారం విశాఖ వచ్చిన లోకేష్ ను ఆసియా కప్ టీమిండియా మేనేజర్ గా వ్యవహరించిన పి.వి ఆర్. ప్రశాంత్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఆసియా కప్ గెలుచుకున్నందుకు లోకేష్ అభినందనలు తెలియజేయగా.. కప్ గెలుచుకున్న ఆటగాళ్లు సంతకాలతో ఉన్న టీ షర్ట్ ను ప్రశాంత్ – లోకేష్ కు అందించారు. స్పెషల్ టీ షర్ట్ ను అందుకున్న తండ్రి లోకేష్ తో పాటు కుమారుడు దేవాన్ష్ ఎంతో మురిసిపోయారు. ప్రశాంత్ భీమవరం ఎమ్మెల్యే రామాంజనేయులు కుమారుడు కాగా, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అల్లుడన్న విషయం తెలిసిందే.



# ఐటీ విశ్వనగరంగా విశాఖ

## మంత్రి లోకేష్ కు గంటా రవితేజ కృతజ్ఞతలు



**విశాఖపట్నం, అక్టోబర్ 12, మేజర్‌న్యూస్:** విశాఖ ఐటీని ప్రపంచవ్యాపితం చేస్తున్న ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ కు యువ నాయకుడు, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తనయుడు గంటా రవితేజ కృతజ్ఞతలు తెలిపారు. విశాఖ పర్యటనకు వచ్చిన ఆయనకు రవితేజ ఆదివారం ఎయిర్ పోర్టులో మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా విశాఖ అభివృద్ధికి ప్రభుత్వం కనబరుస్తున్న ప్రత్యేక శ్రద్ధను ప్రస్తావించారు. రూ.56 వేల కోట్లతో గూగుల్ డేటా సెంటర్.. రూ. 85 వేల కోట్లతో రైడెన్ డేటా సెంటర్.. రూ. 16 వేల కోట్లతో సిఫీ డేటా సెంటర్ ఏర్పాటయ్యేలా చేసినందుకు లోకేష్ కు అభినందనలు తెలియజేశారు. త్వరలో ఏర్పాటు కానున్న టీసీఎస్.. కాగ్నిజెంట్.. యాక్సెంచర్.. వంటి కంపెనీలు వేలాది మంది యువతకు పెద్ద ఎత్తున ఉపాధి కల్పిస్తాయని పేర్కొన్నారు.

# వెల్లంకిలో మూతబడ్డ రైతు సేవా కేంద్రం

## - రైతుల అవస్థలు



**ఆనందపురం, అక్టోబర్ 12, మేజర్‌న్యూస్:** మండలంలోని వెల్లంకిలో గల రైతు సేవ కేంద్రం గత రెండు నెలలుగా మూతపడి ఉండడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ కేంద్రంలో నియమించబడ్డ వ్యవసాయ శాఖ సిబ్బంది గైర్హాజర్ కావడంతో మూసిన తలుపులతో సేవా కేంద్రం భవనం దర్శనమిస్తుంది. ఈ పంచాయతీ పరిధిలో గారి పేట, బొడ్డపాలెం, వెల్లంకి -1, వెల్లంకి-2 గ్రామాలు ఉన్నాయి. ఇక్కడ 70 శాతం మంది రైతులే ఉన్నారు. అసలే ఖరీఫ్ సీజన్ ఆరంభం కావడంతో రైతులకు విత్తనాలు, ఎరువులు అవసరం తో పాటు వ్యవసాయ సలహాలు కూడా కావాలి. ఈ నేపథ్యంలో సిబ్బంది విధులకు దుమ్మా కొట్టడంతో రైతులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. తక్షణమే అధికారులు తగిన చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

# బాల వికాస్ విద్యార్థులకు యూనిఫారంలు స్వెటర్లు పంపిణీ



**ఆనందపురం, అక్టోబర్ 12, మేజర్‌న్యూస్:** శ్రీ సత్య సాయి ఆదర్శ గ్రామం గొట్టిపల్లి ఇంటిగ్రేటెడ్ సేవా మందిరంలో ఆదివారం శ్రీ సత్యసాయి సేవా సంస్థలు విశాఖపట్నం జిల్లా విద్యా విభాగం, హెచ్ ఎస్ బి సి ఎంప్లాయిస్ అసోసియేషన్ సంయుక్తంగా 45 మంది బాలవికాస్ విద్యార్థులకు తెల్ల ఏక రూప దుస్తులను , స్వెటర్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా బాల వికాస్ కోఆర్డినేటర్ జయ మల్లాది బాల వికాస్ విద్యార్థులు విలువలతో కూడిన విద్యను అభ్యసించి ఉన్న స్థాయికి ఎదగాలన్నారు. రాష్ట్ర వేదం ఇంచార్జ్, హెచ్ ఎస్ బి సి ఉద్యోగస్తుల అసోసియేషన్ ప్రతినిధి ఐ ఎస్ గోపికృష్ణ మాట్లాడుతూ భగవాన్ శ్రీ సత్య సాయి బాబా వారి స్ఫూర్తితో తమ అసోసియన్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. బాల వికాస్ జిల్లా రిసోర్స్ పర్సన్ లు వి పద్మ, రాజు విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్య సాయి సేవా సంస్థలు విశాఖపట్నం జోన్ కోఆర్డినేటర్ మానాపురం సత్యసాయి కుమార్, మాజీ సర్పంచ్ కోరాడ నాయుడు బాబు, ఆదర్శ గ్రామం కోఆర్డినేటర్ డబ్బీరు విజయ్ కుమార్, కన్వీనర్ కోరాడ తమ్మనాయుడు, డిపి రాజు, బాలవికాస్ కోఆర్డినేటర్ డబ్బీరు. వెంకట సంతోష్ కిరణ్, సీనియర్ సేవాదళ్ వత్సవాయి కృష్ణమూర్తి రాజు, అందుకూరి కుమార్ ,సేవాదళ్ కోఆర్డినేటర్ డి కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమిని పరిరక్షించండి..!

## కదం తొక్కిన పాలవలస గ్రామస్తులు





**ఆనందపురం, అక్టోబర్ 12, మేజర్‌న్యూస్:** విశాఖ జిల్లా ఆనందపురం మండలం పాలవలస లో ప్రభుత్వ భూమిని కాపాడేందుకు గ్రామస్తులు కదం తొక్కారు. తమకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేస్తూ నినాదాలు చేసారు. సర్వే నంబర్ 82లో 21ఎకరాల ప్రభుత్వ స్థలం ఉంది. ఇక్కడ గతం లో ఇళ్ల పట్టాలు ఇచ్చేందుకు కేటాయించిన స్థలం ఆక్రమణ కు గురవుతుంటే చూస్తూ ఊరుకునేది లేదన్నారు. తమ గ్రామానికి వేరే ప్రభుత్వ స్థలాలు లేవని ఇదొక్కటే దిక్కని ఈ కాస్త భూమి అన్యాక్రాంతం అయిపోతే గ్రామావసరాలు ఎలా తీరుతాయని ఆగ్రహం వ్యక్తం చేసారు. ఆదివారం కొందరు వ్యక్తులు ఈ స్థలం లో రేకుల షెడ్ నిర్మించేందుకు యత్నించడం తో గ్రామస్తులు అడ్డుకుని నిర్మాణం పనులు ఆపు చేసారు. ఈ ప్రభుత్వ భూములలో నలుగురు ఆక్రమణదారులు పేరిట 7 ఎకరాలు ఉండగా మరో సుమారు 14 ఎకరాలు ప్రభుత్వ మిగిలి భూమిగా ఉంది. పోతిన సన్ని బాబు ఎకరా, దేవాడ ఎల్లయ్య రెడ్డి 3 ఎకరాలు, పోతిన వెంకటరావు ఎకరా, బంగారి అప్పారావు 2 ఎకరాలు వెరసి 7 ఎకరాల ప్రభుత్వ భూమిని ఆక్రమణలో ఉన్నట్లు ఆన్లైన్లో నమోదు అయింది .దీనిలో మూడు ఎకరాలలో డీ పట్టా ఉందని తమకు న్యాయం చేయాలనీ ఓ దళిత కుటుంబము ఆవేదన వ్యక్తం చేయగా అదే మూడెకరాల స్థలం లో తాను సాగులో ఉన్నాను అంటూ భీమిలి మండలం కాపులుప్పాడకు చెందిన విశ్రాంత ఆర్మీ ఉద్యోగి దేవాడ ఎల్లయ్య తన గోడు చెప్పుకొచ్చారు. వీరు ఇరువురు తమకు న్యాయం చేయాలని ఆనందపురం పోలీసులను ఆశ్రయించారు. మొత్తం గా ఈ పాలవలస ప్రభుత్వ స్థలం లో ఇళ్ల స్థలాల కోసం ఓ ప్రక్క గ్రామస్థులు,మరో ప్రక్క దళిత కుటుంబం, విశ్రాంత ఆర్మీ ఉద్యోగి తమకే న్యాయం చేయాలనీ ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# రౌడీ షీటర్లు పద్ధతి మార్చుకోవాలి..!

- నేరాలకు పాల్పడకుండా సత్ప్రవర్తనతో నడుచుకోవాలి
- రౌడీషీటర్లకు వన్ టౌన్ సిఐ కౌన్సిలింగ్
- నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరికలు
- సి.పి ఉత్తర్వులతో ఏసిపి కాళీ దాస్ నేతృత్వంలో కౌన్సెలింగ్ నిర్వహించిన వన్ టౌన్ సీఐ జీడీ బాబు



**(విశాఖ క్రైం : మేజర్ న్యూస్)**

ప్రశాంత పాత నగరమైన వన్ టౌన్ పోలీసుస్టేషన్ పరిధిలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఉండేందుకు పోలీసులు తగు చర్యలు చేపడుతున్నారు. సమస్యాత్మక ప్రాంతాల్లో నిఘాను కట్టుదిట్టం చేశారు. ఎక్కడికక్కడ సిసి కెమెరాలను అమర్చారు. ఎక్కడైనా ఎటువంటి సంఘటనలు జరిగినా తక్షణమే స్పందించేందుకు పోలీసులు సన్నద్ధంగా ఉన్నారు. నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీ నగర భద్రతపై ఇప్పటికే పలు సాహసోపేత నిర్ణయాలు తీసుకొని వాటిని అమలు చేస్తున్నారు. ఇందులో భాగంగా నగరంలో గల పలువురు ప్రతి ఆదివారం రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ ఇచ్చి వారు సత్ప్రవర్తనతో మెలిగేలా చూడాలని సిపి ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో వన్ టౌన్ పోలీస్ స్టేషన్ల పరిధిలో గల రౌడీషీటర్ లను స్టేషన్ కు రప్పించి హార్బర్ ఏసీపీ కాళీ దాస్ నేతృత్వంలో సీఐ జీడీ బాబు వారికి కౌన్సిలింగ్ ఇచ్చారు. ఎటువంటి నేరాలు కానీ అలాగే సంఘ వ్యతిరేక చర్యలకు కానీ పాల్పడకుండా, కష్టపడి పని చేసుకుంటూ, సత్ప్రవర్తనతో మెలగాలని కౌన్సిలింగ్ చేశారు. రౌడీ షీటర్ లుగా మారినవారు సత్ప్రవర్తనతో ఇతరులకు మంచి చేసే విధంగా మసలుకోవాలని పేర్కొన్నారు. నేర ప్రవృత్తిని పూర్తిగా వదిలి వేయాలని చెప్పారు. సమాజంలో తాము కూడా ఒక బాధ్యత గల వ్యక్తులు గా వ్యవహరిస్తూ తమ కుటుంబాలకు మంచి పేరు తీసుకు వచ్చేలా మారాలని వెల్లడించారు. తాము మారితే వారి కుటుంబం కూడా సంతోషంగా ఉంటుందని అన్నారు. ఎంత చెప్పినా పోలీసుల మాటలు పెడచెవిని పెట్టి పాత పద్ధతిలో వెళితే మాత్రం చూస్తూ ఊరుకునే ప్రసక్తి లేదని హెచ్చరించారు. ప్రజలకు ఇబ్బంది కలిగేలా వ్యవహరిస్తూ,చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతూ,నేరాలు చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఇప్పటికైనా తమ జీవనశైలిని మార్చుకొని కష్టపడి పని చేసుకుంటూ కుటుంబాన్ని బాగా చూసుకోవాలని చెప్పారు. పూర్తిగా నేరాలను వదిలేయాలని తెలిపారు. ప్రతి రౌడీ షీటర్ పై నిఘా ఉంటుందని,ఏదైనా అలజడి కనిపిస్తే ఈసారి ఉపేక్షించేది లేదని సీఐ జీడీ బాబు రౌడీలకు హెచ్చరించారు.

### రౌడీషీటర్ల ఇళ్లపై అర్ధరాత్రి ఆకస్మిక తనిఖీలు

వన్ టౌన్ పోలీస్ స్టేషన్లోని రౌడీ షిటర్ల ఇళ్ళపై అర్ధరాత్రి ఆకస్మిక తనిఖీలు చేపట్టబడినట్లు సీఐ జి.డి. బాబు తెలియజేశారు. ఈ తనిఖీల ముఖ్య ఉద్దేశ్యం ు రౌడీ షిటర్లు తమ ఇళ్లలో లేదా ఇతర స్థలాలలో గంజాయి, మత్తు పదార్థాలు లేదా ప్రజా శాంతి భంగం కలిగించగల ఇతర వస్తువులను దాచివున్నట్లయితే తక్షణం .. పట్టుబడేలా..నేర నియంత్రణకై అవసరమైన చర్యలు తీసుకోవడమేనని చెప్పారు. ఈ కార్యక్రమంలో 5 బృందాన్ని సభ్యులుగా ఏర్పాటు చేసి, పలు ప్రాంతాల్లో సమన్వయంగా తనిఖీలు జరిపివున్నట్లు పేర్కొన్నారు. ముందస్తు నేర నివారణ చర్యల భాగంగా నిర్వహించిన ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు భద్రతా భరోసా కల్పించడమే ప్రధాన లక్ష్యమని అలాగే రౌడీ షీటర్స్ ఉన్న వ్యక్తుల కుటుంబ పరిస్థితుల గురించి అక్కడి నుండే సమగ్ర సమాచారం తీసుకుని అవసరమైన సహాయాన్ని అందించే విధానమే అనుసరించబడ్వచ్చని చెప్పారు. రౌడీ షీటర్స్ ఉన్న వ్యక్తులు నేరనిర్వహణకు పాల్పడటానికి యత్నిస్తే , ప్రజా శాంతికి వ్యతిరేకంగా ఏమైనా జరిగితే కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. సామాజిక, ఉపాధి సహాయ కార్యక్రమాల ద్వారా పునరావాసం చేయించేందుకు పోలీస్ వర్గాలు సహాయపడతాయని సీఐ జీడీ బాబు తెలిపారు.

# జీరుపేటలో ఎర్రయమ్మ మృతికి నివాళులర్పించిన వై.సి.పి నాయకులు



**భీమునిపట్నం, అక్టోబర్ 12, మేజర్‌న్యూస్:** భీమిలి నియోజకవర్గం వైసిపి జిల్లా కార్యదర్శి జీరు వెంకటరెడ్డి తల్లి జీరు ఎర్రయమ్మ ప్రథమ వర్ధంతి సందర్భంగా జీవీఎంసీ 2వ వార్డు జీరుపేటలో ఆయన నివాసం వద్ద విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్ భీమిలి నియోజకవర్గం కన్వీనర్ మజ్జి శ్రీనివాసరావు చిన్న శ్రీను హాజరయ్యి నివాళులు అర్పించారు. వారితో పాటు ఎంపీపీ వాసురాజు, మాజీ విఎమ్ ఆర్డీ ఏ చైర్మన్ అక్కరమాని. విజయనిర్మల, భీమిలి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్.జనార్దనరావు, అక్కరమాని.రాము నాయుడు, రంగూరి. రాంబాబు, శిల్లా.కరుణాకర్ రెడ్డి, అక్కరమాని.మంగరాజు, చినబాబు, చెట్ల.ఎల్లయ్య రెడ్డి, చిల్లా.బాబాయ్ రెడ్డి, వెంపాడ రమణ, పందిరి.విజయ్, ఉప్పాడ. నాగేశ్వరావు, గుండశి.మధు, పిన్నింటి.ఎర్రయ్య రెడ్డి,సీరపు. అప్పలరెడ్డి, మునకాల. ఆదినారాయ రెడ్డి, నీలాపు.శంకర్ రెడ్డి,చిల్ల.వెంకటరమణ,చిల్ల.సూరిబాబు,చిల్ల.గణేష్ రెడ్డి, జీరు.వేణు గోపాల్ రెడ్డి,సూరి.నరసయ్య రెడ్డి, డి. శ్రీను, నేదుర. శ్రీను, జీరు.చిన్న రమణ, ప్రసన్న, చింతగుంట. శివ, జీరు.శ్రీనివాస్ రెడ్డి, తోనంగి.ఏళ్లజి , జగన్నాథ.ఎల్లాజి, కొసన సూరి,చెట్ల. శ్రీను, నాయకులు,కార్యకర్తలు శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొని జీరు.ఎర్రయ్యమ్మకు నివాళులు అర్పించారు.




## మంత్రి లోకేష్‌ని కలిసిన నాగార్జున



**విజయనగరం కార్పొరేషన్ అక్టోబర్ 12, మేజర్ న్యూస్ :** విశాఖపట్నం వచ్చిన రాష్ట్రమంత్రి నారా లోకేష్‌ను టీడీపీ జిల్లా అధ్యక్షుడు, డీసీసీబీ చైర్మన్ కిమిడి నాగార్జున ఆదివారం కలిశారు. మర్యాదపూర్వకంగా కలిశామని నాగార్జున చెప్పారు. విశాఖపట్నం వచ్చిన ప్రతిసారి కలుస్తామని తెలిపారు.

# మోగిన 'గంట'లు... చెలరేగిన మంటలు

**– పట్టణ, రూరల్ టీడీపీ కమిటీల ఏర్పాటుపై అసంతృప్తి జ్వాలలు – అసమ్మతి సెగలు సీనియర్ నేతలు సీరియస్**







**విజయనగరం కార్పొరేషన్ అక్టోబర్ 12: మేజర్ న్యూస్ :** జిల్లా కేంద్రమైన విజయనగరం శాసనసభ నియోజకవర్గం విస్తృత స్థాయి సమావేశం ఆదివారం పార్టీ కార్యాలయం (అశోక్ బంగ్లా)లో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతిరాజుపట్టణ,రూరల్ మండల టీడీపీ కమిటీలను ప్రకటించారు. ఈ కమిటీలపై సీనియర్ నాయకులతోపాటు ద్వితీయ శ్రేణి నాయకులు కార్యకర్తలు కూడా మండిపడుతున్నారు. పార్టీ కోసం కష్టపడేవారిని పక్కన పెట్టి, ఎటువంటి గుర్తింపు లేనివారికి కమిటీల్లో ప్రాధాన్యం కల్పించారని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా సీనియర్లకు మొండిచేయి చూపించి, జూనియర్లకు అందలం ఎక్కించారని వారు వాపోతున్నారు. పట్టణ పార్టీ అధ్యక్షుడిగా గంటా రవి, ప్రధాన కార్యదర్శిగా పీతల కోదండరామ్, మండల పార్టీ అధ్యక్షుడిగా గంటా పోలినాయుడు రూరల్ మండల ప్రధాన కార్యదర్శిగా పాశి అప్పలనాయుడు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎమ్మెల్యే అదితి గజపతిరాజు ప్రకటించారు. వీరితోపాటు మిగతా సభ్యులను సభాముఖంగా తెలియజేశారు. ఏకపక్షంగా కమిటీలను ఎంపిక చేశారని, పార్టీ కోసం కష్టపడే నాయకుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోలేదని పలువురు నాయకులు, కార్యకర్తలు మండిపడుతున్నారు. గుర్తింపు లేనివారిని కమిటీల్లో నియమించారని వారన్నారు. విజయనగరం తెలుగుదేశం పార్టీలో ఈ తరహా నిరసన మునుపెన్నడూ ఎరుగనిదని, ఇది ఖచ్చితంగా పార్టీ పెద్ద దిక్కు అశోక్ గజపతి రాజు నిష్క్రమణ ఫలితమేనని వారంటున్నారు. పట్టణ ,రూరల్ నాయకులు గైర్హాజరు : నియోజకవర్గం విస్తృత స్థాయి సమావేశానికి పట్టణ రూరల్ మండల నాయకుల్లో చాలామంది గైర్హాజరయ్యారు. పట్టణ పార్టీ అధ్యక్షుడిగా ఎన్నికైన గంటా రవి జమ్ము నుంచి, మండల పార్టీ అధ్యక్షుడిగా ఎన్నికైన గంటా పోలినాయుడు దుప్పాడ నుంచి తమ అనుచరులను, కార్యకర్తలను తీసుకువచ్చారు. విస్తృత స్థాయి సమావేశానికి హాజరైనవారిలో చాలామంది నాయకులు కార్యకర్తలు సమావేశం జరుగుతుండగానే జారుకున్నారు.

## పలు పత్ర ద్రావణం తయారీ-ఎల్లో ప్లేట్ల ఏర్పాటు




**బాడంగి, అక్టోబర్ 12 (మేజర్ న్యూస్) :** బాడంగి మండలం వీరసాగరం యూనిట్ పరిధిలోని పాల్తేరు గ్రామంలో ఆదివారం ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఎల్ టు వై. సత్యనారాయణ ఆద్వర్యంలో రైతుల సమక్షంలో పలు పత్ర ద్రావణం తయారు చేయడం జరిగింది. మొత్తం 200 లీటర్ల నీటిలో 2 కిలోల ములమ ఆకులు, 2 కిలోల వేప ఆకులు, 2 కిలోల జామ ఆకులు, 1 కిలో కలబంద ఆకులు, 2 కిలోల సీతాఫలం ఆకులు కలిపి ద్రావణం సిద్ధం చేశారు. ఈ ద్రావణం పంటలలో వచ్చే వివిధ రకాల తెగుళ్ల నివారణకు ఉపయోగపడుతుందని ఆయన రైతులకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమానికి వీరసాగరం యూనిట్ ఇంచార్జ్ వై. సత్యనారాయణ , ఐసీఆర్‌పీ రామలక్ష్మి, సుభద్ర, టీ ఐసీఆర్‌పీ లక్ష్మి, ధనలక్ష్మి, బలరాజు, విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు అలాగే, వరి పొలాల్లో పురుగుమందుల ప్రభావాన్ని తగ్గించడానికి మరియు తెగుళ్లను గుర్తించడానికి ఎల్లో ప్లేట్లు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.

## పట్టణ తెలుగుయువత అధ్యక్షుడిగా గొల్లకోటి శివ



**విజయనగరం కార్పొరేషన్ అక్టోబర్ 12: మేజర్ న్యూస్ :** విజయనగరం తెలుగుదేశంపార్టీ పట్టణ తెలుగుయువత అధ్యక్షుడిగా గొల్లకోటి శివ ఎన్నికయ్యారు. ఈ మేరకు విజయనగరం శాసనసభ నియోజకవర్గం విస్తృత స్థాయి సమావేశంలో ఎమ్మెల్యే అదితి గజపతిరాజు ప్రకటించారు. తెలుగుయువత అధ్యక్షుడిగా నియమించినందుకు ఎమ్మెల్యే అదితి గజపతిరాజుకు శివ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా శివ మాట్లాడుతూ ఎమ్మెల్యే అదితి గజపతిరాజు ఆదేశాల మేరకు నగరంలో టీడీపీని బలోపేతం చేసేందుకు శాయశక్తులా కృషి చేస్తామని చెప్పారు. అదేవిధంగా కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి విస్తృతంగా ప్రచారం చేస్తామని తెలిపారు.

## కళింగ వైశ్య అధ్యక్షుడుగా గెంబలి



**బొబ్బిలి, అక్టోబర్ 12: మేజర్ న్యూస్ :** బొబ్బిలి కళింగ వైశ్య ఈ మేరకు ఆదివారం జరిగిన ఎన్నికల్లో సంఘం అధ్యక్షునిగా గెంబలి శ్రీనివాస రావు మళ్ళీ ఎంపిక అయ్యారు. ఈ ఎన్నికలు ఏకగ్రీవంగా జరగడానికి ప్రయత్నం చేసినా ఫలితం లేకపోవడంతో ఎన్నికలు నిర్వహించారు. గెంబలి శ్రీనివాసరావు అధ్యక్షుడు గా రెండవ సారి ఎంపికయ్యారు. అధ్యక్షుడు గా ఎన్నికైన శ్రీనివాసరావును పలువురు అభినందించారు.

## పుస్తక పఠనం ఎంతో మేలు



**తెర్లాం, అక్టోబర్ 12, మేజర్ న్యూస్ :** గ్రంథాలయానికి వచ్చి పుస్తక పఠనం ద్వారా ఎంతో మేలు చేకూర్తుందని గ్రంథాల అధికారి సిహెచ్ కృష్ణమూర్తి పిలుపునిచ్చారు ఆదివారం చదవడం మాకిష్టం అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లలకు నీతి కథలు హాస్య కథలు పొడుపు కథలు అరేబియా నీటి కథలు పంచతంత్ర కథలు పుస్తకాలను పిల్లల చేత చదివించారు. అలాగే అడవిలో జంతువులు కథలు తెలియజేశారు. అనంతరం పిల్లలకు వివిధ రకాల పోటీలు సాంస్కృతి కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఆయనతోపాటు జడ్పీ ఉన్నత పాఠశాల క్రాఫ్ట్ఉపాధ్యాయులు కె.విస్సు పాల్గొని విజేతలకు బహుమతులుఅందజేశారు.

## కార్మికుల సమస్యలపై పోరాడాలి



**నెల్లిమర్ల, అక్టోబర్ 12, మేజర్ న్యూస్ :** కార్మికుల సమస్యలపై పోరాడాలని వైఎస్ఆర్ సిపి కార్మిక విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి ధవళ లక్ష్మణరావుకి జిల్లాపరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు సూచించారు. విజయనగరంలో జిల్లాపరిషత్ చైర్మన్ ని లక్ష్మణరావు ఆదివారం మర్యాద పూర్వకంగా కలిశారు. తనకు ఈ పదవి ఇచ్చినందకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా లక్ష్మణరావు మజ్జి శ్రీనువాసరావుకి దుశ్శాలువ కప్పి, జ్ఞాపిక అందజేశారు. లక్ష్మణరావు మాట్లాడుతూ కార్మికుల సమస్యలపై పోరాటం చేయడంతో పాటు, పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ, వైసిపి మండల అధ్యక్షులు గదల సన్యాసి నాయుడు పాల్గొన్నారు.

## 13 నుంచి “సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్” ఉత్సవాలు

**శ్రీకాకుళం, అక్టోబర్ 12, మేజర్‌న్యూస్:** జీఎస్టీ 2.0 విజయోత్సవాలను పురస్కరించుకుని “సూపర్ జీఎస్టీ – సూపర్ సేవింగ్స్” పేరుతో నెల రోజుల ఉత్సవాలను జిల్లాలో నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా అక్టోబర్ 13 నుంచి 19 వరకు ఎన్‌టీఆర్ మున్సిపల్ గ్రౌండ్స్, ఏడు రోడ్ల జంక్షన్ వద్ద ప్రత్యేక ప్రదర్శనలు జరగనున్నాయి. జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశాల ప్రకారం, వివిధ విభాగాలు స్టాళ్ల ఏర్పాటు చేయనున్నాయి. ప్రజలకు జీఎస్టీ వల్ల కలిగిన సేవింగ్స్‌ను చూపించడానికి ప్రతీ స్టాల్‌లో ప్రీ జీఎస్టీ ధర, పోస్ట్ జీఎస్టీ ధర, సేవింగ్స్ శాతం వివరాలు చూపించనున్నారు. ఆటోమొబైల్స్ స్టాళ్ల ఏర్పాటుకు రవాణా శాఖ, ఎలక్ట్రానిక్స్, కిచెన్ వస్తువులు, మొబైల్ ఫోన్ల స్టాళ్లకు కమర్షియల్ టాక్స్ విభాగం, మున్సిపల్ కమిషనర్, “ఒక జిల్లా ఒక ఉత్పత్తి” కింద ఏపీసీవో, లేపాక్షి సంస్థలు, పొందూరు చేనేత, ఇత్తడి, హస్త కళల వస్తువులు ప్రదర్శించనున్నారు. సోలార్ పరికరాలు ఎనర్జీ శాఖ ఆధ్వర్యంలో, ఫుడ్ కోర్టులు ఫుడ్ సేఫ్టీ లేదా టూరిజం శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు కానున్నాయి. సాంస్కృతిక కార్యక్రమాలు, క్రీడా సామాగ్రి స్టాళ్లు, వ్యవసాయ, ఉద్యాన శాఖల ఉత్పత్తులు ప్రజలను ఆకట్టుకునేలా ఉండనున్నాయి. ప్రజలు ఎక్కువ సంఖ్యలో పాల్గొని, జీఎస్టీతో వచ్చిన సేవింగ్స్ ప్రయోజనాలను తెలుసుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.



## ఎక్సైజ్ కార్యాలయాలం ఎదుట వైసీపీ నిరసన



**నరసన్నపేట, అక్టోబర్ 12, మేజర్‌న్యూస్:** నరసన్నపేట నియోజకవర్గ యువ నాయకులు డాక్టర్ ధర్మాన్న కృష్ణ చైతన్య ఆధ్వర్యంలో నరసన్నపేట తిరుమల వీధిలోని ఎక్సైజ్ కార్యాలయం ఎదుట కల్తీ మద్యానికి వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు నరసన్నపేట వైసీపీ పార్టీ కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసింది. వైస్సార్ పార్టీ జాతీయ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు, జిల్లా పార్టీ అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్ ఆదేశాలుతో కల్తీ మద్యంతో ప్రజలు ప్రాణాలు తీస్తున్న చంద్రబాబు ప్రభుత్వానికి వ్యతిరేకంగా స్థానిక నరసన్నపేట పట్టణం తిరుమల వీధి లో ఎక్సైజ్ కార్యాలయం ఎదురుగా యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య ఆధ్వర్యం లో నిరసన కార్యక్రమం జరుగుతుందని, నియోజకవర్గ ఎంపీపీలు జడ్పిటిసిలు మండల పార్టీ అధ్యక్షులు రాష్ట్ర జిల్లా నియోజకవర్గ మండల అనుబంధ విభాగాల అధ్యక్షులు కార్యవర్గ సభ్యులు సర్పంచులు ఎంపీటీసీలు పట్టణ వార్డు సభ్యులు మరియు వైఎస్ఆర్సిపి కార్యకర్తలు ఉదయం 9.00 గంటలకు నరసన్నపేట పార్టీ కార్యాలయం కి తప్పక హాజరుకావాలని ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.




## ఆ ఆసుపత్రిలో ఏమి జరుగుతుంది..?

**- పేదల వైద్యం పై నీలి నీడలు**

**- వరుస సంఘటనలతో ఆందోళనలో రోగులు**

**నరసన్నపేట, అక్టోబర్ 12, మేజర్‌న్యూస్:** నరసన్నపేట ప్రభుత్వాసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు పట్ల రోగులు, వారి బంధువులు, రాజకీయ నాయకులు, ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల జరుగుతున్న వరుస సంఘటన పట్ల ప్రభుత్వఆస్పత్రి వైద్యంపై నీలి నీడలకు కమ్ముకుంటున్నాయి. నరసన్నపేట ప్రభుత్వ ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న వైద్యులు ప్రైవేట్ వైద్యంపై చూపిస్తున్న శ్రద్ధ ప్రభుత్వ వైద్య సేవలు అందించడంలో చూపించడం లేదని కొంతమంది రోగులు, రోగుల బంధువులు బహిరంగంగా వ్యాఖ్యానిస్తున్నారు. శుక్రవారం స్థానిక లచ్చుమన్నపేట వీధికి చెందిన ప్రియాంక అనే గర్భిని ఆసుపత్రిలో చేరేందుకు వస్తే ఆమెను పరీక్షించేందుకు వైద్యులు తిరస్కరించడంతో నరసన్నపేట టిడిపి నాయకులు అక్కడికి చేరుకొని వైద్యులతో వాగ్వివాదానికి దిగారు. అనంతరము వైద్యం అందించినట్లు సమాచారం. ఈ సంఘటనపై శనివారం ఆసుపత్రి వైద్యులతో జిల్లా ఆస్పత్రిల సమన్వయ అధికారి కళ్యాణ బాబు సమావేశం నిర్వహించి రోగులు పట్ల నిర్లక్ష్యం వద్దని, వైద్య సేవలు మరింత మెరుగుపడాలని వైద్యులకు సూచించారు. ఈ సంఘటన మరువక ముందే ఆదివారం జలుమూరు మండలం రామ్మూర్తి పేటకు చెందిన శిశువు మరణించడంతో తల్లి తరపు బంధువులు ఆస్పత్రి ఆవరణలో ఆందోళనకు దిగారు. ఆసుపత్రిలో సిబ్బంది నిర్లక్ష్యం మూలంగానే వైద్యం అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక వైద్యులు అక్కడికి చేరుకుని సర్ది చెప్పడంతో వివాదం సద్దుమణిగిందని స్థానిక రోగులు, గర్భిణీ బంధువులు తెలియజేశారు. నరసన్నపేట సామాజిక ఆసుపత్రిలో అందుతున్న వైద్యంపై రోగులు పెదవిరుస్తున్నారు. గత కొంతకాలంగా ఆస్పత్రిలో సేవా లోపం కనిపిస్తుందని, సరైన వైద్యం అందడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఆదివారం ఉదయం ఆసుపత్రిలో హౌస్ సర్జన్ చేస్తున్న ట్రైనీ వైద్యులు ఒక్కరు మాత్రమే విధులు నిర్వహించడం కనిపించింది. వైద్యులు అందుబాటులో లేకపోవడం గమనర్హం. అత్యవసర సమయం అయితే వైద్యులు వస్తారని , ప్రస్తుతం ఎవరూ లేరని సిబ్బంది సమాధానం ఇస్తున్నారు. పేదల వైద్యానికి తూట్లు పొడుస్తూ ప్రైవేట్ వైద్యానికి ప్రోత్సహిస్తూ ఇక్కడ అందుతున్న వైద్యం, ఆసుపత్రి వైద్యుల చర్యల పట్ల రోగులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సరైన వైద్యం అందించేందుకు అధికారులు చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు.





## సిక్కోలుకు ఉపాధి చేరువ చెయ్యడమే రామన్న లక్ష్యం

: శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్

**- మాక్ టెస్ట్ కు 120 మంది విద్యార్థులు హాజరు**

**- విద్యార్థులతో ముచ్చటించి పరీక్ష సరళిని పరిశీలించిన ఎమ్మెల్యే శంకర్**

**- రామ్మోహన్ నాయుడుకు కృతజ్ఞతలు తెలిపిన విద్యార్థులు**

**శ్రీకాకుళం, అక్టోబర్ 12, మేజర్ న్యూస్:** కేంద్ర పౌర విమానయాన శాఖామంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు చేపట్టిన ప్రతిష్టాత్మక కార్యక్రమం ఎర్రన్న విద్యా సంకల్పం లో భాగంగా ఆర్.ఆర్.బి, గ్రూప్–డి అభ్యర్థుల కోసం ఏర్పాటు చేసిన రెండవ కంప్యూటర్ బేస్డ్ మాక్ టెస్ట్ కు విశేష స్పందన లభిస్తోంది. ఆదివారం నాడు జరిగిన పరీక్ష సరళిని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ పరిశీలించారు. పరీక్షలో పాల్గొన్న విద్యార్థులతో ముచ్చటించారు. ప్రశ్నాపత్రం రూపొందించిన తీరును అడిగి తెలుసుకున్నారు. ఈ మాక్ టెస్ట్ లో పాల్గొన్న విద్యార్థులు.. భవిష్యత్ లో జరిగే ప్రధాన పరీక్షలలో కూడా మంచి ప్రతిభ చూపి ఉత్తీర్ణత సాధించాలని శుభాకాంక్షలు అందించారు. కాగా గత నెల 28న ఇదివరకే మొదటి మాక్ టెస్ట్ జరగగా.. అందుకు కొనసాగింపుగా ఆదివారం నాడు శ్రీకాకుళం నగరంలోని కాకినాడ ఆదిత్య కళాశాలలో మరో పరీక్ష జరిగింది. ఈ రెండవ మాక్ టెస్ట్ ను రాసిన విద్యార్థులు పరీక్ష నిర్వహణ తీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఆర్.ఆర్.బి, గ్రూప్ – డి ప్రధాన పరీక్షకు సన్నద్ధం చేసే దిశగా మాక్ టెస్ట్ ను నిర్వహిస్తున్నామని, ఇందుకు రిజిస్ట్రేషన్లు చేసుకోవాలని కొద్ది రోజుల క్రితం నిర్వాహకులు ప్రకటన విడుదల చేశారు. మొదటి మాక్ టెస్టుకు తీసిపోని స్థాయిలో.. రిజిస్ట్రేషన్ ప్రకటన వెలువడటమే తరువాయి.. వెల్లువలా అభ్యర్థులు తమ వివరాలను పొందుపరిచి హాల్ టికెట్లు పొందారు. ఇందుకోసం పూర్తి స్థాయి ఏర్పాట్లు చేసిన నిర్వాహకులు అత్యంత పకడ్బందిగా ఆదివారం రోజున ఈ కంప్యూటర్ ఆధారిత పరీక్షను నిర్వహించారు. ఎర్రన్న విద్యా సంకల్పంలో భాగంగా జిల్లాలో నిరుద్యోగులకు



ఉపాధి చేరువ చేసే మార్గాలను దగ్గర చేస్తున్నారు కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు. డిఎస్సి, గ్రూప్స్, కానిస్టేబుల్, ఆర్.ఆర్.బి ఇలా పోటీ పరీక్షలు అన్నింటికీ సమాయత్తం అయ్యేలా యువతను సన్నద్ధం చేస్తున్నారు. ఇందుకోసం రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి సైతం యువత తరలివస్తున్నారు. మాక్ టెస్టు నిర్వహించడం, అందులో ఉత్తీర్ణత సాధించిన వారికి అవసరమైన మెటీరియల్ అందివ్వడం, నిష్ణాతులచే తరగతులు చెప్పించడం, పరీక్షకు సన్నద్ధమయ్యేలా వారిని తీర్చిదిద్దే భాధ్యత ఎర్రన్న సంకల్పం చేపట్టింది. సత్ఫలితాల సాధన దిశగా కార్యక్రమం దిగ్విజయంగా సాగుతోంది. ఇప్పటికే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహించే వివిధ పోటీ పరీక్షల్లో ఎర్రన్న విద్యా సంకల్పం విద్యార్థులు స్పష్టమైన ఫలితాలు సాధించడం ఇందుకు నిదర్శనంగా మారుతోంది. తాజాగా ఆదివారం రోజున జరిగిన కంప్యూటర్ బేస్డ్ మాక్ టెస్ట్ లో మొత్తంగా 120 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఆర్.ఆర్.బి కి తీసిపోని స్థాయిలో పరీక్షను నిర్వహించారని, ప్రశ్నాపత్రం కూడా ఆర్.ఆర్.బి స్థాయి విలువలతో ఉందని తెలిపారు. ప్రధాన పరీక్షలలో మంచి మార్కులు సాధించడానికి ఈ మాక్ టెస్టులు ఉపయుక్తంగా ఉన్నాయని స్పష్టం చేశారు. ఇలాంటి పరీక్షను ఏర్పాటు చేసిన కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## రాజమండ్రిలో గెద్దలపాడు యువకుడు మృతి

**సంతబొమ్మాళి, అక్టోబర్ 12, మేజర్‌న్యూస్:** మండలంలో లక్కివలస పంచాయతీ గెద్దలపాడు గ్రామానికి చెందిన తుంబల చిరంజీవి (25)అనే మత్స్యకార యువకుడు శనివారం రాత్రి రాజమండ్రిలో జరిగిన బైక్ యాక్సిడెంట్ లో మృతి చెందాడు. రాజమండ్రిలో ఓ హెూటల్ లో ఐదేళ్ళుగా కుక్ మాస్టర్ గా పనిచేస్తున్నారు. ఇటీవల స్వగ్రామం వచ్చి పది రోజుల కిందట రాజమండ్రి వెళ్లారు. బైక్ మీద వెళ్తున్న చిరంజీవి ఓవర్టేక్ చేయబోయి లారీ కింద పడి మృతి చెందారు. కుమారుడి మరణ వార్త విని తండ్రి గురువులు తల్లి ఆదెమ్మ కన్నీరు మున్నీరుగా ఏడ్చారు. గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.



# విశాఖ ఉక్కులో స్వల్ప ప్రమాదం



గాజువాక, అక్టోబర్ 12, మేజర్‌న్యూస్: విశాఖ ఉక్కు కర్మాగారం లోని కోక్ ఓవన్ బ్యాటరీ 5లో ఆదివారం జరిగిన ప్రమాదంలో కోక్ బకెట్ కింద పడిపోవడంతో దానిలో మండుతున్న ద్రవం నేలపాలయ్యింది. వివరాలు ఇలా ఉన్నాయి. బ్యాటరీ ఐదు లోని కొత్త సి డి సి పి 20 లో రోప్ జారిపోవడంతో సుమారు 25 టన్నుల కోకు తో ఉన్న బకెట్ ఒక్కసారి కింద పడిపోయింది. దాంతో కోకు మొత్తం నేలపాలైంది. బకెట్ పూర్తిగా ధ్వంసం అయినట్టు ప్రత్యక్ష సాక్షులు తెలుపుతున్నారు. మండుతున్న కోకును తరలించేందుకు బ్యాటరీ వెనుక వైపు లోకో కూడిన క్యారేజీ ఉంటుంది. బకెట్ పడిపోయే సమయానికి క్యారేజీ లేకపోవడంతో నష్ట తీవ్రత తగ్గింది. కేవలం బకెట్ నష్టం సుమారు 25 లక్షలు ఉండవచ్చని ఉద్యోగులు తెలిపారు. అక్కడ పనిచేస్తున్న ఉద్యోగులు, కార్మికులకు ఎటువంటి ప్రమాదం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

## సమాచార హక్కు చట్టానికి నేటికీ 20 ఏళ్లు....



భీమునిపట్నం, అక్టోబర్ 12, మేజర్‌న్యూస్: సమాచార హక్కు చట్టం 2005 అమలులోకి వచ్చి 20 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ఆదివారం భీమునిపట్నం మండలం గొల్లల పాలెం గ్రామంలో ఉన్న కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రభుత్వ సంస్థల నుండి భారత పౌరులకు సమాచారాన్ని పొందేందుకు హక్కును ఇచ్చిన చట్టం అని, ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడానికి, అవినీతిని నిరోధించడానికి మరియు ప్రభుత్వాలకు, ప్రజలకు మధ్య జవాబుదారీతనం పెంచడం ఈ చట్టం ఉద్దేశ్యం అని సమగ్ర శిక్షా జీసీడీఓ శ్రీదేవి ఎల్ ఎస్ ఓ శ్రీనివాస రావు విద్యార్థినులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థినులు, సిబ్బంది తో కలిసి అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు వ్యాస రచన, పెయింటింగ్ పోటీలు నిర్వహించారని ప్రిన్సిపల్ గంగా కుమారి తెలియజేశారు.

## న్యాయమూర్తి గవాయ్ పై దాడిని ఖండిస్తూ మాల మహానాడు ఆధ్వర్యంలో రాస్తారోకో



భీమునిపట్నం, అక్టోబర్ 12, మేజర్‌న్యూస్: ఇటీవల సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి గవాయ్ పై దాడిని ఖండిస్తూ మాల మహానాడు నియోజకవర్గ కన్వీనర్ బోని సన్నిబాబు ఆధ్వర్యంలో ఆదివారం తాళ్లవలస అంబేద్కర్ కూడలి వద్ద నినాదాలు చేస్తూ రాస్తారకో నిర్వహించారు. ముందుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి మాల మహానాడు వ్యవస్థాపక కార్యదర్శి భాగం గోపాలరావు బోని సన్నిబాబు సియ్యాద్రి రాంబాబు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి భాగం గోపాలరావు మాట్లాడుతూ భారత దేశంలో అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పై దాడిని దేశ సార్వభౌమాధికారం పై దాడిగా అభివర్ణించారు. ప్రధాన న్యాయమూర్తి దళితుడైనందున సనాతన ధర్మం పేరుతో కిషోర్ అనే న్యాయవాది బూటు తో దాడి చేశారని, అదే స్థానంలో ఓసి న్యాయమూర్తి ఉంటే దాడి చేయగలరా అని ప్రశ్నించారు. దాడి చేసిన న్యాయవాదిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని ప్రయోగించి అరెస్టు చేయాలని, అలాగే అతని సభ్యత్వాన్ని శాశ్వతంగా రద్దు చేయాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. తెలుగు రాష్ట్రానికి సంబంధించిన హర్యానా క్యాడర్ అడిషనల్ డీజీపీ పురాన్ కుమార్ పై అవినీతి ఆరోపణలతో కుట్ర చేసి ఇరికించి ఆత్మహత్య చేసుకునేలా ప్రేరేపించిన పోలీస్ ఉన్నతాధికారులపై చట్టపరంగా శిక్షించాలని, అలాగే ఒక అడిషనల్ డిజిపి స్థాయి అధికారి మరణిస్తే అతనికంటే చిన్న కేడర్ అయిన ఐజి స్థాయి అధికారితో సిట్ వేయడం ఎంతవరకు న్యాయమని ఆయన ఎద్దేవా చేశారు. ఈ రెండు సంఘటనలపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించాలని, సనాతన ధర్మం పేరుతో దళితులపై జరుగుతున్న దాడులను ఆపాలని , దళితుల ఆత్మగౌరవాన్ని కాపాడాలని, ఎస్సీ ఎస్టీ చట్టాన్ని ప్రతిష్టంగా అమలు చేయాలని నినాదాలు చేస్తూ రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు.

## భారత్ ఘోర పరాజయం..!

(విశాఖ స్పోర్ట్స్ : మేజర్ న్యూస్)

విశాఖ వేదికగా జరుగుతున్న ఐసీసీ ఉమెన్స్ వరల్డ్ కప్ క్రికెట్ పోటీలలో భారత్ కు రెండో ఓటమి తప్పలేదు. ఇటీవల వెస్టిండీస్ తో ఘోర పరాజయం పొందిన భారత మహిళా జట్టు ఈసారి ఆస్ట్రేలియా జట్టుతో జరిగిన మ్యాచ్ లో ఓటమిని తప్పించుకోలేకపోయింది. విశాఖ వేదికగా జరిగిన వరుసగా రెండు మ్యాచ్లలో భారత్ మహిళా జట్టు పరాజయం పాలయ్యింది. ఐసీసీ ఉమెన్స్ వరల్డ్ కప్ లో జరిగిన మ్యాచ్ లో ఆస్ట్రేలియా మూడు వికెట్ల తేడాతో విజయం సాధించింది. 331 పరుగుల లక్ష్యాన్ని 49 ఓవర్లలో ఆస్ట్రేలియా ఛేదించింది.ఆ జట్టు కెప్టెన్ హీలి (142) సెంచరీ తో రాణించగా, లిచ్ ఫీల్డ్ 40, గార్డనర్ 45, ఫెర్రీ 47 రన్స్ చేశారు. భారత బౌలర్లలో శ్రీ చరణి మూడు వికెట్లు తీయగా, దీప్తి అమన్ జ్యోత్ చెరో రెండు వికెట్లు పడగొట్టారు. అంతకుముందు బ్యాటింగ్ చేసిన భారత జట్టు 48.5 ఓవర్లలో 330 పరుగుల భారీ స్కోరును సాధించి ఆలౌట్ అయింది. ఆస్ట్రేలియాపై భారత్ సాధించిన అత్యధిక స్కోర్లలో ఇది రెండోది కావడం విశేషం. అయితే భారత జట్టు సులభంగా 350 పరుగుల మార్కును దాటుతుందని భావించినా, చివర్లో వికెట్లు కోల్పోవడంతో ఆ పరుగులు మిస్సయ్యాయనే భావన కలుగుతోంది. భారత ఇన్నింగ్స్‌ను ఓపెనర్లు స్మృతి మంధాన, ప్రతికా రావల్ అద్భుతంగా ఆరంభించారు. వరల్డ్ కప్‌లో నిరాశపరిచిన మంధాన ఈ మ్యాచ్‌లో 66 బంతుల్లో 80 పరుగులు చేసి తన ఫామ్‌ను తిరిగి అందుకుంది. ప్రతికా రావల్ కూడా ఆమెకు సరైన మద్దతు ఇస్తూ చక్కటి ఇన్నింగ్స్ ఆడింది. ఈ జోడీ తొలి వికెట్‌కు 155 పరుగుల భారీ భాగస్వామ్యాన్ని నెలకొల్పి, భారత్‌కు పటిష్టమైన పునాది వేసింది. మంచి ఆరంభం లభించినా, ఆ తర్వాత వచ్చిన బ్యాటర్లు నిరాశపరిచారు. హర్లీన్ డియోల్(42 బంతుల్లో 38), హర్మన్‌ప్రీత్ కౌర్(17 బంతుల్లో 22), జెమీమా రోడ్రిగ్స్(21 బంతుల్లో 33), రిచా ఘోష్(22 బంతుల్లో 32) శుభారంభాలు చేసినా, వాటిని పెద్ద స్కోర్లుగా మలచలేకపోయారు. దీంతో భారత జట్టు స్కోరు వేగం తగ్గి, చివరిలో కేవలం 36 పరుగులకే 6 వికెట్లు కోల్పోయింది. ఈ వికెట్ల పతనం కారణంగానే భారత్ 350 మార్కును చేరుకోలేకపోయింది. బ్యాటింగ్‌కు అనుకూలమైన పిచ్‌పై కూడా ఆస్ట్రేలియా బౌలర్లలో అనాబెల్ సదర్లాండ్ అత్యుత్తమంగా రాణించింది. ఆమె తన పేస్‌లో చతురతతో వైవిధ్యాన్ని చూపిస్తూ, కీలక వికెట్లు తీసి 5 వికెట్ల హాల్ సాధించింది. ఆమె ప్రదర్శనతోనే ఆస్ట్రేలియా జట్టు చివరి ఓవర్లలో భారత్‌ను కట్టడి చేయగలిగింది. ఆసీస్ బౌలర్లలో మొలినియు 3 వికెట్లు పడగొట్టగా..గార్డనర్, మేఘన్ షుట్ తలో వికెట్ పడగొట్టారు.

## గాజువాక ఉపాధ్యక్షుడిగా మాటూరి రాము నియామకం



గాజువాక, అక్టోబర్ 12, మేజర్‌న్యూస్: గాజువాక నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ వాణిజ్య విభాగం వైస్ ప్రెసిడెంట్ గా జీవీఎంసీ 87 వార్డు కి చెందిన మాటూరి రాము ను నియమించారు. టీడీపీ రాష్ట్ర అధ్యక్షుల ఆదేశాల మేరకు ఈ నియామకం చేపట్టినట్టు నియోజకవర్గం సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్ రావు ఒక ప్రకటన లో తెలిపారు. వడ్లపూడి నిర్వాసిత కాలనీ కి చెందిన మాటూరి రాము నియామకం పట్ల పలువురు అభినందనలు తెలిపారు.

## మహిళల ఇంటర్ కాలిజియట్ పోటీల్లో ప్రగతి కళాశాల ఛాంపియన్

విశాఖ ఎడ్యుకేషన్, అక్టోబర్ 12 మేజర్‌న్యూస్: ఆంధ్రవిశ్వ విద్యాలయం వేదికగా వ్యాయామ విద్యా విభాగం జిమ్మాజియంలో జరిగిన ఆంధ్రవిశ్వవిద్యాలయం ఇంటర్ కాలిజియట్ మహిళల కబడ్డీ పోటీల్లో ప్రగతి వ్యాయామ విద్యా కళాశాల విజేతగా నిల్చింది. ఫైనల్స్ ప్రగతి కళాశాలకు వి శాఖ మహిళా కళాశాలకు జరిగింది. ప్రగతి వ్యాయామ కళాశాల పది పాయింట్లు తేడాతో విజేతగా నిల్చింది. ద్వితీయ స్థానం కోసం గవర్నమెంట్ డిగ్రీ కళాశాలకు, సత్య డిగ్రీ కళాశాలకు మ్యాచ్ జరిగింది. ఛీపురు పల్లి గవర్నమెంట్ డిగ్రీ కళాశాల విజేతగా నిల్చింది. విజేతలకు ఏయూ పూర్వ వైస్ చాన్సలర్ ఆచార్య బీల సత్యనారాయణ ముఖ్యఅతిథిగా పాల్గొని మెమెంటోలు ప్రశంసా పత్రాలు అందించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏయూ డైరెక్టర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ఆచార్య ఎన్. విజయమోహన్, వ్యాయామ విద్యా విభాగం హెడ్ ఆచార్య ఎ. పల్లవి, ఐబిపిఈ స్పోర్ట్ ఆఫీసర్ డాక్టర్ వెంకటేశ్వరరావు, ఆళ్వార్ దాస్ పీడీ రాజేష్, జి.డి.సి చీపురు పల్లి ఫిజికల్ డైరెక్టర్ రామలక్ష్మి, ఫ్యాకల్టీ డాక్టర్ దిలీప్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## డి.ఆర్.ఎం లెవెన్ జట్టు కి నావీ లెవెన్ కి క్రికెట్ మ్యాచ్



విశాఖ ఎడ్యుకేషన్, అక్టోబర్ 12, మేజర్‌న్యూస్: విశాఖ రైల్వే స్టేడియంలో ఆదివారం ఈస్ట్ కోస్ట్ రైల్వే డి.ఆర్.ఎం లెవెన్ కి నావీ లెవెన్ కి క్రికెట్ మ్యాచ్ జరిగింది. ముందుగా ఇండియన్ నేవీ లెవెన్ బ్యాటింగ్ చేసింది. 20 ఓవర్లు ఆడి 10 వికెట్లు నష్టానికి 133 పరుగులు చేసారు. వి మల్ 34 బంతులు ఆడి 59 పరుగులు చేసారు. కెప్టెన్ కమాండర్ సునీల్ 27 పరుగులు చేసారు. డిఆర్ఎం లెవెన్ హరనాథ్ మోపురి, దేవ్ సాహా కీలక ఏకెట్లును తీసుకున్నారు.అనంతరం బ్యాటింగ్ దిగిన డిఆర్ఎం లెవెన్ 17 ఓవరు ఆడి 5 వికెట్లు నష్టానికి 134 చేసి విజతగా నిల్చింది. ఆల్ రౌండ్ అశోక్ ముమ్మన 27, సూర్య 22 విజయానికి ' దోహదపడ్డారు. ఈ సందర్భంగా డిఆర్ఎం క్రికెట్ మ్యాచ్లో పాల్గొన్న క్రీడాకారులను అభినందించారు.

## విశాఖ స్టీల్ ప్లాంట్ కోసం మాట్లాడే నైతిక హక్కు వైకాపాకు లేదు

**- ఏపీఐఐసీ డైరెక్టర్ ప్రసాదుల**



గాజువాక, అక్టోబర్ 12 మేజర్‌న్యూస్: అధికారంలో ఉన్నంతకాలం గంగవరం పోర్టును అదానికి అప్పజెప్పి అనుక్షణం స్టీల్ ప్లాంట్ కర్మగారాన్ని ప్రైవేటుకరం చేయాలని దాని భూములను అమ్ముకోవాలని కుట్రపనిన ఆనాటి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అధికారం కోల్పోవడంతో విశాఖ స్టీల్ ప్లాంట్ పై ఇప్పుడు ప్రైవేటీకరణ అంటూ గగ్గోలు పెడుతూ మొసలి కన్నీరు కారుస్తున్నారని రాష్ట్ర ఏపీ ఐఐసి డైరెక్టర్, నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్ విమర్శించారు. ఆదివారం గాజువాక పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ తెలుగు నాడు ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ అధ్యక్షులు కనిరెడ్డి ఆంజనేయ అధ్యక్షతన నియోజకవర్గ టి ఎన్ టి యు సి సమావేశంలో ప్రసాదుల మాట్లాడారు. కష్టాల్లో ఉన్న విశాఖ స్టీల్ ప్లాంట్ ను ఆదుకున్న ఘనత రెండుసార్లు కూటమి ప్రభుత్వానికి దక్కుతుందని అన్నారు మోదీ సహకారంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వంలో ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ చొరవతో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, గాజువాక నియోజకవర్గం శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు మరియు విశాఖపట్నం ఎంపీ శ్రీభరత్ ఆధ్వర్యంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో 14 వేల కోట్ల రూపాయల నిధులు తీసుకువచ్చి విశాఖ ఉక్కును పరిరక్షించామన్నారు. వైకాపా నాయకులకు దమ్ముంటే ఐదేళ్ల పాలనలో విశాఖ స్టీల్ ప్లాంట్ కు మీరు చేసిన సహకారం ఏమిటో ఉక్కు ఉద్యోగులు, నిర్వాసితులకు తెలియజేయాలని అన్నారు. అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ పై ప్రజా అభిప్రాయమే కూటమి అభిప్రాయమని ప్రకటిస్తున్న వామపక్ష పార్టీలు వైసీపీ పార్టీకి తొత్తులుగా మారి ప్రజలను తప్పుదోవ పట్టించడం దుర్మార్గం అని అన్నారు.ఈ కార్యక్రమంలో స్టీల్ టిఎన్టియుసి ప్రధాన కార్యదర్శి నమ్మి సింహాద్రి గాజువాక నియోజకవర్గం టిఎన్టియుసి ప్రధాన కార్యదర్శి కోన సోమనాయుడు, జిల్లా టీ ఎన్ టీ యూ సి నాయకులు సంబరు పెద్దదేవుడు, గాజువాక నియోజకవర్గం టిఎన్టియుసి నాయకులు లంక జగన్నాథం, దేవర బోయిన సుబ్రహ్మణ్యం, గెద్దాడ ప్రసాద్, చొప్ప నూకరాజు, కోరికన చంద్రరావు తదితరులు పాల్గొన్నారు.




## పిజిఆర్ఎస్ అర్జీల వివరాలు మీ కోసం వెబ్ సైట్ లో నమోదు చేయవచ్చు

### : జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్

**అనకాపల్లి ప్రతినిధి, అక్టోబర్ 12, మేజర్‌న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్) లో అర్జీల వివరాలు మీ కోసం వెబ్ సైట్ ద్వారా నమోదు చేయవచ్చని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ తెలిపారు. గతంలో సమర్పించిన అర్జీల స్థాయిని 1100 టోల్ ఫ్రీ నంబరుకు ఫోన్ చేసి వివరాలు తెలుసుకోవచ్చని జిల్లా కలెక్టర్ చెప్పారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. అన్ని కార్యాలయాల్లో సోమవారం ప్రజల సమస్యలు స్వీకరించడం జరుగుతుందని ఆమె తెలిపారు. అర్జీదారులు Meekosam.ap.gov.in(మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ ద్వారా అర్జీలు నమోదు చేసుకోవచ్చని ఆమె పేర్కొన్నారు. అర్జీల నమోదు, నమోదైన అర్జీల స్థితి, దానికి సంబంధించి సమాచారం తెలుసుకొనుటకు 1100 (డబల్ వన్ డబల్ జీరో) కి నేరుగా కాల్ చేయవచ్చని తెలిపారు.



## ప్రజా సంక్షేమమే ప్రథమ లక్ష్యం

### : స్పీకర్ సతీమణి చింతకాయల పద్మావతి

**- జోగునాధునిపాలెం లో ఉచిత వైద్య శిబిరం కు విశేష స్పందనలి**



**నర్సీపట్నం, అక్టోబర్ 12, మేజర్‌న్యూస్:** ప్రజల ఆరోగ్య పరిరక్షణే ప్రభుత్వ ధ్యేయమని, సమాజ సేవలో భాగంగా ఇలాంటి వైద్య శిబిరాలను నిర్వహించడం అభినందనీయమని ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు సతీమణి, చింతకాయల పద్మావతి పేర్కొన్నారు. నర్సీపట్నం మున్సిపాలిటీ పరిధిలోని జోగునాధుని పాలెం లో ఆమె చొరవతో, విశాఖపట్నంకు చెందిన ప్రఖ్యాత శ్రీ వెంకట రమణ హాస్పిటల్ మరియు సింహాద్రి స్టీల్స్ వారి సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం భారీ ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరాన్ని శ్రీమతి పద్మావతి ముఖ్య అతిథిగా హాజరై, రిబ్బన్ కట్ చేసి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రజలందరూ ఈ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా మహిళలు గర్భసంచి ముఖద్వార క్యాన్సర్ వంటి వ్యాధులపై అవగాహన పెంచుకుని, అందుబాటులో ఉన్న వైద్య పరీక్షల ద్వారా వ్యాధులను ప్రాథమిక దశలోనే గుర్తించే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ శిబిరంలో వైద్య పరీక్షలతో పాటు అవసరమైన మందులను కూడా ఉచితంగా అందజేస్తున్నట్లు ఆమె వెల్లడించారు. నిస్వార్థ సేవతో శిబిరానికి విచ్చేసిన వైద్య బృందానికి, ముఖ్యంగా డాక్టర్ ఆర్. వాసుదేవ్ గారికి, డాక్టర్ ఎ. కవిత గారికి ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ శిబిరంలో విశాఖపట్నం నుండి విచ్చేసిన ప్రముఖ వైద్యులు వైద్య సేవలు అందించారు. ఈ శిబిరంలో సుమారు వంద మందికి పైగా స్థానికులు రక్తపోటు, మధుమేహం, సాధారణ ఆరోగ్య పరీక్షలతో పాటు మహిళలకు ప్రత్యేక వైద్య పరీక్షలు చేయించుకుని, ఉచితంగా మందులు పొందారు. కార్యక్రమంలో డీఎస్పీ శ్రీనివాసరావు, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ కన్నయ్య నాయుడు, మరియు ఇతర స్థానిక నాయకులు, పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

# పట్టణ పోలీస్ స్టేషన్లో రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్

**నర్సీపట్నం, అక్టోబర్ 12, మేజర్‌న్యూస్:** జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, ఐపీఎస్ నర్సీపట్నం సబ్ డివిజన్ డీఎస్పీ పి.శ్రీనివాసరావు ఆదేశాల మేరకు నర్సీపట్నం పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గోవిందరావు రౌడీషీటర్లను ఉద్దేశించి మాట్లాడుతూ ఎలాంటి క్రిమినల్ కార్యకలాపాలకు పాల్పడకుండా, శాంతి భద్రతలను కాపాడుతూ సమాజంలో మంచి ప్రవర్తనతో జీవించాల్సిందిగా హెచ్చరించగా రౌడీషీటర్లు మార్పు చాటుకోవాలని, చట్టవిరుద్ధ చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పోలీస్ శాఖ తరపున వారిని సత్సంప్రదాయాల వైపు



నడిపించే కృషి నిరంతరంగా కొనసాగుతుందని తెలిపారు. వారిపై నిరంతరం నిఘా ఉంటుందని అందరూ జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు.

# బల్క్ పార్క్‌పై మత్స్యకారుల ఆగ్రహం



**- నక్కపల్లి వద్ద జాతీయ రహదారి ని నిర్బంధించిన మత్స్యకారులు**

**- జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్, ఎస్పీ హామీలతో ఆందోళన విరమించిన మత్స్యకారులు**

**అనకాపల్లి ప్రతినిధి/నక్కపల్లి, అక్టోబర్ 12, మేజర్‌న్యూస్:** నక్కపల్లి మండలంలో గల తీరప్రాంతంలో పరిశ్రమల ఏర్పాటును నిరసిస్తూ చేపట్టిన మత్స్యకార ఉద్యమం తీవ్ర రూపం దాల్చింది. రాజయ్యపేటలో గత 20 రోజులుగా బల్క్ డ్రగ్ పార్క్ ను ఏర్పాటు చేయవద్దని అంటూ శాంతియుతంగా మత్స్యకారులు చేస్తున్న నిరసన దీక్షలు ఒక్కసారిగా తారాస్థాయికి చేరుకున్నాయి. ఆదివారం మధ్యాహ్నం రాజయ్యపేట నుంచి వందలాది ముంది మత్స్యకారులు నక్కపల్లికి తరలివచ్చారు. నక్కపల్లి ఉపమాక అర్చవద్ద ఎన్. హెచ్ 10( జాతీయ రహదారి రెండు ప్రక్కల)రోడ్డుపై బైరాయించారు. రాజయ్య పేటలో మత్యకారులు శాంతియుతంగా నిరసన దీక్షలు చేస్తున్నవారికి మద్దతుగా స్థానికులు పళ్ళు ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు స్వచ్ఛందంగా మత్యకారులకు మద్దతుగా గా నిలవగా పలు పార్టీల నాయకులుకూడా మద్దతు ప్రకటించారు. బల్క్ డ్రగ్ పరిశ్రమల ఏర్పాటు పై మత్స్యకారులు చేస్తున్న పోరాటానికి సంఘీభావం తెలియజేయడానికి వస్తున్న రాష్ట్రస్థాయి నాయకులను శాంతి భద్రతల పేరుతో పోలీసులు అడ్డుకుంటూ ఉండటంతో వారిని అడ్డుకున్నందుకు తమ సమస్యలు తీర లేకపోవడంతో రాజయ్యపేట నుంచి ఉప్పెనలా నక్కపల్లి తరలివచ్చి జాతీయ రహదారిని నిర్భందించారు. దీంతో నక్కపల్లిలో జాతీయ రహదారికి ఇరుపక్కలా వందలాది వాహనాలు నిలిచిపోయాయి. మహిళలు, వృద్ధులు రోడ్డుపై బైఠాయించి బల్క్ డ్రగ్ పరిశ్రమల ఏర్పాటుకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. బల్క్ డ్రగ్ పరిశ్రమల ఏర్పాటును ఉపసంహరించకుంటామని ప్రకటించే వరకూ ఉద్యమం వదిలేది లేదని భీష్మించుకొని కూర్చున్నారు. స్థానికంగా జరుగుతున్న పరిణామాలను ఎప్పటికప్పుడు పోలీసులు జిల్లా కలెక్టర్ పాటు ఉన్నతాధికారులకు తాసిల్దార్, ఆర్డీవో , డీఎస్పీలుతెలియజేశారు. సమస్యను సామరస్యంగా పరిష్కరించుకోవాలని పోలీసులు మత్స్యకారులకు నచ్చజెప్పడానికి చేసిన ప్రయత్నాలు విఫలమయ్యాయి. ఆదివారం సెలవుదినం కావడంలో పలు వాహనాలతో జాతీయరహదారి కిక్కిరిసిపోయింది. జాతీయ రహదారిపై ట్రాఫిక్ లోచిక్కుకున్న అంబులెన్స్ ను మాత్రం మత్స్యకారులు ఎటువంటి ఇబ్బందుల్లేకుండా పంపించారు. జాతీయ రహదారిపై ఆందోళన చేస్తున్న మత్స్యకారుల వద్దకు జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్, స్వయంగా వచ్చి రెండు రోజుల్లో రాజయ్య పేటకు వచ్చి సమస్య పరిష్కరిస్తామని అన్నారు. బల్క్ డ్రగ్ పరిశ్రమల విషయమై ప్రస్తుతానికి పనులు నిలుపుదల చేశామని అందరితో చర్చించి ఆమోదియోగ్యంతోనే పరిశ్రమలు ఏర్పాటులకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మత్స్యకారులకు నచ్చ చెప్పారు. కలెక్టర్ హామీతో మత్స్యకారులు శాంతించారు. మత్స్యకారుల నిరసనను విరమించడంతో జాతీయ నహదారిపై నాలుగు గంటలుగా నిలిచిపోయిన వాహనాల రాకపోకలు జరిగాయి. సుమారు నాలుగు గంటలు వరకు జాతీయ రహదారిపై ట్రాఫిక్ జామ్ అవ్వడం వలన ప్రయాణికులు చాలా ఇబ్బందులకు గురయ్యారు. మత్స్యకారుల ఆందోళన విషయం తెలుసుకున్న నర్సీపట్నం ఆర్.డి.ఓ.వి.వి.రమణ, డిఎస్పీ పి.శ్రీనువాసరావు ఉభారీగా సీఐలు, యస్.ఐ. లుతో పోలీస్ బందోబస్తు నిర్వహించారు. ఆందోళనకారులకు బాసటగా నిలిచిన వారిలో వైస్సార్సీపీ రాష్ట్రం కార్యదర్శి వీసం రామకృష్ణ సిపిఎం పార్టీ జిల్లా.నాయకులు ఎం.అప్పలరాజు జడ్పీటీసీ గోసల కాసులమ్మ రాజయ్యపేట బోయపాడు గ్రామాలకు చెందిన మత్స్య కారులు, మహిళలు తదితరులు ఉన్నారు.



## సిఫి ఏఐ డేటా సెంటర్ శంకుస్థాపన కార్యక్రమంలో లారస్ ఫార్మా ప్రతినిధి



**పరవాడ, అక్టోబర్ 12, మేజర్‌న్యూస్:** విశాఖలో సిఫి ఏఐ డేటా సెంటర్‌కు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ శంకుస్థాపన చేశారు. విశాఖలో రూ.1,500 కోట్ల పెట్టుబడి పెట్టనున్న సిఫి సంస్థ. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఫార్మా లారస్ ల్యాబ్స్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ చావా నరసింహారావు తదితరులు.

## చేపల వేటకు వెళ్లి గల్లంతైన మత్స్యకారుడి మృతదేహం లభ్యం

**పరవాడ, అక్టోబర్ 12, మేజర్‌న్యూస్:** చేపలవేటకు వెళ్లిన మత్స్యకారుడు శనివారం ఉదయం గల్లంతైన సంఘటన తెలిసిందే. ఆదివారం మధ్యాహ్నం గల్లంతైన మత్స్యకారుడు అర్జల్లి బంగారు రాజు (18)మృతదేహం ఒడ్డుకు చేరడంతో స్థానిక పెద్దల సమక్షంలో పంచినామా నిర్వహించి పోస్టుమార్టం కొరకు అనకాపల్లి ఎన్టీఆర్ హాస్పిటల్ కు తరలించారు. కాగా శనివారం మత్స్యకారుడు గల్లంతైన విషయం తెలుసుకున్న స్థానిక తహసిల్దార్ నాగరాజు ముత్యాలమ్మ పాలెం చేరుకుని గల్లంతైన మత్స్యకారుడు ఆచూకీ దొరికేంతవరకు నిరంతరం ఉన్నతాధికారులతో మాట్లాడుతూనే ఉన్నారు. మరో వైపు సముద్రంలో గాలింపు జరిపేందుకు చర్యలు కూడా తీసుకున్నారు. ప్రభుత్వ పరంగా మత్స్యకారుడు కుటుంబాన్ని ఆదుకునేందుకు జిల్లా కలెక్టర్ కు నివేదిక పంపామని తాసిల్దార్ నాగరాజు తెలిపారు.




## మత్తు పదార్ధాలకు దాసోహం కావద్దు : ఎస్ఐ అమ్మన్న రావు



**సీతంపేట అక్టోబర్ 12 మేజర్ న్యూస్ :** గంజాయి వంటి మత్తు పదార్ధాలుకు బానిసలు కావొద్దని ఎస్ఐ అమ్మన్న రావు అన్నారు. ఆదివారం స్థానిక ఎన్ టిఆర్ ఎడ్వంచర్ పార్కు వద్ద యువతకు చైతన్య సదస్సు నిర్వహించారు. మధ్యం సేవించి వాహనాలు నడప రాదన్నారు. ఆటో డ్రైవర్లు మిర్తిమీర ప్రాయనీకాలుతో వాహనాలు నడప రాదాన్నారు.

## మంత్రి నారాలోకేశ్‌కు ఘనస్వాగతం పలికిన ఎమ్మెల్యే విజయ్ చంద్ర





**పార్వతీపురం, అక్టోబర్ 12, మేజర్ న్యూస్ :** విశాఖను ఐటీ హబ్ గా తీర్చిదిద్దడంతో పాటు ఉత్తరాంధ్ర యువతకు భారీగా ఉపాధి అవకాశాలు కల్పించడంలో మానవవనరుల, విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ చేస్తున్న కృషి రాష్ట్రానికి వరమని ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర పేర్కొన్నారు. విశాఖలో ఏఐ ఎడ్జ్ డేటా సెంటర్ శంఖుస్థాపన సహా విశాఖలో పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొనేందుకు వచ్చిన మంత్రి లోకేశ్ కు విశాఖ విమానాశ్రయంలో ఎమ్మెల్యే ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ్ చంద్ర మాట్లాడుతూ మంత్రి నారా లోకేశ్ నాయకత్వంలో పనిచేయడం అదృష్టంగా భావిస్తున్నట్లు పేర్కొన్నారు. నిరంతరం యువతకు ఉపాధి, రాష్ట్రాభివృద్ధే లక్ష్యంగా లోకేశ్ అడుగులు వేస్తున్నారని కొనియాడారు. లోకేశ్ చేపడుతున్న కార్యక్రమాల ద్వారా రాష్ట్రం దేశంలోనే నెంబర్ వన్ గా ఎదుగుతుందని ధీమా వ్యక్తం చేసారు. ఏఐ డేటా సెంటర్ నిర్మాణం పూర్తి అయితే విశాఖ నగరం అంతర్జాతీయంగా ఒక కీలకమైన డిజిటల్ గేట్‌వేగా మారుతుందని ఎమ్మెల్యే విజయ్ చంద్ర తెలిపారు.

## పిజిఆర్ఎస్ అర్జీల వివరాలు మీ కోసం వెబ్ సైట్‌లో నమోదు చేయవచ్చు

### – జిల్లా కలెక్టర్ డా.ఎన్.ప్రభాకర్ రెడ్డి



**పార్వతీపురం, అక్టోబర్ 12, మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్) లో అర్జీల వివరాలు మీ కోసం వెబ్ సైట్ లో నమోదు చేయవచ్చుని జిల్లా కలెక్టర్ డా.ఎన్.ప్రభాకర్ రెడ్డి తెలిపారు. సమర్పించిన అర్జీల స్థాయిని 1100 టోల్ ఫ్రీ నంబరుకు ఫోన్ చేసి వివరాలు తెలుసుకోవచ్చుని జిల్లా కలెక్టర్ చెప్పారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. అన్ని కార్యాలయాల్లో ప్రజల సమస్యలు సోమవారం స్వీకరించడం జరుగుతుందని ఆయన తెలిపారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రతి రోజూ ప్రజల నుంచి వినతులు స్వీకరించుటకు సెల్లార్‌లో ప్రత్యేకంగా సెల్‌ను ఏర్పాటు చేశామని ఆయన చెప్పారు. అర్జీదారులు Meekosam.ap.gov.in(మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ లో అర్జీలు నమోదు చేసుకోవచ్చని ఆయన పేర్కొన్నారు. అర్జీల నమోదు, నమోదైన అర్జీల స్థితి, దానికి సంబంధించి సమాచారం తెలుసుకొనుటకు 1100 (డబల్ వన్ డబల్ జీరో) కి నేరుగా కాల్ చేయవచ్చుని తెలిపారు.

## ఆర్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా విజయదశమి వేడుకలు

### – సమరత సేవా ఫౌండేషన్ సంయోజకులు సాయిరాంజీ – ఆర్‌ఎస్‌ఎస్ కార్యక్రమాల గురించి వివరించిన సాయి రాంజీ





**గరుగుబిల్లి,అక్టోబర్ 12, మేజర్ న్యూస్ :** రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘం వంద సంవత్సరాలు పూర్త యిన నేపథ్యంలో మండల కేంద్రంలో ఆదివారం విజయదశమి ఉత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘం వంద సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా నిర్వహించిన విజయ దశమి ఉత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న సమరసత సేవా ఫౌండేషన్ రాష్ట్ర సంయోజకులు ముద్దు సాయి రాంజీ మాట్లాడారు. హిందూ సమ్మేళనాలు సద్భావన పర్యావరణం పరిరక్షణ తదితర కార్యక్రమాలను రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘం సూచించిన తేదీల ప్రకారం నిర్వహించడం జరుగుతోంద ని పేర్కొన్నారు.అదే విధంగా రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘం చేస్తున్న సేవా కార్యక్రమాల గురించి వివరించారు.ఇందులో భాగంగా 100 సంవత్సరాలు పూర్తి అయిన సంద ర్భంగా ఆర్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుంద న్నారు. ఈకార్యక్రమం లో మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు పెదిరెడ్డి అశోక్, బిజెపి నాయకులు పెదిరెడ్డి గౌరునాయుడు, కలిశెట్టి శ్రీనివాసరావు, శొంఠి సోమ శేఖరవిజయసాయి, ఏగేటి శంక ర్రావు, ఉద్దవోలు సత్యనారాయణ, కలిశెట్టి నరసింగరావు తదితరులు పాల్గొన్నారు.

## చదవడం మాకిష్టం కార్యక్రమంను వినియోగించుకోవాలి

### – గ్రంథాలయ నిర్వాహకులు నల్ల మధుసూదనరావు



**గరుగుబిల్లి, అక్టోబర్ 12, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని శాఖా గ్రంథాలయంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఆదేశాల మేరకు ఆదివారం చదవడం మాకిష్టం కార్యక్రమంను నిర్వహించారు. ఈసందర్భంగా చదవడం మాకిష్టం కార్యక్ర మంతో పాటు విద్యార్థులకు ఆటల పోటీలను నిర్వహించారు.అనంతరం శాఖా గ్రంథాలయం నిర్వాహ కులు నల్ల మధుసూదనరావు మాట్లాడుతూ గ్రంథాలయాల్లో విద్యా ర్థులకు ఉపయోగపడే పలురకాల



పుస్తకాలు ఉన్నాయని వీటిని చదువుకోవాలని కోరారు. పోటీ పరీక్షలకు ఉపయోగ పడే పుస్తకాలు సిద్ధంగా ఉన్నాయన్నారు.గ్రంథాల యములో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఆదేశాలు మేరకు నిర్వ హిస్తున్న చదవడం మాకిష్టం కార్యక్రమమును విజయవంతంగా నిర్వహించడంతో పాటు విద్యా ర్థులకు ఆటలపోటీలు తోపాటు చదువుపై ఆసక్తి కలిగించేలా పలు కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు.చదవడం మాకిష్టం కార్యక్రమంలో విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారని గ్రంథాలయ నిర్వాహకులు మధుసూదనరావు తెలిపారు. ఈకార్యక్రమంలో అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

### స్మార్ట్ కార్డులను పంపిణీ చేసిన

## టిడిపి యూత్ అధ్యక్షులు జగదీష్

### రాష్ట్ర అభివృద్ధి కూటమి ప్రభుత్వ ధ్యేయం : బొత్స జగదీష్



**గరుగుబిల్లి, అక్టోబర్ 12, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని బురద వెంకటాపురం గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డుల స్థానంలో నూతనంగా మంజూరు చేసిన స్మార్ట్ కార్డులను మండల తెలుగు యువత అధ్యక్షులు బొత్స జగదీష్, ఎంపిటిసి ప్రతినిధి చింతల మల్లి నాయుడు, బొత్స శంకర్రావు తదితరులు ఆదివా రం పంపిణీ చేశారు.ఈమేరకు గ్రామంలోని నిత్యవసర సరుకులు దుకాణంలో ప్రభుత్వ%శీ% నూతనంగా మంజూరు చేసిన స్మార్ట్ కార్డులను పలువురికి అందజేశారు.అనంతరం జరిగిన సమావేశంలో మండల తెలుగు యువత అధ్యక్షులు బొత్స జగదీష్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా పంపిణీ వ్యవస్థను పారదర్శకం గా ఉండాలన్న సదుద్దేశంతో కూటమి ప్రభుత్వం స్మార్ట్ కార్డులను ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు.పౌరసర ఫరాల వ్యవస్థలో పారదర్శకంగా ఉండేందుకు క్యూ ఆర్ కోడ్ ఆధారిత స్మార్ట్ రేషన్ కార్డులను ప్రభుత్వం అందజేయడం జరిగిందని తెలుగు యువత అధ్యక్షులు జగదీష్ తెలిపారు.రేషన్ కార్డుల వినియోగదారులకు మెరుగైన సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.ప్రజా సంక్షే మమే ప్రభుత్వ ధ్యేయంగా ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు పనిచేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఎంపీటీసీ ప్రతినిధి చింతల మల్లినాయుడు మాట్లాడుతూ ప్రజా పంపిణీ వ్యవస్థను పగడ్బందీగా నిర్వహించేందుకు స్మార్ట్ కార్డులను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. సంక్షేమంతో పాటు రాష్ట్ర అభి వృద్ధి కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఆదిశగా రాష్ట్రంలో పాలన సాగు తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బొత్స శంకర్రావుతోపాటు పలువు రు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## జీఓ నెంబరు 590ని తక్షణమే ఉపసంహరించుకోవాలి



**నెల్లిమర్ల, అక్టోబర్ 12, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ వైద్య కళాశాలలను పిపిపి విధానంలో నిర్మించాలని ప్రభుత్వం తీసుకొచ్చిన జీఓ నెంబరు 590 తక్షణమే ఉపసంహరించుకోవాలని సిపిఐ మండల కార్యదర్శి మొయిద పాపారావు డిమాండ్ చేశారు. ఆదివారం కొండగుంపాంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. వైద్య కళాశాలలను ప్రయివేటీకరిస్తే పేద విద్యార్థులు వైద్య విద్యకు దూరమవుతారని చెప్పారు. సంక్షేమం పేరిట ఉచిత పథకాలకు రూ. 2లక్షల70 వేల కోట్లు వ్యయం చేస్తున్న కూటమి ప్రభుత్వానికి రూ.8 వేల కోట్లు భారం కాదని అన్నారు. ఇప్పటికే ప్రభుత్వం 17 మెడికల్ కాలేజీలకు రూ.70 వేల కోట్లు విలువ చేసే భూములను కేటాయించిందన్నారు. తక్షణమే ప్రభుత్వ నిర్ణయాన్ని మార్చుకోవాలని చెప్పారు. వైద్య కళాశాలల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం 60 శాతం రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం భరించాల్సి ఉందన్నారు. ప్రైవేట్ భాగస్వామ్యం అంటే ప్రభుత్వ ఆస్తులను ప్రైవేటు వ్యక్తులు చేతుల్లో పెట్టడమే అన్నారు.

### పంచాయతీలను స్వతంత్ర పరిపాలనా యూనిట్లుగా

## పరిగణించడం పట్ల హర్షం



**బాడంగి, అక్టోబర్ 12, మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో మంత్రివర్గం ఇటీవల సమావేశంలో గ్రామ పంచాయతీల పరిపాలన బలోపేతం కోసం పలు కీలక నిర్ణయాలు తీసుకోవడం పట్ల ఉమ్మడి విజయనగరం జిల్లా ఎంపీడీవో సంఘం అధ్యక్షులు ఎస్.రామకృష్ణ హర్షం వ్యక్తం చేశారు ఆదివారం ఓ సందర్భంలో ఆయన సూర్య ప్రతినిధితో మాట్లాడుతూ ముఖ్యంగా గ్రామ పంచాయతీ క్లస్టర్ విధానాన్ని రద్దు చేసి, మొత్తం 13,351 పంచాయతీలను స్వతంత్ర పరిపాలనా యూనిట్లుగా పరిగణించాలని నిర్ణయించింది. అలాగే పంచాయతీ సెక్రటరీ పదవిని పంచాయతీ డెవలప్‌మెంట్ ఆఫీసర్ గా పునర్వ్యవస్థీకరించింది. రూర్బన్ పంచాయతీలలో 359 పిడిఓ పోస్టులు, అలాగే జూనియర్ అసిస్టెంట్ పోస్టులను సీనియర్ అసిస్టెంట్‌లుగా అప్‌గ్రేడ్ చేయడం వంటి నిర్ణయాలు తీసుకోవడం ద్వారా పరిపాలనలో పారదర్శకత, సమర్థత పెంపొందుతుందని ఆయన అన్నారుగ్రామీణ పరిపాలన అభివృద్ధి దిశగా ముందడుగు వేసిన ప్రభుత్వానికి, ముఖ్యంగా ముఖ్యమంత్రి గారికి, ఉప ముఖ్యమంత్రి గారికి, పంచాయతీరాజ్ ప్రిన్సిపల్ సెక్రటరీ మరియు కమిషనర్ గారికి ఆయన ధన్యవాదాలు తెలిపారు.

## గ్రీన్ బెల్ట్ సేవలు మరువలేనివి



బొబ్బిలి, అక్టోబర్ 12,మేజర్ న్యూస్ : పట్టణంలోని ఎలక్ట్రికల్ ఆఫీస్ ప్రక్క నున్న అపార్ట్మెంట్స్ ముందు వీధిలో గ్రీన్ బెల్ట్ ఆధ్వర్యంలో ఆదివారం మొక్కలు నాటే కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం లో భాగంగా 17 వ వార్డు కౌన్సిలర్ ప్రతినిధి కింతలి బంగార్రాజు కార్యక్రమంలో భాగంగా మాట్లాడుతూ గ్రీన్ బెల్ట్ సేవలను కొనియాడారు. బొబ్బిలి ని గ్రీన్ సిటీ గా తయారు చేయాలనికి తన వంతు సహాయ సహకారాలు తప్పకుండా వుంటాయని అన్నారు. బేబినాయన సహాయ సహకారాలు తప్పకుండా వుంటాయని అన్నారు. ఈ కార్యక్రమము లో గ్రీన్ బెల్ట్ అధ్యక్షులు ఎస్ వి రమణ మూర్తి, శశిభూషణ రావు, మారడాన వెంకటనాయుడు, ఎ.లక్ష్మణరావు, అప్పల నాయుడు, సింహాచలం, పల్ల సత్యనారాయణ సత్యారావు సంబంగి సింహాచలం మొదలైన గ్రీన్ బెల్ట్ సభ్యులు పాల్గొన్నారు. సుమారు 50 మొక్కలు వివిధ బొబ్బిలి కూడళ్ళలో నాటడం జరిగిందని తెలిపారు.

## రంగరాయపురంలో నేటి నుంచి శ్రీ సీతారామ ఉత్సవ విగ్రహావిష్కరణ

### – చిదంబర ఆలయ శిఖర యంత్ర పూర్ణ కలస ఏర్పాట్లు – పాల్గొనున్న ఎమ్మెల్యే జిల్లా మంత్రి కొండపల్లి



**లక్కవరపు కోట అక్టోబర్ 12 (మేజర్ న్యూస్) :** మండలం లోని రంగరాయపురం గ్రామం లో గల శ్రీ సీతారామల పురాతన ఆలయ పునరుద్ధరణ అలాగే ఉత్సవ విగ్రహ ప్రతిష్ట అలాగే ఇదే గ్రామం లో గల చిదంబరం స్వామి ఆలయం శిఖర యంత్ర పూర్ణ కలస స్థాపన కి సంబందించిన ఏర్పాట్లు జోరుగా సాగుతున్నాయి ఈ నెల 13 వ తేది నుంచి 15 వ తేది వరకు ఈ సందర్భంగా వివిధ పూజలు హెూమాలు నిర్వహించడం జరుగుతుంది అని ఆలయ కమిటీ చైర్మన్ మాజీ జడ్పీటీసీ కరెడ్ల ఈశ్వర రావు తెలిపారు 13 వ తేది న అఖండ దీపారాధన విగ్నేశ్వర పూజ పుణ్య హావచనం తదితర కార్యక్రమాలు వేద పండితుల నిర్వహించడం జరుగుతుంది అని 14 వ తేది క్షిరాది వాసం జలాది వాసం ధాన్యాది వాసం సకల దేవతా మండపారాదన విశేష హెూమం నిర్వహించడం జరుగుతుంది ఆనందాశ్రమ పీటాదిపతి స్వామి శ్రీనివాసనంద సరస్వతి వారిచే ప్రవచనం సాయంత్రం ఉంటుంది అని అని 15 వ తేది ఉదయం 7 గంటల నుంచి సకల దేవత పునః పూజలు శ్రీ సీతారామ ఉత్సావ విగ్రహ ఆవిష్కరణ శ్రీ చిదంబర స్వామి ఆలయ శిఖర యంత్ర పూర్ణ కలస స్థాపన పూర్ణహుతి శ్రీ సీతారామ శాంతి కళ్యాణము వేద స్వస్తి అలాగే అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది అని ఈ కార్యక్రమం లో ముఖ్య అతిధులు గా జిల్లా మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి తదితరులు పాల్గొంటారు అని గ్రామస్తులు యువత దాతలు ఈ కార్యక్రమంలో తమ వంతు భూమిక పోసిస్తున్నారు అని వారికీ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఊరంతా సందడి వాతావరణం నెలకొంది.

## స్వచ్ఛాంధ్ర విజయంలో పారిశుధ్య కార్మికుల కృషే కీలకం

### – స్వచ్ఛ వారియర్ నాగరాజుకు ఘన సత్కారం



**బొబ్బిలి, అక్టోబర్ 12, మేజర్ న్యూస్ :** స్వచాంధ్ర విజయవంత మవటానికి పారిశుధ్య కార్మికుల భాగస్వామ్యమే ప్రధానమని కారుణ్య ఫౌండేషన్ చైర్మన్ జెసి రాజు అన్నారు. ఆదివారం స్థానిక కారుణ్య కార్యాలయంలో ఇటీవల స్వచాంధ్ర అవార్డుల జిల్లా స్థాయిలో మంత్రుల చేతుల మీదుగా స్వచ్ఛత వారియర్ అవార్డ్ అందుకున్న బొబ్బిలి పురపాలక సంఘానికి చెందిన బంగారి నాగరాజును కారుణ్య సంస్థ సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయనను పట్టు కండువాతో సత్కరించి నూతన వస్త్రాలను బహుకరించారు. ఈ సందర్భంగా జె సి రాజు మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులు వారి జీవితాలను పణంగా పెట్టి ప్రతిరోజు విధులు నిర్వహిస్తున్నారన్నారు. పట్టణ పుర ప్రజలు ఆరోగ్యం గా ఉండటానికి ప్రధాన కారకులు పారిశుధ్య కార్మికులే అన్నారు వారిని గౌరవించుకోవాల్సిన భాద్యత మనపై ఉందన్నారు. కార్యక్రమంలో కారుణ్య ప్రతినిధులు ఏ చిన్నారావు, జి సిహెచ్ జి శర్మ, సోమేశ్వర రావు కె రామ కృష్ణ, కృష్ణ మోహన్, యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

### – గురువులకు సత్కారం పులకరించిన గురువుల మనస్సులు.! – 1992-93 ఎస్ఎస్సి బ్యాచ్ విద్యార్థులు ఆనందాల వెల్లువ.!




**మెరకముడిదాం, అక్టోబర్ 12 మేజర్ న్యూస్ :** ఒక విద్యా సంస్థలో చదివి బయటకు వెళ్లిన విద్యార్థులు ఒక చోట చేరి అలనాటి మధుర జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ ఉపాధ్యాయలను గౌరవిస్తూ, స్నేహితులతో కలిసి ఆనందంగా గడపడమే పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం. గర్భాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో1992-93 సంవత్సరములో 10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం గర్భాం లో "న భూతో న భవిష్యతి "అన్నట్లు జరిగింది. తొలుత జ్యోతి ప్రజ్వలన చేసి సర్వేపల్లి రాధాకృష్ణ సరస్వతీ మాత విగ్రహాలకు పూలదండలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ పాఠశాలలో గడిపిన ఆనందకరమైన క్షణాలు, మిగిలిన మధురానుభూతులు, ఆత్మీయ పలకరింపులు, ఉపాధ్యాయుల వాత్సల్యం మరపురానివి, అజ రామమైనవి. ఇక్కడ విద్యను అభ్యసించిన పూర్వ విద్యార్థులందరూ హాజరయ్యే ఈ కార్యక్రమానికి తమకు చదువు నేర్పిన గురువులందరినీ ఆహ్వానించి ఘనంగా సత్కరించారు. పూర్వ విద్యార్థులు అలనాటి మధుర జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ ఆనందంగా గడిపారు. మూడు దశాబ్దాల క్రిందట వారంతా ఒకే బడిలో కలిసి చదువుకున్నవారంతా ఒక చోట చేరారు..చదువులమ్మ తల్లి ఒడిలో ఆటపాటలతో గడిపారు. ఇప్పుడు పెద్దవారై దేశ విదేశాల్లో వివిధ రాష్ట్రాల్లో, వృత్తిరీత్యా స్థిరపడ్డారు. తామంతా ఒకసారి కలుద్దామని మూడు నెలల క్రిందట నిర్ణయం తీసుకున్నారు. నిర్ణయం తీసుకున్నదే తడవుగా స్నేహితుల ఫోన్ నెంబర్లు సేకరించి అంతా తాము చదువుకున్న పాఠశాలలో కలుద్దామని అనుకున్నారు. వీరంతా కలిసిన అపూర్వ ఘట్టం ఆదివారం గర్భాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పండగ వాతావరణంలా మారింది. గర్భాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1992- 93 సంవత్సరంలో వీరంతా కలిసి పదవ తరగతి చదువుకున్నారు. ఆదివారం ఉదయం 10 గంటలకు పూర్వ విద్యార్థులంతా పాఠశాలకు చేరుకున్నారు. ఒక్కసారిగా ఒకరినొకరు చూసికొని ఆలింగనం చేసుకున్నారు. తామంతా విడిపోయి 30 సంవత్సరాలు అయ్యేసరికి ఒరేయ్ నువ్వు స్వామి నాయుడు ఒరేయ్ నువ్వు శంకర్ ,ఒరేయ్ నువ్వు నరసింహులు అని ఒకరినొకరు హత్తుకొని ఆనందభాష్పాలతో కన్నీటి పర్యంతమయ్యారు. అనంతరం వీరు చదువుకున్న పాఠశాల తరగతి గదిలోకి వెళ్లి ఒక్కసారి పదవ తరగతి చిన్న పిల్లల్లా మారిపోయారు. ఒకానొక సందర్భంలో వారి వృత్తుల్ని స్థాయిలని మరిచి ఆనందంగా గడిపారు. అనంతరం తమకు విద్యాబుద్ధులు నేర్పిన అప్పటి గురువులు రంప సత్యనారాయణ, రామారావు, సర్వేశ్వరరావు మరియు నాన్ టీచింగ్ స్టాఫ్ అయిన సిరిపరపు రాముని ఘనంగా సత్కరించారు. అనంతరం ఒకరికొకరు తమ జీవిత అనుభవాలు పాఠశాల స్థాయి నాటి జ్ఞాపకాలను వేదిక నుంచి పంచుకున్నారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు మాట్లాడారు. తమ పిల్లలకు సంస్కృతి సాంప్రదాయాలను నేర్పించాలన్నారు .ఎన్ని అవరోధాలు వచ్చినా చదువు విషయంలో ఎవరు కూడా వెనుకడుగు వేయవద్దన్నారు. చదివే అన్నింటికీ మూలాధారమని పేర్కొన్నారు. గురువులకి తమ శిష్యులు ఉన్నత స్థాయిలో ఉన్నప్పుడే గురువుకు అసలైన విలువ ఇచ్చినట్లు అని అభివర్ణించారు తమ విద్యార్థులు అన్ని రంగాల్లోనూ ఉన్నత స్థాయిలో ఉండడం గర్వించదగ్గ విషయమని అన్నారు. ఈ సత్కార గ్రహీతలు, తమతో చదువుకున్న స్వర్గస్తులైన స్నేహితులకు ఘనంగా నివాళులర్పించారు. పాఠశాల పూర్వ విద్యార్థి అయిన సావు. శంకర్రావు పాఠశాలకి సంబంధించిన ఎటువంటి ఎలక్ట్రికల్ పరికరాలు కైనా తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని సభా ముఖంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమ నిర్వాహకులు పల్లేడ.స్వామి నాయుడు, సావు. శంకరరావు, నరసింహులు మాస్టారు పూర్వ విద్యార్థులు 55 మంది పాల్గొన్నారు.

# జిఎస్‌టి తగ్గింపు సామాన్యులకు గొప్ప వరం

## టిడిపి మండల నాయకులు కంకణపల్లి అరవింద్..



**సీతానగరం, అక్టోబర్ 12, మేజర్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన వస్తు మరియు సేవల పన్ను (జి ఎస్ టి) తగ్గింపు సామాన్య ప్రజలకు గొప్ప వరమని మండల టిడిపి పార్టీ నాయకులు కంకణపల్లి అరవింద్ అన్నారు. మండల పరిధిలోని సూపర్ జీఎస్ టి... సూప ర్ సేవింగ్స్ కార్యక్రమం విజయవం తానికి సంబంధించి ఆయన మాట్లాడారు.జి ఎస్ టి తగ్గింపుపై ప్రతీ కుటుంబానికి కలిగే లబ్దిపై ప్రజలకు వివరించడం జరుగుతుం దని పేర్కొన్నారు.గతంలో వ్యాట్, సేల్స్, సెంట్రల్ సహా అనేక రకాల పనులు ఉండేవని అయితే వాటిని రెండు విభాగాలుగా విభజించి పన్నుల భారాన్ని ప్రధానమంత్రి నరేంద్రమోడీ, ఆర్థిక శాఖ మంత్రి వర్యులు నిర్మలా సీతారామన్ తగ్గిం చారని వెల్లడించారు.ఈబృహత్తర కార్యక్రమము తెలుగుదేశం పార్టీ భాగస్వామ్యంగల ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వం ద్వారానే సాధ్యమైందని ఎంపీపీ రామారావు తెలిపారు. గతంలో ఉన్న ఇరవై ఎనిమిది శాతం, అదే విధంగా పద్దెనిమిది శాతం ఉన్న పన్నులను ఐదు శాతానికి తగ్గించ డం జరిగిందని,మరి కొన్ని వస్తువు లపై పన్నులను పూర్తిగా తొలగించ డం జరిగిందని పేర్కొన్నారు. ప్రభుత్వం చేపట్టిన ఈకార్యక్రమం ద్వారా పేదలకు ఎంతో మేలు చేకూరిందని చెప్పారు.ఈఅవకాశంను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరా రు.మండలంలో సూపర్ జీఎస్టీ... సూపర్ సేవింగ్స్ పేరుతో విస్తృత స్థాయిలో అవగాహన సదస్సులు నిర్వహించడంతో పాటు ప్రచారం నిర్వహించి విజయవంతం చేయా ల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని వెల్లడించారు. అవగాహన సదస్సులను పగడ్బం దీగా నిర్వహించేందుకు ప్రత్యేకంగా నియమించిన మండలస్థాయి అధికా రులు కార్యక్రమం విజయవంతంకు తగు చర్య లు చేపట్టాల్సి ఉందని పేర్కొన్నారు.జీ ఎస్ టి 2.%ూ% కింద ప్రజలకు కలిగే ప్రయోజనాల అవగా హన కార్యక్ర మాల నిర్వహణపై ప్రజలు వినియోగించే నిత్యావసర సరుకు లపై జీఎస్టీ తగ్గింపుతో ప్రజ లకు ఏమేర లబ్ది చేకూరనుందో ప్రతీ కుటుంబానికి తెలియజేయడం జరు గుతుందన్నారు. ఇందులో భాగంగా ఇంటింటికీ సంక్షేమ ఫలాలు పేరుతో నిత్యావసర సరుకులు, మందులు, విద్య, స్టేషనరి, వస్త్రాలు, క్రీడా సామాగ్రి, రవాణా కొనుగోళ్ల ద్వారా కలిగే లబ్దిని గ్రామ స్థాయిలో మహి ళా సంఘాల సభ్యులు, అధికారులు ఇంటింటికి వెళ్లి ప్రతి కుటుంబానికి అవగాహన కల్పించాలని కోరారు.

# 14వ తేదీ నుండి ఉల్లాస్ కార్యక్రమం వాలంటీర్లకు శిక్షణ

**– ఎంపీడీవో జి పైడితల్లి,ఏపీవో అప్పలనాయుడులు వెల్లడి – అక్షరాస్యులుగా తీర్చిదిద్దడమే ఉల్లాస్ కార్యక్రమం లక్ష్యం**

**– విద్యాశాఖ,సెర్ఫ్ ఉమ్మడి భాగస్వామ్యంతో కార్యక్రమం అమలు**





**గరుగుబిల్లి, అక్టోబర్ 12, మేజర్ న్యూస్ :** నిరక్షరాస్యులను అక్షరాస్యు లుగా తీర్చిదిద్దేందుకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో ఉల్లాస్ (అండర్ స్టాండింగ్ లైఫ్ లాంగ్ లెర్నింగ్ ఫర్ ఆన్ ఇన్ సొసైటీ) రెండ వ విడత కార్యక్రమము అమలుకు సంబంధించి ఎంపిక చేసిన వాలంటీ ర్లకు మండల కేంద్రంలో 14 మరియు 15వ తేదీలలో శిక్షణ ఇవ్వడం జరు గుతుందని మండల పరిషత్ అభి వృద్ధి అధికారి జి పైడితల్లి,వెలుగు ఏపిఎం పెదరెడ్ల అప్పలనాయుడులు తెలిపారు.ఈమేరకు ఆదివారం స్థాని క విలేకరులతో మాట్లాడారు.వెలుగు ఆధ్వర్యంలో 248 మంది వాలంటీ ర్లను ఎంపిక చేయడం జరిగిందన్నా రు.అదే విధంగా ఉపాధి హామీ పథకం అధికారులు 140 మంది వాలంటీర్లను ఎంపిక చేయడం జరిగిందన్నారు.ఉల్లాస్ కార్యక్రమా నికి సంబంధించి ఎంపిక చేసిన వాలంటీర్లకు శిక్షణ కార్యక్రమం పూర్తి అయిన అనంతరం గ్రామాల్లో నిరక్ష రాస్యులను అక్షరాస్యులుగా తీర్చి దిద్దడం జరుగుతుందన్నారు. మహిళా సంఘాల సభ్యులతో పాటు, మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనులు చేస్తున్న వేతనదారుల్లో వున్న నిరక్షరాస్యులను అక్షరాస్యు లుగా మార్చాలనే లక్ష్యంతో ప్రభు త్వం ఉల్లాస్ కార్యక్రమమును వయోజన విద్యాశాఖ మరియు రాష్ట్ర ప్రాథమిక నిర్మూలన సంస్థ (సెర్ప్) ఆధ్వర్యంలో కార్యక్రమము ను కొనసాగించడం జరుగుతుంద న్నారు.మహిళా సంఘాల సభ్యులం దరికీ చదవడం రాయడం నేర్పించా లనేదే ఉల్లాస్ కార్యక్రమం యొక్క ఉద్దేశమన్నారు. వయోజన మహిళలకు చదవడం,రాయడం, నేర్పించడ మే కాకుండా బడి మానివేసిన వారిని సైతం గుర్తించి వారిని నేరుగా ఓపెన్ టెన్త్ మరియు వారి ఆసక్తి మేరకు ఓపెన్ డిగ్రీ చది వించాలని కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాల యొక్క ఉద్దేశం. ప్రతి పదిమంది నిరక్షరాస్యుల కు ఒక వాలంటీర్ నియమించామన్నారు. మహిళలకు చదవడం రాయడంతో పాటు ప్రస్తుతం సైబర్ నేరాలు జరు గుతున్న నేప థ్యంలో బ్యాంకింగ్ రంగంలో ఆర్థిక లావా దేవీలు తది తర అంశాలను నేర్పించనున్నారన్నా రు.మండలానికి సంబంధించి మహి ళా సంఘాల సభ్యులు మరియు ఉపాధి హామీ పథకంలో పనులు చేపడుతున్న వేతన దారులలో 3880 మంది నిరక్షరాస్యులను ప్రస్తుతం గుర్తించడం జరిగిందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి పైడితల్లి, మండల వెలుగు ఏపిఎం పెదరెడ్ల అప్పలనాయుడు వెల్లడించా రు.ఈమేరకు వెలుగు సిసి లు చందా న తిరుపతిరావు బొంగు రామినా యుడు, వడిశాపు లక్ష్మణరావు, తోయక చంద్రమోహన్, కోటిపల్లి మరియదాసుల ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీల పరిధిలోని వివోఏలు నిరక్షరాస్యులను గుర్తించడం జరిగిం దన్నారు.వాలంటీర్లకు శిక్షణ కార్యక్ర మం పూర్తయిన అనంతరం నిరక్ష రాస్యులను అక్షరాస్యులుగా తీర్చిది ద్దనున్నారని ఎంపీడీవో పైడితల్లి, ఏపిఎం అప్పలనాయుడులు తెలి పారు.

# డీలర్ సుధాకర్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే బేబీ నాయన



**సీతానగరం, అక్టోబర్ 12, మేజర్ న్యూస్ :** మండలం అప్పయ్యపేట గ్రామానికి చెందిన అంబటి సుధాకర్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో అకాల మరణం చెందగా స్థానిక ద్వారా విశయం తెలుసుకున్న బొబ్బిలి ఎమ్మెల్యే ఆర్ వి ఎస్ రంగారావు (బేబీ నాయనా). ఆదివారం నాడు సుధాకర్ ఇంటికి వెళ్లి భాదిత కుటుంబాన్ని పరామర్శించి జరిగిన ఘటనకు చింతిస్తూ ఒక మంచి వ్యక్తిని కోల్పోవడం నిజంగా బాధాకరమైన విషయం అని సుధాకర్ కుటుంబానికి ఎప్పుడూ అండగా నిలుస్తానని అని చెప్పి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేయడం జరిగినది. ఈ పరామర్శలో మాజీ ఎంపీటీసీ సబ్బన శీను. సాలా హరిబాబు. కొల్లి సురేష్. సత్యం తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి వేతనదారులు తప్పనిసరిగా

# ఈకేవైసీ చేయించుకోవాలి

**– ఎంపీడీవో ఎస్.రామకృష్ణ**



**బాడంగి, అక్టోబర్ 12, మేజర్ న్యూస్ :** మండల పరిధిలో ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న వేతనదారులందరూ తప్పనిసరిగా ఈ కేవైసీ చేయించుకోవాలని మండల అభివృద్ధి అధికారి ఎస్. రామకృష్ణ తెలిపారు. ఆదివారం ఓ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ కేవైసీ ప్రక్రియ ద్వారా ఉపాధి పనుల్లో మరింత పారదర్శకత, నాణ్యత పెరుగుతుంది. చిన్నచిన్న లోపాలను నివారించే అవకాశం కలుగుతుంది. అందువల్ల ప్రతి వేతనదారుడు ఈ కార్యక్రమంలో భాగస్వామి కావాలి," అని తెలిపారు. ఉపాధి హామీ పథకం సమర్థవంతమైన అమలుకు ప్రతి వేతనదారుడి సహకారం అవసరమని ఎమ్పీడీవో పేర్కొన్నారు.

# కార్తీక్, శకుంతల దంపతులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే విజయ్ చంద్ర



**పార్వతీపురం, అక్టోబర్ 12, మేజర్ న్యూస్ :** పార్వతీపురం మండలం పెదబోండపల్లి గ్రామానికిచెందిన టిడిపి నాయకులు మండల ఫకీర్ నాయుడు కుమార్తె వివాహ వేడుకల్లో ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర పాల్గొన్నారు. ఆ దంపతులను ఆశీర్వదించి నిండు నూరేళ్లు సుఖశాంతులతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్యే తో పాటు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు ఎంపీడీవో కార్యాలయంలో

# పిజిఆర్ఎస్ కార్యక్రమం

**ఎంపీడీవో జి.పైడితల్లి వెల్లడి**



**గరుగుబిల్లి, అక్టోబర్ 12, మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యలు పరిష్కారం నిమిత్తం మండల పరిషత్తు అభివృద్ధి కార్యాలయంలో సోమవారం నిర్వహిం చనున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంను ప్రజలు సద్విని యోగం చేసుకోవాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి.పైడితల్లి వెల్లడించారు. ప్రతి సోమవారం మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమమును నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ మేరకు ఆయా గ్రామాలకు చెందిన ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోరుతూ అర్జీలను అందజేయాలని తెలిపారు ప్రజల సమస్యలు తెలియ జేసిన సమస్యలను ఆయా శాఖలకు సంబంధించిన ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరించేందుకు తగు చర్యలు చేపట్టనున్నామని ఎంపీడీవో పైడితల్లి పేర్కొన్నారు.

## మెరకముడిదాం మద్యం షాపులో స్పాట్ టెస్ట్

### చీపురుపల్లి ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఎస్సై గిరీష్ విస్తృత తనిఖీలు

### కల్తీపై ఉక్కుపాదం దిశగా ముమ్మర చర్యలు



**మెరకముడిదాం అక్టోబరు 11 మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల నేపథ్యంలో వైన్ షాపుల్లో కల్తీ మద్యం గుర్తింపునకు చీపురుపల్లి సర్కిల్ ప్రొహిబిషన్, ఎక్సైజ్ సీఐ నేతృత్వంలో అధికారులు విస్తృత చర్యలు చేపడుతున్నారు. ఇందులో భాగంగా సర్కిల్ పరిధిలోని మద్యం దుకాణాలలో కల్తీలు జరుగుతున్నదీ లేనిదీ గుర్తించేందుకు స్పాట్ టెస్ట్ చేస్తున్నారు. ఎప్పటికప్పుడు సర్కిల్ పరిధిలోని షాపుల్లో పూర్తిస్థాయి తనిఖీలు నిర్వహిస్తున్నారు. ముందుగా మద్యం నిల్వలను క్షుణ్ణంగా పరిశీలించి, అనంతరం అక్కడికక్కడే నమూనాలను పరీక్షిస్తున్నారు. ఈ ప్రక్రియ తర్వాత రసాయన విశ్లేషణ నిమిత్తం ఆ నమూనాలను విశాఖపట్నంలోని ఎక్సైజ్ లేబరేటరీకి పంపిస్తున్నారు. ఈ క్రమంలో గతేడాది అక్టోబరు నుంచి ఈ ఏడాది సెప్టెంబర్ వరకు సేకరించి పంపిన నమూనాలకు సంబంధించి నివేదికలు తెప్పించుకున్నారు. నివేదికలో వివరాలను బట్టి రాష్ట్ర బేవరేజెస్ కార్పొరేషన్ లిమిటెడ్ సరఫరా చేస్తున్న మద్యం పూర్తిగా నాణ్యతా ప్రమాణాలకు లోబడి ఉన్నట్టుగా వెల్లడైనట్టు ఎక్సైజ్, ప్రొహిబిషన్ అధికార వర్గాలు పేర్కొన్నాయి. ఇకపై కూడా ప్రతినెలా అన్ని షాపుల్లో నమూనాలను సేకరించి పరీక్షించడం ద్వారా మద్యం నాణ్యతను గుర్తించేందుకు అధికారులు నిర్ణయించారు. కాగా, వినియోగదారులకు మద్యం నాణ్యతకు సంబంధించిన సందేహాలు లేదా అనుమానాలు ఉంటే ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ టోల్ ఫ్రీ నంబరు 14405 కి ఫిర్యాదు చేయవచ్చునని చీపురుపల్లి సర్కిల్ ప్రొహిబిషన్, ఎక్సైజ్ సీఐ సూచించారు.

**మెరకముడిదాంలో స్పాట్ టెస్ట్ :** ఇలాఉండగా, మెరకముడిదాం మండలంలోని మద్యం దుకాణాల్లో శనివారం ఎక్సైజ్, ప్రొహిబిషన్ అధికారులు స్పాట్ టెస్ట్ నిర్వహించారు. మద్యంలో ఏమైనా కల్తీ జరుగుతున్నాయా లేదా! నిర్ధారణకు స్పాట్ టెస్ట్ చేస్తూనే, స్టాకును కూడా క్షుణ్ణంగా పరిశీలించారు. చీపురుపల్లి ప్రొహిబిషన్, ఎక్సైజ్ సబ్ ఇనస్పెక్టర్ జి. గిరీష్, ఎం. నాగేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు. కల్తీ మద్యం గుర్తింపునకు ప్రొహిబిషన్, ఎక్సైజ్ అధికారుల తీసుకుంటున్న చర్యలపై మద్యం ప్రియులు, ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. దీనివల్ల నాణ్యమైన మద్యం వినియోగదారులకు అందుతుందని అభిప్రాయ పడుతున్నారు.

## పి.ఆర్. ఇంజినీర్స్ అసోసియేషన్ సమావేశం విజయవంతం



**విజయనగరం కార్పొరేషన్, అక్టోబర్ 12: మేజర్ న్యూస్ :** పి.ఆర్. ఇంజినీర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం ఆదివారం విజయనగరం జిల్లా పరిషత్ సమావేశ భవనంలో ఘనంగా జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.సి.హెచ్. మహంతి, రాష్ట్ర కోశాధికారి జి.వెంకటరెడ్డి, గౌరవాధ్యక్షుడు షేక్ రియాజ్ గారితో పాటు రాష్ట్రంలోని అన్ని జిల్లాల అధ్యక్షులు, కార్యదర్శులు మరియు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. సమావేశాన్ని విజయనగరం జిల్లా అధ్యక్షులు యు. సోములు, కార్యదర్శి కె. ప్రసాద్, కోశాధికారి వి. నీరజ ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రధాన కార్యదర్శి కె.సి.హెచ్. మహంతి అసోసియేషన్ గత సంవత్సరపు కార్యకలాపాల నివేదికను సమర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గం తరపున అనేక ముఖ్యమైన అంశాలపై చర్చించబడింది. ముఖ్యంగా ఉపాధి హామీ పథకం కింద ఇంజనీరింగ్ విభాగం పాత్రను బలోపేతం చేయడం, విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ విభాగంలో ఎదురవుతున్న సిబ్బంది సమస్యలను పరిష్కరించడంపై చర్చించారు. సిబ్బంది సర్వీస్ రూల్స్ రూపకల్పన, సవరణలకు సంబంధించిన సూచనలు, ఇంజినీర్లకు తగిన ప్రమోషన్లు, బదిలీలు, సేవా పరిరక్షణ అంశాలపై వివరంగా చర్చించడం జరిగింది.గౌరవాధ్యక్షుడు షేక్ రియాజ్ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు సమర్థవంతంగా అమలవ్వడంలో ఇంజనీర్ల పాత్ర కీలకమని, ప్రతి సభ్యుడు సమాజ అభివృద్ధికి కట్టుబడి పనిచేయాలని సూచించారు. రాష్ట్ర కోశాధికారి జి. వెంకటరెడ్డి ఆర్థిక వ్యవహారాలపై నివేదిక సమర్పించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.సి.హెచ్. మహంతి మాట్లాడుతూ, పి.ఆర్. ఇంజినీర్స్ అసోసియేషన్ రాష్ట్ర స్థాయిలో బలమైన వేదికగా ఎదుగుతోందని, ప్రతి జిల్లాలో సమస్యలను రాష్ట్ర స్థాయికి చేర్చి పరిష్కరించడమే అసోసియేషన్ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ సమావేశంలో సభ్యులు తమ సూచనలు, అభిప్రాయాలు తెలియజేశారు.

# ఈకెవైసి ఉంటేనే ఇక వేతనదారులకు ఉపాధి

### – నిబంధనలు కఠిన తరం చేసిన కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ – ఉపాధి హామీ పథకంలో నకిలీ హాజరుకు చెక్

### – కొత్త విధానం అమల్లోకి తెచ్చిన కేంద్ర ప్రభుత్వం – వేతనదారులకు ఈ కె వై సి చేస్తున్న ఉపాధి ఎఫ్ఏలు



**గరుగుబిల్లి, అక్టోబర్ 12, మేజర్ న్యూస్ :** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో నకిలీ హాజరుకు చెక్ పెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టింది.ఇందులో భాగముగా ఉపాధి హామీ పథకం పనుల్లో పాల్గొం టున్న వేతనదారులకు సంబంధిం చిన జాబ్ కార్డుల్లో ఉన్న ప్రతి ఒక్కరికి ఈకెవైసి తప్పని సరి అని కేంద్ర గ్రామీణ అభివృద్ధి శాఖ ఆదే శాలు జారీ చేసింది. ఉపాధి హామీ పథకం పనుల్లో పాల్గొంటున్న వేతన దారులకు సంబంధించిన జాబ్ కార్డుకు ఆధార్ అనుసంధానం చేసి ఈకేవైసీ ప్రక్రియను పూర్తి చేసేందుకు క్షేత్ర సహాయకులు తగు చర్యలు చేపడుతున్నారు.కేంద్ర ప్రభుత్వం ప్రస్తుతం ప్రవేశపెట్టిన ఈకెవైసి విధానం వల్ల అసలైన వేతనదారులు మాత్రమే పనులకు హాజరు కావలసి ఉంది. ఉపాధి హామీ పథకం పనుల్లో పాల్గొంటున్న వేతనదారులకు సంబంధించి ఈకేవైసి తప్పనిసరి చేయడంతో పాటు ముఖ ఆధారిత హాజరు (ఫేస్ అటెండెన్స్) నమోదు చేయనున్నారు. ఈకొత్త నిబంధన లతో బోగస్ హాజరుకు పూర్తిగా చరమగీతం పాడవచ్చని అధికారు లు భావిస్తున్నారు.ప్రస్తుతం గ్రామ పంచాయతీల్లో ఈకేవైసీ నమోదు ప్రక్రియను మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న క్షేత్ర సహాయకులు ప్రభు త్వం నిర్దేశించిన సమయంలోగా ఈకెవైసి పూర్తి చేసేందుకు చర్యలు చేపడుతున్నారని మండల ఉపాధి హామీ పథకం జేఈడి తేజేశ్వరరావు తెలిపారు.మండలంలో మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో 22,470 మంది వేతనదారులకు గాను ఇంతవరకు 16,500 మంది వేతనదారులకు సంబంధించి ఈ కే వై సి పూర్తి చేయ డం జరిగిందని జే ఈ తేజేశ్వరరావు వెల్లడించారు.అదే విధంగా ప్రభుత్వం నిర్దేశించిన సమ యంలోగా ఉపాది హామీ పథకం వేతనదారులకు ఈ కే వై సీ పూర్తి చేసేందుకు తగు చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు.

# ఏపి రైతు సంఘం 3వ జిల్లా మహాసభను విజయవంతం చేయాలి

### రైతు సంఘం జిల్లా కార్యదర్శి రెడ్డి లక్ష్మి నాయుడు



**సీతానగరం, అక్టోబర్ 12 మేజర్ న్యూస్ :** 16వ తేదిన పాలకొండలో జరగనున్న ఏపి రైతు సంఘం 3వ జిల్లా మహాసభను విజయవంతం చేయాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి రెడ్డి లక్ష్మి నాయుడు పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆయన ఆధ్వర్యంలో రైతు సంఘం మహాసభలు ప్రచారం అంటి పేట, లచ్చయ్యపేట, రామవరం, జగ్గునాయుడుపేట తదితర గ్రామాల్లో ప్రచారం రైతులతో సమావేశాలు నిర్వహించి.కాశీపేట గ్రామంలో రైతు సంఘం నాయకులు పోస్టర్ విడుదల చేసారు. అనంతరం ఆయన మాట్లాడుతూరైతు సంఘానికి ఘనమైన గత పోరాట చరిత్ర ఉందని జమీందారీలకు వ్యతిరేకంగా "దున్నేవానికే .భూమి" నినాదంతో పోరాడి రైతుకు భూమి దఖలు పరిచిన ఘనమైన చరిత్ర రైతు సంఘానికి ఉంది. గత రెండు దశాబ్దాలు తోటపల్లి, పెద్దగెడ్డ, వంశధార నిర్వాసితుల పునరావాసం, లచ్చయ్యపేట చెరుకు రైతులు బకాయిల కోసం సమరశీల పోరాటాలు మీకు తెలుసు రైతు సమస్యల పోరాటంలో విశాఖ సెంట్రల్ జైలులో రైతు సంఘం నాయత్వాన్ని పెట్టిన విషయం మీకందరికీ తెలుసు ఒక్కొక్క కేసులో కోర్టుల చుట్టూ 10-12 ఏళ్లు రైతు సంఘం నాయకులు తిరుగు తున్నారు. జిల్లా సాగు నీటి ప్రాజెక్టుల పట్ల పాలకుల నిర్లక్ష్యం కి నిదర్శనం1978లో శంకుస్థాపన చేసిన జంఝావతి, 2003లో శంకుస్థాపన చేసిన తోటపల్లి, అదే ఏడాది శంకుస్థాపన చేసిన పెద్దగెడ్డ, 15ఏళ్ల క్రితం శంకుస్థాపన చేసిన అడారుగెడ్డ, వనకాబడిగెడ్డ, 30 ఏళ్ల క్రితం ప్రారంభించిన జంపరుకోట మినీ రిజర్వాయర్లు కూడా పూర్తి చేయలేదు. ఒట్టిగెడ్డ, వెంగళరాయ, పెదంకాలాం, గుమ్మిడిగెడ్డ డైవర్షన్ స్కీంల కాలువల మరమ్మత్తులకు కూడా దిక్కులేకుండా ఉంది. పెద్దగెడ్డ ఎడమ కాలువ ఊసేలేదు. ఈ సంవత్సరం బడ్జెట్లో జిల్లా ప్రాజెక్టులకు ఒక్క రూపాయి కూడా కేటాయించకపోవడం జిల్లా రైతులు పట్ల పాలకుల నిర్లక్ష్యం స్పష్టం చేస్తున్నది. జిల్లా రైతాంగాన్ని కదిలించి పోరాడకుండా పాలకులు ప్రాజెక్టులు పూర్తిచేయరని తేలిపోయింది.మూసేసిన లచ్చయ్యపేట షుగర్ ఫ్యాక్టరీ, జీగిరం జ్యూట్ మిల్లును తెరిపించాలనే ఆలోచనే పాలకులకు లేకపోవడం ప్రకటనలకే పరిమితం అవడం మరో విషాదం. చింత పండు, టమోటా, కూరగాయల రైతులు ధర వచ్చేంత వరకు పంటను నిల్వచేసుకునేందుకు జిల్లాలో ఒక్క కోల్డ్ స్టోరేజ్ లేకపోవడం మరో విశేషం. పాడి రైతులకు గిట్టుబాటు ధర ప్రభుత్వం పెంచాలి బోనస్ చెల్లింపుకు చర్యలు తీసుకోవాలని రైతు నాయకులు కోరారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి సిరికి శ్రీను, అధ్యక్షులు చిట్టి సూర్యనారాయణ, రైతులు తేలు ధనంజయ, అంబటి శ్రీను, పకీర్ నాయుడు,పైల విశ్వనాథం, రెడ్డి సత్యనారాయణ, బి స్వామి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## నేడు కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక : కలెక్టర్ ఎస్.రామ సుందర్ రెడ్డి



**విజయనగరం కార్పొరేషన్, అక్టోబర్ 12: మేజర్ న్యూస్ :** సోమవారం ఉదయం కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసెల్ సిస్టం – పిజిఆర్ఎస్) కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఎస్. రామ సుందర్ రెడ్డి తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు కార్యక్రమం జరుగుతుందని, అన్ని శాఖల జిల్లా అధికారులు అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందజేయాలని చెప్పారు. అర్జీదారులు గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన స్లిప్పును తీసుకురావాలని సూచించారు. సమస్య పరిష్కారమైనప్పుడు ఫోన్ కి మెసేజ్ వస్తుందని, అర్జీదారులు వారి ఫోను చెక్ చేసుకోవచ్చున్నారు. నోటీసులు, ఎండార్స్మెంట్ ను వాట్సఅప్ లో అందజేస్తున్నామని, ఎండార్స్మెంట్ ను రిజిస్టర్ పోస్ట్ ద్వారా సంబంధిత చిరునామాకు పంపిస్తున్నామని చెప్పారు. అర్జీ ఇచ్చేటప్పుడు దానిని కరెక్ట్ గా పూరించాలన్నారు. రిపీటెడ్ అర్జీదారులు పాత రసీదును తీసుకురావాలన్నారు. జిల్లా ప్రజలు పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రకటనలో కోరారు.

**కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలి :** అర్జిదారులు మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చన్నారు. అర్జీదారులు వారి అర్జీలు నమోదు చేసుకోవడానికి మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్ వెబ్సైట్ ను సంప్రదించవచ్చని సూచించారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

## మెడికల్ కాలేజీలో ప్రైవేటీకరణ నిలిపివేయాలంటూ

### - కోటి సంతకాల పోస్టర్ ఆవిష్కరణ

**పరవాడ, అక్టోబర్ 12, మేజర్‌న్యూస్:** పెందుర్తి నియోజకవర్గం రాంపురం కార్యాలయంలో పెందుర్తి మాజీ ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్ రాజ్ , నియోజకవర్గ పరిశీలకులు దంతులూరు దిలీప్ కుమార్ అధ్వర్యంలో ప్రభుత్వం మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో కోటి సంతకాల ప్రజా ఉద్యమం పోస్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఇసి సభ్యులు జరగటం చిన్న అప్పలనాయుడు, సీనియర్ నాయకులు గండి రవికుమార్, జిల్లా ఉపాధ్యక్షులు కోడిగుడ్ల దేవి సాంబ,బోకం రామానాయుడు,ఉప్పిలి కనకరాజు,మధుపద అంజి,గొర్ల రాము నాయుడు,మాజీ కార్పొరేటర్ చొప్ప నాగరాజు, రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి కోటన రాము,మండల పార్టీ అధ్యక్షులు గోరపల్లి శ్రీను,కోన రామారావు,వార్డు అధ్యక్షులు రాపర్తి మాధవరావు, తమర్ల నర్సింగ్, గండ్రెడ్డి మహాలక్ష్మి నాయుడు,దాసరి సత్తిబాబు, మెంతి మహేష్, బోరయ్య ,ఎతురాజుల నాగేశ్వరావు, మోపాడ చందు,ఎడ్ల నాయుడు,ఐడి బాబు ,సిరపురపు వాసు,మహేష్, గోవింద్ పట్నాయక్,కావాలి వాసు తదితరులు ఉన్నారు.




## స్వయంభు మల్లికార్జున స్వామి ఆలయంలో ప్రత్యేక భజనలు

**రావికమతం, అక్టోబర్ 12, మేజర్‌న్యూస్:** మేడివాడ స్వయంభు శివాలయంలో ఆదివారం రాత్రి అనకాపల్లికి చెందిన శివ భక్తులు ప్రత్యేక భజన కార్యక్రమం నిర్వహించారు. అనకాపల్లి సిద్ద లింగేశ్వర స్వామి ఆలయానికి చెందిన శివ కూటమి భక్తులు భజన కార్యక్రమం లో పాల్గొన్నారు. ప్రదోషకాలంలో 108 శివాలయాల్లో ప్రత్యేక భజనలు నిర్వహించాలని శివకోటమీ భక్తులు మొక్కుకున్నామని తెలిపారు. దీనిలో భాగంగా మేడివాడ వచ్చామన్నారు. గతంలో 108 శైవ క్షేత్రాల్లో ప్రత్యేక భజనలు తమ శివ కూటమి సభ్యులు పూర్తి చేశారన్నారు. ప్రతి నెల ఒక ఆదివారం మాత్రమే తాము ఈ విధమైన భజనలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడివాడ సూపర్ సర్పంచ్ వజ్రపు వెంకట నరసింహమూర్తి , వజ్రపు ప్రసాద్, పోలిశెట్టి కృష్ణ పరమాత్మ తదితరులు పాల్గొన్నారు.



## కూండ్రంలో అంతర్జాతీయ బాలిక దినోత్సవం

### - విద్యుర్థినులకు వ్యాస రచన పోటీలు



**అనికాపల్లి, అక్టోబర్ 12, మేజర్‌న్యూస్:** మండలం వ్యాప్తంగా శనివారం అంతర్జాతీయ బాలికల దినోత్సావాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థినులకు వ్యాస రచన పోటీలు నిర్వహించారు. దీనిలో భాగంగాం కూండ్రంలోని కూండ్రం 3 ప్రైమరీ హై స్కూల్ ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో అనికాపల్లి ప్రాజెక్ట్ ఐ.సి.డీ.ఎస్ సీడీపీఓ ప్రభావతి, ఏబీవీపీఓ శశికళ సూపర్వైజరు కృష్ణవేణి పాల్గొని బాల్యవివాహలు నిరోధించాలని, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, పౌష్టికాహరం తీసుకోవాలని, సక్సువల్ హరాస్మెంట్, చైల్డ్ హెల్ట్ లెన్ నెంబర్స్ గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో భాగంలో కిషోర్ బాలికలకు, ఆటల పోటీలు, ఎస్సే రైటింగ్, కాంపిటిషన్, డిబేట్ నిర్వహించడమైనది. అలాగే హెచ్ఎం ఎన్ ఎస్ నాయుడు, ఉపాధ్యాములు రాజు, సువర్ణ, అంగనవాడీ టీచర్ రజిత, వెంకటలక్ష్మి, పార్వతి, మహిళ పోలీసు సరస్వతి తదితరులు పాల్గోన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న మహాలక్ష్మి నాడు




**రావికమతం, అక్టోబర్ 12, మేజర్‌న్యూస్:** మండలంలో మేడివాడ హైస్కూల్ ప్రత్యేక ఉపాధ్యాయుడు బి మహాలక్ష్మి నాయుడు సర్వేపల్లి రాధాకృష్ణ ఉత్తమ ఉపాధ్యాయుడు అవార్డును ఆదివారం అందుకున్నారు. విజయవాడలో సొసైటీ ఫర్ లెర్నింగ్ టెక్నాలజీ సంస్థ నిర్వహించిన కార్యక్రమంలో ఆయనకు అవార్డు ఇచ్చి సత్కరించారు. ఈ సంస్థ రాష్ట్రవ్యాప్తంగా ఉత్తమ సేవలు అందిస్తున్న ఉపాధ్యాయులను గుర్తించి ప్రతి ఏటా అవార్డు లు అందజేస్తుంది. దీనిలో భాగంగా మండలంలో మేడివాడలో హై స్కూల్ లో పనిచేస్తున్న ప్రత్యేక ఉపాధ్యాయుడు మహాలక్ష్మి నాయుడు దివ్యాంగుల కు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు మంజూరుకు, సంక్షేమానికి, వైకల్యం నుంచి బయటపడేందుకు వైద్య సహాయం తదితర సేవలను గత కొంతకాలంగా నిరంతరంగా అందజేస్తున్నారు. దీనిని గుర్తించిన సంస్థ అవార్డును ప్రకటించింది.

## నేడు పరవాడలో మీకోసం

### - ప్రజా సమస్యల పరిష్కార వేదిక

**పరవాడ, అక్టోబర్ 12, మేజర్‌న్యూస్:** స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ప్రతి సోమవారము నిర్వహించే మీకోసం ప్రజా సమస్యల పరిష్కార వేదికను మండలంలోని ప్రజలు ఉపయోగించుకోవాలని తాసిల్దార్ బి నాగరాజు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతీ సోమవారం ఉదయం 10 గంటల నుండీ మధ్యాహ్నం 1.30 గంటల వరకు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మీకోసం ( ప్రజా సమస్యల పరిష్కార వేదిక / పిజిఆర్ఎస్) కార్యక్రమం జరుగునుంది. ఈ కార్యక్రమానికి మండలంలోని అన్ని ప్రభుత్వ శాఖల మండల స్థాయి అధికారులు అందుబాటులో ఉంటారు. కావున అర్జీదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తాసిల్దార్ నాగరాజు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రతి సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక జిల్లా కలెక్టర్ కార్యాలయం మరియు రెవెన్యూ డివిజను అధికారి, అనకాపల్లి కార్యాలయాలతో పాటు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో కూడా మీకోసం కార్యక్రమం నిర్వహిస్తున్నారు.

## ఆర్ఎస్ఎస్ లక్ష్యాలు సాధనకు సేవకులు కృషి చేయాలి

### - బ్రాండ్ ఎక్స్ కంపెనీ అధినేత దొరై స్వామి




**రావికమతం, అక్టోబర్ 12, మేజర్‌న్యూస్:** ఉన్నత ఆశయంతో నెలకొల్పిన ఆర్ఎస్ఎస్ లక్ష్యాల సాధనకు ప్రతి ఒక్క సేవకుడు కృషి చేయాలని బ్రాండ్స్ కంపెనీ అధినేత దొరై స్వామి రాజు పిలుపునిచ్చారు. ఆర్ఎస్ఎస్ జిల్లా కార్యవాహ జిపిఎస్ నాయుడు ఆధ్వర్యంలో కొత్తకోటలో ఆదివారం ఆర్ఎస్ఎస్ 100 సంవత్సరాల ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. దీనికి ముఖ్యఅతిథిగా హాజరైన దొరై స్వామి మాట్లాడుతూ హిందుత్వ సంస్కృతిని దేశ సమైక్యతను వృద్ధి చేసేందుకు, సంక్షోభ సమయంలో పౌరులకు నిస్వార్థంగా సేవలు అందించేందుకు ఈ సంస్థ స్థాపించబడిందని చెప్పారు. దీనిలో వివిధ విభాగాలలో పనిచేస్తున్న సేవకులు అందరూ లక్ష్యాల సాధనలో ముందుండాలని కోరారు ఈ కార్యక్రమంలో భాజపా రాష్ట్ర సంఘటన ప్రతినిధి నూకల మధుకర్ తదితరులు ఆర్ఎస్ఎస్ నూరేళ్ల చరిత్రను వివరించారు. అంతకుముందు కార్యకర్తలు గ్రామంలో నిర్వహించిన ర్యాలీ, కర్ర స్వాము, సూర్య నమస్కారాలు గ్రామస్థులు విశేషంగా ఆకట్టుకున్నాయి.

## 23 నుంచి జిల్లా స్థాయి చెడుగుడు పోటీలు గోడపత్రిక ఆవిష్కరణ



**మునగపాక, అక్టోబర్ 12, మేజర్‌న్యూస్:** మండలంలోని వాడ్రాపల్లి గ్రామంలో ఈనెల 23 నుంచి 25వ తేదీ వరకు జరుగు జిల్లా స్థాయి కబడ్డీ పోటీల గోడ పత్రికను ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ ఆదివారం ఆవిష్కరించారు,ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో కబడ్డీ క్రీడ పట్ల యువకులకు ప్రజలకు ఫ్రెండ్లీ వాతావరణంగా గేములను ఆడించి తిలకిస్తారని అన్నారు, దీపావళి నాగుల చవితి సందర్భంగా కబడ్డీ పోటీలకు కొయిలాడ దశావతారం,, గౌరీ, వీరాంజనేయ యూత్ సహకారంతో ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు, ఈ కార్యక్రమంలో కోయిలాడ దశావతారం, భార్గవ్, కాండ్రేగులనుక అప్పారావు, సూరిశెట్టి శివాజీ, కోయిల రాంబాబు మల్ల జోగినాయుడు, గౌరీ యూత్ సభ్యులు పాల్గొన్నారు

## రూ. 52 కోట్ల విలువ కలిగిన తొలి ప్రధాన సోలార్ రూఫ్‌టాప్ ఆర్డర్‌ను పొందిన

### : క్రాంప్టన్

**విశాఖపట్నం, అక్టోబర్ 12, మేజర్‌న్యూస్:** క్రాంప్టన్ గ్రీవ్స్ కన్స్యూమర్ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ (క్రాంప్టన్), భారతదేశంలోని ప్రముఖ కన్స్యూమర్ ఎలక్ట్రికల్ కంపెనీల్లో ఒకటి, ఈ రోజు తెలంగాణ మార్కెట్లో తన మొదటి ప్రధాన సోలార్ రూఫ్‌టాప్ ఆర్డర్‌ను రూ. 52 కోట్లతో సాధించడం ద్వారా ఒక ముఖ్యమైన మైలురాయిని చేరుకుంది. ఈ వ్యూహాత్మక చర్య, క్రాంప్టన్ బ్రాండ్ యొక్క నమ్మకమైన మరియు బలమైన పంపిణీ నెట్‌వర్క్ ద్వారా స్థిరమైన ఇంధన పరిష్కారాలలో వృద్ధిని ముందుకు నడిపించడంపై కంపెనీ నిబద్ధతను హైలైట్ చేస్తుంది. 20% కంటే ఎక్కువ వేగంతో వృద్ధి చెందుతున్న రూ. 20,000–రూ. 25,000 కోట్ల పెద్ద మరియు విస్తరిస్తున్న సోలార్ రూఫ్‌టాప్ మార్కెట్‌ను క్రాంప్టన్ సమర్థవంతంగా ప్రభావితం చేయడానికి సన్నద్ధంగా ఉంది. ఈ గణనీయమైన విజయం పెద్ద సోలార్ రూఫ్‌టాప్ విభాగంలో క్రాంప్టన్ యొక్క వ్యూహాత్మక ప్రవేశాన్ని ప్రతిబింబిస్తూ, భారతదేశ సౌర శక్తి మార్కెట్లో కంపెనీని విశ్వసనీయ మరియు నమ్మదగిన సంస్థగా నిలబెడుతుంది. సోలార్ రూఫ్‌టాప్‌లో క్రాంప్టన్ ప్రవేశం దాని మొత్తం అడ్రసబుల్ మార్కెట్ ను రూ. 75,000–1 లక్ష కోట్ల నుండి రూ. 2 లక్షల కోట్లకు గణనీయంగా విస్తరించే విస్తృత వ్యూహంతో మిళితమై ఉంది. సంయుక్త సోలార్ పంపులు మరియు సోలార్ రూఫ్‌టాప్‌ల విభాగం రూ. 40,000–రూ.50,000 కోట్ల పెద్ద అవకాశ పరిమాణాన్ని సూచిస్తుంది. క్రాంప్టన్ దాని విశ్వసనీయమైన మరియు నమ్మదగిన బ్రాండ్ మరియు విస్తృతమైన పంపిణీ నెట్వర్క్ ద్వారా ఈ వృద్ధిని పొందుతుంది. పెద్ద ఆర్డర్లు మరియు సోలార్ పంపులలో బలమైన పైప్‌లైన్‌తో కంపెనీ ఇప్పటికే బలంగా ఊపందుకుంది.

# అంతర్జాతీయ బాలిక దినోత్సవం




**శ్రీకాకుళం, అక్టోబర్ 12, మేజర్‌న్యూస్:** అంతర్జాతీయ బాలికా దినోత్సవంతేదీ 11 నుండి 18 వరకు జరుగుతున్న అంతర్జాతీయ బాలికా దినోత్సవం వారోత్సవాలను పురస్కరించుకొని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారిణి, శ్రీమతి డా౹౹ కె.అనిత ఆదేశాల మేరకు ప్రభుత్వ మహిళా కళాశాల ఆవరణలో గల ప్రభుత్వ ఎస్.సి, ఎస్.టి,బి.సి మహిళా కళాశాల వసతి గృహముల నందు శ్రీమతి డా౹౹ మేరీ కేథరిన్ , ఉప జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖాధికారిణి ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాలికా దినోత్సవం ఘనంగా నిర్వహించడమైనది.ఈ కార్యక్రమంలో భాగంగా బాలికలు శారీరకంగానూ, మానసికంగానూ, సామాజికంగా, ఆర్థికంగా అన్ని రంగాలలనూ ముందంజలో ఉండాలని, వారిపై లింగ వివక్షత చూపరాదని సేవ్ గర్ల్ చైల్డ్ భావనతో ప్రతి ఒక్కరూ వ్యవహరించాలని, బాలికల మరియు బాలుర నిష్పత్తి సమానంగా ఉండేలా చూడాలని తెలియజేశారు. బాలికలకు తమ హక్కుల పట్ల అవగాహన కల్పించడానికి లింగ వివక్షత రూపుమాపడానికి, మహిళా సాధికారత కోసం పోరాటం అనేది బాలికాదినోత్సవం యొక్క ముఖ్య లక్ష్యం. ఈ ఏడాది నేనే అమ్మాయిని, నేనే నడిపించే మార్పుని, ఆడపిల్లలను పుట్టనిద్దాం, బతకనిద్దాం, ఎదగనిద్దాం అనే నినాదంతో ర్యాలీని నిర్వహించడమైనది. డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ పి. మోహినీ రత్నకుమారి మాట్లాడుతూ, బాలికలలో పోషకాహార లోపం, మానసిక ఆరోగ్యం (ఒత్తిడి, గృహ హింస, పనిభారం), లైంగిక ఆరోగ్యం పట్ల కుటుంబ సభ్యులు అవగాహన కలిగివుండాలని తెలిపారు. స్త్రీలకు మెరుగైన విద్యా అవకాశాలు కల్పించాలని, బాల్య వివాహాలను అరికట్టాలని, నాణ్యమైన ఆరోగ్య సంరక్షణ కల్పించాలని తద్వారా కుటుంబ, సమాజ, దేశాభివృద్ధి సాధ్యపడుతుందని కనుక ప్రతీ ఒక్కరూ బాలికల ఆరోగ్యాన్ని సంరక్షించే బాధ్యతను కలిగిఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సోషల్ వర్కర్ డా? మంత్రి వెంకటస్వామి , ఎస్.సి, ఎస్.టి,బి.సి మహిళా కళాశాల వసతి గృహముల సంక్షేమ అధికారులు, శ్రీమతి ప్రమీల, సరితా, శ్రీదేవి, పూర్ణ , పి. హెచ్. ఎన్. బి. లక్ష్మి, ఎస్. అరవింద , డెమో విభాగపు సిబ్బంది సతీష్, పైడి కీర్తి, ఆనంద్, ఎ.ఎన్.ఎమ్ మరియు ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# ఫీల్డ్ కి వెళ్లరు ప్రజారోగ్యం పట్టించుకోరు

**- ఏసీ రూములకే పరిమితమైన ఫీల్డ్ సిబ్బంది**

**- వృధా అవుతున్న ఎఫ్ టి**

**- వైద్యుల సమ్మెతో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న నౌపడ పిహెచ్సి సిబ్బంది**




**సంతబొమ్మాళి, అక్టోబర్ 12, మేజర్‌న్యూస్:** ప్రతిరోజు పీహెచ్సీకి వచ్చి అటెండెన్స్ బయోమెట్రిక్ వేసుకొని ఫీల్డ్ లో తిరిగి క్రింది స్థాయి వైద్య సిబ్బంది పనితీరును ప్రజా ఆరోగ్యాన్ని పట్టించుకోవాల్సిన ఫీల్డ్ వైద్య సిబ్బంది అందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నారు . వివరాల్లోకి వెళితే నౌపడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎంపీహెచ్ఈఓ ఫీల్డ్ కు వెళ్ళకుండానే మూమెంట్ బుక్ లో వారికి నచ్చిన రూటుని రాసుకోవడం, ఏఎన్ఎం, హెల్త్ అసిస్టెంట్, ఆశల పనితీరును ఫీల్డ్ కు వెళ్లి పర్యవేక్షించాల్సి ఉన్నప్పటికీ అవేవీ పట్టించుకోకుండా ఆరోగ్య కేంద్రంలోని బసవేస్తున్నారు. వీరి పర్యవేక్షణ కొరవడంతో క్రింది స్థాయి సిబ్బంది పనితీరు అంతంతమాత్రంగానే ఉందని ఆరోపణలు వస్తున్నాయి. వైద్యాధికారులకు అడ్వాన్స్డ్ టూర్ ప్రోగ్రాం ( ఏ టీ పీ ) ఇవ్వాల్సి ఉన్నప్పటికీ అది కూడా ఇవ్వడం లేదని తెలుస్తోంది. అలాగే ఎంపీహెచ్ఈఓ ఫీల్డ్ లో తిరిగి వైద్య సిబ్బంది పనితీరు పర్యవేక్షించేందుకు ఎఫ్ టి ఏ ( ఫిక్సిడ్ ట్రావెల్ అలవెన్స్ )ఇస్తున్నప్పటికీ ప్రతి ఏడాది ఎఫ్ టి ఏ తీసుకుంటున్నారే తప్ప ప్రతీ రోజు ఫీల్డ్ కి వెళ్ళేది లేదని తెలుస్తోంది. ఫీల్డ్ లో రోగులకు పూర్తిస్థాయిలో వైద్య సేవలు అందించే లక్ష్యంతో వీరిని ప్రభుత్వం నియమించినప్పటికీ వీరి విధులు మాత్రం అంతంత మాత్రమేనని చెప్పవచ్చు. ఎంపీహెచ్ఈఓ పర్యవేక్షణ లోపంతో కొంతమంది వైద్య సిబ్బంది సకాలంలో బాధితులకు సరైన వైద్యం అందించక బాధితులు ఇబ్బందులు పడుతున్నారు. ఏదేమైనా ఎంపీహెచ్వో ఆసుపత్రికి వస్తారు.. వెళ్తారు అనే తీరు కాకుండా ప్రతిరోజు ఫీల్డ్ కి వెళ్లి వైద్య సిబ్బందితో పని చేసే విధంగా చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

### అటకెక్కిన పర్యవేక్షణ :

నౌపడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంపై గతం నుండి ఇప్పటివరకు పలుమార్లు పత్రికలలో కథనాలు వచ్చినప్పటికీ పర్యవేక్షణ మాత్రం గాడి తప్పిందని ఆరోపణలు ఉన్నాయి. ఆకస్మిక తనిఖీలు, పర్యవేక్షణ నిర్వహించాల్సిన జిల్లా వైద్యాధికారులు మౌనంగానే ఉంటూ జిల్లాకే పరిమితవుతున్నారు. గత కొన్నేళ్లగా డిఎం అండ్ హెచ్ ఓ పర్యవేక్షణ, తనిఖీలు మచ్చుకైనా లేకపోవడంతో క్రింది స్థాయి సిబ్బంది నుంచి పై స్థాయి సిబ్బంది వరకు ఇస్తారాజ్యంగా మారిందని బహిరంగ విమర్శలు ఉన్నాయి . నౌపడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఫార్మసిస్ట్, స్టాఫ్ నర్స్ కొరత ఉన్నప్పటికీ ఉన్నత స్థాయి అధికారులు చర్యలు చేపట్టకపోవడంతో జిల్లా వైద్యాధికారుల పనితీరుకు అద్దం పడుతోంది.

# మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత

**: ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి**



**నరసన్నపేట, అక్టోబర్ 12, మేజర్‌న్యూస్:** గ్రామాలలో మౌలిక వసతుల కల్పనకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి తెలిపారు. ఈ రోజు నరసన్నపేట పట్టణంలో ,12 వ వార్డు శివనగర్ కాలనీలో పరిధిలో కోటి 50 లక్షల రూపాయలతో నిర్మించిన సిమెంట్ రోడ్లు, ఇంటింటి త్రాగునీరు కోలాయి అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధి చేసే దిశగా అన్ని విధాల కృషి చేస్తున్నానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త బగ్గు అర్చన , పొందర కూరాకుల కార్పొరేషన్ చైర్మన్ దామోదర నర్సింహులు , శిమ్మ చంద్రశేఖర్,జామి వెంకట్రావు , గొద్దు చిట్టిబాబు ,ఊన్న వేంకటేశ్వరరావు , సరిపల్లి మధు , సాసుపల్లి కృష్ణ బాబు ,భైరి భాస్కరరావు ,బోయిన సతీష్ , కింజరాపు రామారావు ,బలగ ప్రహర్ష ,గొలివి రామారావు ,రావాడ గణపతిరావు , మొయ్యి హరికృష్ణ ,గొలివి గణేష్ ,కేలం చీరంజివి, వారణాసి రమేష్ మరియు కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# తహసీల్దార్ పై దాడి బాధాకరం

**కొత్తూరు, అక్టోబర్ 12, మేజర్‌న్యూస్:** విధి నిర్వహణలో ఉన్న తహసీల్దార్ కె బాలకృష్ణ పై దాడి చేయడం అనుమానషమని ఎ పి యన్ జి ఓ సంఘం కొత్తూరు తాలుకా అధ్యక్ష కార్యదర్శులు అల్లు తిరుపతి రావు, ఇప్పిలి జానకి రామయ్య ఒక ప్రకటన లో ఖండించారు.ఇటు వంటి చర్యలు జరగ కుండా చూడాలని, వారు కోరారు.

# శక్తి యాప్ తో అన్నివేళలా రక్షణ

**- శక్తి టీం1 ఇంచార్జ్ అరుణ కుమారి**




**శ్రీకాకుళం, అక్టోబర్ 12, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణలో శక్తియాప్ అవగాహన కార్యక్రమాన్ని ఆదివారం శక్తి టీం 1 ఇంచార్జ్, ఏఎస్ఐ అరుణ కుమారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రయాణికులకు శక్తియాప్ ఉపయోగాలను వివరించి యాప్ డౌన్లోడ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి మహిళా చరవాణిలో శక్తి యాప్ నిక్షిప్తం చేసుకోవాలని, యాప్ లోని టోల్ ఫ్రీ నెంబర్లు అత్యవసర సమాచారాన్ని పోలీసులకు అందిస్తాయని, తక్షణ సహాయాన్ని అందుకునేందుకు ఉపయోగపడుతుందని వివరించారు. శక్తియాప్ చరవానిలో ఉంటే రక్షకభటుడు మన వెంటే ఉన్నట్టే అని అన్నారు. మహిళా బాలికా సంరక్షణ చట్టాలు, పోక్షో చట్టం, యాంటీ డ్రగ్స్, ట్రాఫిక్ చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో శక్తి టీం సభ్యులు పాల్గొన్నారు.

# ఆపద సమయంలో శక్తియాప్ తో ఆసరా



**నరసన్నపేట, అక్టోబర్ 12, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పట్టణంలోని ఒక ప్రైవేట్ కళాశాలలో శక్తి అవగాహన కార్యక్రమాన్ని శక్తి టీం ఇన్చార్జ్ గిరిధర్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. విద్యార్థులకు శక్తి ఉపయోగాలను వివరించారు. శక్తి యాప్ టోల్ ఫ్రీ నెంబర్లు పనితీరు, అత్యవసర సమయంలో ఉపయోగపడే విధానాలను విద్యార్థులకు డెమో రూపంలో వివరించారు.యాంటీ డ్రగ్స్, పోక్సో చట్టం, ట్రాఫిక్ చట్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రభుత్వం అత్యధిక టెక్నాలజీతో శక్తి యాప్ రూపొందించిందని, ఆపద తక్షణ సమాచారాన్ని పోలీసులకు అందించేందుకు యాప్ పని చేస్తుందని వివరించారు. శక్తి టీం సభ్యులు నారాయణ, జనా, ద్రాక్షాయిని, కళాశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు..

# జిల్లాస్థాయి సాఫ్ట్ బాల్ సెలక్షన్ పోటీ



**శ్రీకాకుళం, అక్టోబర్ 12, మేజర్‌న్యూస్:** సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ స్టేట్ సెక్రటరీ డాక్టర్ సూర శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శ్రీకాకుళం జిల్లా సాఫ్ట్‌బాల్ సెలక్షన్ పోటీలు ఘనంగా నిర్వహించబడినాయి. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా వివిధ మండలాల నుండి వచ్చిన యువ క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. క్రీడా ప్రతిభను ప్రోత్సహించడం, రాష్ట్రస్థాయి పోటీలకు ఉత్తమ ఆటగాళ్లను ఎంపిక చేయడం లక్ష్యంగా ఈ సెలక్షన్ పోటీలు నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా డాక్టర్ సూర శ్రీనివాసరావు మాట్లాడుతూ ఛ “జిల్లా స్థాయిలో క్రీడా కార్యక్రమాలు యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందిస్తాయి. రాష్ట్ర స్థాయి, జాతీయ స్థాయిలో మెరుగైన ప్రదర్శన చూపేలా ప్రతి ఆటగాడు శ్రమించాలి” అని అన్నారు. కార్యక్రమంలో క్రీడా నిర్వాహకులు, తల్లిదండ్రులు, పాల్గొని ఆటగాళ్లను అభినందించారు.

# 108 లో గర్భిణీ ప్రసవం



**నరసన్నపేట, అక్టోబర్ 12, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మండలం జమ్ము జంక్షన్ వద్ద వచ్చేసరికి గర్భిణికి అధిక నొప్పులు ప్రారంభమయ్యాయి. పరిస్థితి గమనించిన 108 సిబ్బంది రాంబాబు హరికృష్ణ మహిళల సహాయంతో ప్రసవం చేయించారు. సుఖ ప్రసవం జరిగి తల్లి, బిడ్డ క్షేమంగా ఉండడంతో కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. 108 సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఆపత్కాల సమయంలో ఆదుకున్న 108 సిబ్బంది రాంబాబు, హరికృష్ణ పలువురు అభినందించారు.

## ఆదిమ జాతి గిరిజనులకు దుస్తులు పంపిణీ



**అరకులోయ, అక్టోబర్ 12, మేజర్‌న్యూస్:** ఆదిమ జాతి నిరుపేద గిరిజనులకు(పిటిజి)మానవ హక్కుల నేర నిరోధక సంఘం (హెచ్ఆర్ఏసిఏ)ముఖ్య ప్రతినిధి కె.కృష్ణకుమారి ఆదివారం దుస్తులు పంపిణీ చేశారు. మండలంలోని సుంకరమెట్ట పంచాయతీ, పిరిబంధ గ్రామానికి చెందిన ఆదిమ జాతి గిరిజన మహిళలు,చిన్నారులకు ఆమె దుస్తులు అందజేశారు. సుంకరమెట్టలో ప్రతి ఆదివారం జరిగే వారపు సంత రోజు హెచ్ఆర్ఏసిఏ ప్రతినిధి కె. కృష్ణకుమారి పిరిబంధ గ్రామాన్ని సందర్శించి ఆదిమ జాతి గిరిజన కుటుంబాల బాగోగులను స్వయంగా తెలుసుకున్న అనంతరం దుస్తుల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా కె. కృష్ణకుమారికు ఆదిమ జాతి గిరిజనులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఆర్ఏసిఏ వైస్ ప్రెసిడెంట్ కె.సింహాచలం,సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం భూ కబ్జా

### : గాలి నరేంద్ర, బిడ్డ లక్ష్మణ్ దందా



**అనంతగిరి, అక్టోబర్ 12, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ అధినేతలు, జిల్లా అధికారులు మా పక్షాన ఉన్నారు కావున మమ్మల్ని ఎవరు ఏమి చేయలేరు. అని నరేంద్ర, లక్ష్మణ్ , NR పురం, భీంపోలు, గుమ్మకోట, గరుగుబెల్లి, రోంపల్లి, ఈ ఐదు పంచాయతీలో నాన్ షెడ్యూల్ గ్రామాలో ప్రభుత్వం పేరు చెప్పుకొని అక్కడ ఉన్న రెవెన్యూ అధికారుల దగ్గరా వెళ్లి మీడియా రిపోర్టులమని మరియు నాయకులు అనే పేరుతో బెదిరించి రికార్డులు తీసుకొని అమాయక గిరిజనులు ఎవ్వరు ఉన్నారు అని తెలుసుకొని ఈ భూమి రికార్డులో లేదు అని డబ్బులు ఇవ్వకపోతే ఆన్లైన్ అవ్వదు అని కావున వేరే వాళ్ల పేర్లు ఉంది డబ్బులు ఇస్తే నీ పేరునా ఉంటుంది లేకపోతే నీ భూమీ నీకు దక్కదు అని బెదిరిస్తారు. ముడుపులు ఇచ్చినా తర్వాత. వాళ్లను వదిలిపెడతారు. ఎవరైనా ప్రభుత్వ అధికారులు నరేంద్ర,లక్ష్మణ్ మాట వినకపోతే ప్రభుత్వ పెద్దల నుండి ఫోన్ చేయిస్తారు. అనంతగిరి మండలంలో అనేక మంది ప్రభుత్వ ఉద్యోగులు దగ్గరా కూడ ముడుపులు చెల్లిస్తేనే ప్రశాంతముగా డ్యూటీ చేసుకొనిస్తారు అదివారం నాడు భీంపోలు పంచాయతీలో ప్రభుత్వ నాయకులు మరియు రిపోర్టర్లు అయిన గాలి నరేంద్రలికొత్తూరుపంచాయతీ బిడ్డ లక్ష్మణ్‌లి గుమ్మ పంచాయతీదురియ గణేష్ గుమ్మా పంచాయతీ వీరమల్లు శివ అనే టీడీపీ నాయకులు భూమి వదలండి లేకపోతే చంపేస్తాము అని 2 నెలల నుండి బెదిరించారు వినపోవడంతో భూ బాధిత కుటుంబం అయిన మాదాల దేముడు అల్లుడు అయిన దుర్య అప్పలస్వామి పాడి ఈశ్వరరావు దేముడు కూతురు అయిన గంగా కు మేము కొనుకున్నాము అని చెపుతున్నారు డాక్యుమెంట్స్ చూపెట్టమంటే నీకెందుకు చూపెట్టాలని బెదిరిస్తువు భూమి దగ్గరకు వెళ్లి దాడి చేయడం జరిగింది ఈ భూమి వదలపోతే మిమ్మల్ని చంపేస్తామని హెచ్చరిస్తున్నారు. ఈ అనంతగిరి మండలంలోని వీరి యొక్క బాధితులు అనేకమంది ఉన్నారు కావున ప్రభుత్వ పెద్దలు వీళ్ళపై చర్య తీసుకోవాల్సిందిగా బాధిత కుటుంబాలుకు ప్రభుత్వాన్ని కోరుచున్నము.

## ఉపాధ్యాయ సమస్యలకు త్వరలో పరిష్కారం



**నరసన్నపేట, అక్టోబర్ 12, మేజర్‌న్యూస్:** ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ గాది శ్రీనివాసలు నాయుడు శనివారం ఒక ప్రైవేటు కార్యక్రమానికి హాజరయ్యేందుకు నరసన్నపేట వచ్చిన సందర్భంగా నరసన్నపేట ఉపాధ్యాయ సంఘ ప్రతినిధులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఉపాధ్యాయ సమస్యలపై ఈ సందర్భంగా ఎమ్మెల్సీ స్పందిస్తూ జనవరి నాటికి ఉపాధ్యాయ సమస్యలన్నీ పరిష్కారం అవుతాయని, ఆర్థిక పరమైన సమస్యలు కూడా కొంతమేర పూర్తవుతాయని తెలియజేశారు. ఎమ్మెల్సీ ని కలిసిన వారిలో ఏపీటీఎఫ్ ప్రతినిధి కేశవరావు, పిఆర్టియు ప్రతినిధి వేణు, వాసుదేవరావు ఇతర నాయకులు పాల్గొన్నారు.

## కూటమి ప్ర్రభుత్వంలో అధికారులపై దాడులు



**కొత్తూరు, అక్టోబర్ 12, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం అధికారం లోనికి వచ్చిన తర్వాత అధికారులపై దాడులు పెరిగాయని వైసీపీ యస్ సి సెల్ జిల్లా కార్యదర్శి గంధవరపు నాగేంద్ర అన్నారు, ఆయన ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో మాట్లాడుతూ కొత్తూరు తహసీల్దార్ పై కొంతమంది వ్యక్తులు దాడి చేయడం పై సమావేశం తీవ్రంగా ఖండించింది. ప్రభుత్వం అధికారం లోనికి వచ్చి పదిహేను నెలలు గడుస్తున్నా దళిత అధికారుల పై అనేక దాడులు జరుగు తున్నాయని వాటిని దళిత సంఘాలు, వైసీపీ నేతలు ఖండించాలని పిలుపునిచ్చారు. కొత్తూరు మండల వైసీపీ యస్ సి సెల్ కన్వీనర్ మురపాక శంకర రావు,కోపరేటివ్ సొసైటీ మాజీ అధ్యక్షులు చింతాడ సూర్య నారాయణ,యర్లంకి ధర్మరావు సొంట్యా న తమ్మినాయుడు,తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల17న పాడేరులో చలో కలెక్టరేట్



**అరకులోయ, అక్టోబర్ 12, మేజర్‌న్యూస్:** ఈ నెల17వ తేదీ శుక్రవారం పాడేరులో చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు అల్లూరి సీతారామరాజు జిల్లా ఆదివాసీ గిరిజన సంఘం ప్రధాన కార్యదర్శి పొద్దు. బాలదేవ్ తెలిపారు. అరకు లోయ నియోజకవర్గ కేంద్రంలో గిరిజనులు హైడ్రో పవర్ ప్రాజెక్టు వ్యతిరేక ర్యాలీ ఆదివారం నిర్వహించారు. జిల్లా ఆదివాసీ గిరిజన సంఘం,అల్లూరి జిల్లా హైడ్రో పవర్ ప్రాజెక్టు వ్యతిరేక పోరాట కమిటీ సంయుక్తంగా నిర్వహించిన భారీ ర్యాలీ అరకులోయ ముఖ ద్వారం వద్ద ప్రారంభమై ప్రధాన రహదారి మీదుగా స్థానిక మండల రెవెన్యూ కార్యాలయం వరకు కొనసాగింది. ఈ భారీ ప్రదర్శనలో గిరిజనులు పెద్ద ఎత్తున కూటమి ప్రభుత్వానికి, బడా కంపెనీల యాజమాన్యానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా అల్లూరి జిల్లా ఆదివాసీ గిరిజన సంఘం ప్రధాన కార్యదర్శి పొద్దు. బాలదేవ్ మాట్లాడుతూ హైడ్రో పవర్ ప్రాజెక్టుల నిర్మాణాలకు వ్యతిరేకంగా తలపెట్టిన చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఆదివాసీల జీవితాలను సర్వనాశనం చేసే హైడ్రో పవర్ ప్రాజెక్టు లకు వ్యతిరేకంగా చేపడుతున్న చలో కలెక్టరేట్ కార్యక్రమంలో ప్రతి ఒక్క గిరిజనుడు తప్పనిసరిగా పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. అరకులోయలో అల్లూరి జిల్లా ఆదివాసీ గిరిజన సంఘం,హైడ్రోపవర్ ప్రాజెక్టు వ్యతిరేక పోరాట కమిటీ సంయుక్తంగా ఆదివారం నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని చేపట్టి నిరసన వ్యక్తం చేయాలని తీర్మానించినట్టు ఆయన చెప్పారు. గిరిజన ప్రాంతంలో హైడ్రో పవర్ ప్రాజెక్టుల నిర్మాణ పనులను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్టు రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ మంత్రి గుమ్మడి. సంధ్యారాణి పాడేరులో ప్రకటించి పది రోజులు గడువక ముందే సీలేరులో హైడ్రో పవర్ ప్రాజెక్టు నిర్మాణ పనులకు సంబంధించి భూమి పూజ నిర్వహించడం గిరిజనులను దగా చేయడమే అవుతుందన్నారు. బాధ్యత గల గిరిజన మంత్రి మాయమాటలతో గిరిజనులను మోసం చేయడానికే అటువంటి ప్రకటన విడుదల చేసిందని ఆయన విమర్శించారు. ఎవరి అనుమతి లేకుండా సీలేరులో నవయుగ కంపెనీ భూమి పూజ ఎలా నిర్వహించిందని ఆయన ప్రశ్నించారు. గిరిజనుల ఆమోదం లేకుండా, వారి అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోకుండా హైడ్రో పవర్ ప్రాజెక్టుల నిర్మాణ పనులు ప్రారంభం కావంటూ అరకులోయలో ప్రత్యేకంగా ఇటీవల కాలంలో నిర్వహించిన సమావేశంలో అల్లూరి జిల్లా కలెక్టర్ ఏఎస్. దినేష్ కుమార్ ప్రకటించిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఈ ప్రాంతంలో గిరిజన చట్టాలను ఉల్లంఘించి,వారి హక్కులను కాలరాసి హైడ్రో పవర్ ప్రాజెక్టుల నిర్మాణం చేపడితే గిరిజనులు అడ్డుకోవడానికి సిద్ధంగా ఉన్నారని ఆయన స్పష్టం చేశారు. హైడ్రో పవర్ ప్రాజెక్టుల నిర్మాణాలను గిరిజనులు వ్యతిరేకిస్తున్న నేపథ్యంలో ఈ ప్రాజెక్టుల నిర్మాణాలకు సంబంధించిన2,13,51 జీవోలను,ఒప్పందాలను వెంటనే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఇప్పటికైన పెదకోట,చిట్టం వలస,గుజ్జెలి,ఎర్రవరం,సీలేరు తదితర ప్రాంతాల్లో హైడ్రో పవర్ ప్రాజెక్టుల నిర్మాణాలను నిలిపి వేస్తున్నట్లు నవయుగ బడా కంపెనీ బహిరంగంగా వెంటనే ఆమోదయోగ్యమైన ఒక ప్రకటన చేయాలని పొద్దు. బాలదేవ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అల్లూరి జిల్లా ఆదివాసీ గిరిజన సంఘం హైడ్రోపవర్ ప్రాజెక్ట్ వ్యతిరేక పోరాట జిల్లా కమిటీ నాయకులు కొండలరావు, దశరథ్, సురేష్ కుమార్, స్వామి, నర్సింగ్, బుజ్జిబాబు, పార్వతి,జమున, సింహాద్రి, రాజారావు,రామచంద్ర,సురేష్, కిండంగి. రామారావు తదితరులు పాల్గొన్నారు.

## బస్సు సౌకర్యం ఏర్పాటు చేయాలని జనసేన ఇన్చార్జ్ సూర్యచంద్రకు వినతి

**నర్సీపట్నం, అక్టోబర్ 12, మేజర్‌న్యూస్:** మా గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని నాతవరం మండలం గొలుగొండపేట గ్రామస్థులు ఆదివారం జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ రాజాన వీరసూర్యచంద్రకు వినతిపత్రం అందజేశారు. తమ గ్రామంతో పాటు చుట్టుపక్కల గ్రామాలైన అల్లిపూడి, వెదురుపల్లి, చిక్కుడుపాలెం గ్రామాలు కలిపి 10వేల జనాభా ఉందన్నారు. కానీ కనీసం ఒక్క ఆర్టీసి బస్సు కూడా కాని పరిస్థితి నెలకొందని వివరించారు. దీంతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని వాపోయారు. మా గ్రామం నుంచి నాతవరంకు ఏడు కిలో మీటర్లు, మరో వైపు కోటనందూరుకు ఏడు కిలో మీటర్లు దూరంలో నిత్యం లారీలు, స్కూల్ బస్సులు తిరుగుతు ఉంటాయని, కానీ ఆర్టీసి బస్సు సౌకర్యం లేదన్నారు. ప్రజలు సరైన సమయానికి ప్రయాణించలేక తీవ్ర అవస్థలు పడుతున్నారని చెప్పారు. కావున నర్సీపట్నం నుంచి తాండవ జంక్షన్ నాతవరం మీదుగా చిక్కుడుపాలెం, గొలుగొండపేట, వెదురుపల్లి, అల్లిపూడి, కోటనందూరు,



తునికి ఆర్టీసి బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు. దీనిపై స్పందించిన సూర్యచంద్ర నర్సీపట్నం డిపో మేనేజర్ స్వయంగా ఫోన్లో మాట్లాడారు. మేనేజర్ సానుకూలంగా స్పందించారని సూర్యచంద్ర తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు పోలుపర్తి శ్రీనివాస్, మాకిరెడ్డి వెంటరమణ, గొలుగొండపేట గ్రామస్థులు బాలరాజు, అంకంరెడ్డి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# కోటి సంతకాల సేకరణ పోస్టర్ ఆవిష్కరణ..



**విశాఖపట్నం, అక్టోబర్ 12, మేజర్‌న్యూస్:** ఆంధ్రయూనివర్సిటీ ఆవరణలో ఇనటెక్చుయల్ విభాగం ఆధ్వర్యంలో ఆదివారం వై ఎస్ ఆర్ సిపి కోటి సంతకాల సేకరణ, ప్రజా ఉద్యమం లో భాగంగా పోస్టర్ విడుదల చెయడం జరిగింది.ఈ సందర్బంగా ఇనటెక్చ్యుల్ విభాగం జిల్లా అధ్యక్షులు దేవరకొండ మార్కండేయులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో ప్రధానంగా తెలుగు దేశం ప్రభుత్వం తప్పుడు ప్రచారాలు చేస్తోందని ఆరోపించారు.మేధావులు గ్రహించవల్సింది ప్రదానంగా మాజీ ముఖ్యమంత్రి, వై ఎస్ ఆర్ సి పి అధ్యక్షులు వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి కరోనా సందర్భంగా ఏర్పడిన స్థితులను వాటిని దృష్టిలో పెట్టుకొని రాష్ట్రం లో అట్టడుగు వర్గాల వారికి వైద్య సదుపాయం అందుబాటులో వుండాలని,సరాసారి 16మెడికల్ కాలేజిల నిర్మాణానికి చెపట్టడం జరిగిందన్నారు.సాక్షత్తు అసెంబ్లీ స్పీకర్ ఐన అయ్యన పాత్రుడు జీ.వో,లు లేవని నిర్మాణంలో లేవని అసెంబ్లీలో తప్పుగా మాట్లాడడం దేవాలయం లాంటి అసెంబ్లీ ని అవమాన పర్చినట్టేనన్నారు.మద్యం పాలసి, మద్యం షాపులు అతిసుందరంగా ప్రవేశపెట్టి సామాన్యల ప్రాణాలతో ఆడుకుంటున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఇంటెలెక్టుయల్ విభాగం అధ్యక్షులు పిల్లా అప్పారావు,ప్రధాన కార్యదర్శి జీవెజి సురేష్,ఉత్తర కార్యదర్శి జి రాధాకృష్ణ,ఆంధ్రయునివర్శిటి విద్యార్థి నాయకుడు మోహన్,దక్షిణ నాయకులు ఎం డి జాఫర్ అలీ,దక్షిణ కార్యదర్శి విజయ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## స్కూల్ గేమ్స్ లో స్వర్ణ, సిల్వర్ మెడల్స్ సాధించిన గంగవరం బాలిక



**గాజువాక, అక్టోబర్ 12, మేజర్‌న్యూస్:** విశాఖ నగరంలోని వుడా పార్కులో ఎస్ జి ఎఫ్ ఐ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా సెప్టెంబర్ 20, 21 తేదీల్లో జిల్లాస్థాయి గవర్నమెంటు నిర్వహించింది. ఈ టోర్నమెంట్ లో 8 నుంచి 10 సంవత్సరాల వయసు గ్రూపులో గంగవరం గ్రామానికి చెందిన కంబాల కార్తిక రెండు ఈవెంట్స్ లో పాల్గొని గోల్డ్, సిల్వర్ మెడల్స్ సాధించింది. రోలర్ స్కేటింగ్ ఫెడరేషన్ ఇండియా సెప్టెంబర్ 28 29 30 తేదీలలో జిల్లాస్థాయి స్కేటింగ్ కాంపిటీషన్ నిర్వహించగా ఈ కాంపిటీషన్లో కంబాల కార్తిక 8-10 ఏజ్ గ్రూప్ క్యాటగిరి లో మూడు ఈవెంట్స్ లో పాల్గొని రెండు గోల్డ్ మెడల్స్ ఒక సిల్వర్ మెడల్ సాధించింది. త్వరలో జరగబోయే ఎస్ జి ఎఫ్.. ఆర్ఎస్ఎఫ్ఐ రాష్ట్రస్థాయి స్కేటింగ్ కాంపిటీషన్ కి విశాఖ నుంచి కంబాల కార్తిక ఎంపిక అయ్యారు. స్టేట్ కాంపిటీషన్లో మరియు నేషనల్ కాంపిటీషన్లో విశాఖ నుంచి కంబాల కార్తిక ఎన్నో ఎన్నెన్నో విజయాలు సాధించాలని మన రాష్ట్రానికి, మన విశాఖకు జిల్లా మరియు తన పుట్టిన ఊరు గంగవరం గ్రామానికి మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని మహావిశాఖ నగర డిప్యూటీ మేయ దల్లి గోవిందరెడ్డి కోరుతూ బాలికను అభినందించారు. కార్తీక తండ్రి గంగాధర్త, తల్లి సునీత, సోదరుడు సోరియా శ్రీహన్, పెద్దమ్మ రామలక్ష్మి మిగతా కుటుంబ సభ్యులకు డిప్యూటీ మేయర్ గోవింద్ రెడ్డి ప్రత్యేకమైన అభినందనలు తెలియజేశారు . ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, 64 వార్డు ప్రెసిడెంట్, విశాఖ జిల్లా మాజీ పార్లమెంట్ అధికార ప్రతినిధి చోడి పిల్లి ముసలయ్య పాల్గొన్నారు.

# మరణించి నలుగురుకి ప్రాణం పోసిన అన్నపూర్ణ..



(విశాఖ సిటీ : మేజర్ న్యూస్)

**●బ్రెయిన్ డెడ్ అయిన అన్నపూర్ణ నుంచి అవయవాలు సేకరించిన విమ్స్ వైద్యులు**

**●మరో అవయవ దానం కేసు చేసి చరిత్ర సృష్టించిన విమ్స్**

**●గ్రీన్ ఛానెల్ కి సహకరించిన సీపీ కి కృతజ్ఞతలు తెలిపిన వైద్యులు**

మరణించి కూడా నలుగురి జీవితాల్లో చిరంజీవిలా జీవిస్తున్నది ఆమె..తన కుటుంబానికి తీవ్ర దుఃఖాన్ని నింపిన వ్యక్తి మరో నలుగురి కుటుంబాలకు మాత్రం సంతోషాన్ని పంచారు.. ఆ కుటుంబం ఆడ దిక్కును కోల్పోయిన బాధలో ఉన్నప్పటికీ ఇతరుల కుటుంబాల్లో నూతన వెలుగులు నింపాలని అవయవ దానం చేసేందుకు ముందుకు వచ్చి అందరి చేత అభినందనలు పొందుతున్నారు... వివరాల్లోకి వెళితే విశాఖ లోని విశాలాక్షినగర్ కు చెందిన కే అన్నపూర్ణ (50) శనివారం హనుమంతువాక వద్ద రోడ్ క్రాస్ చేస్తుండగా ఒక బైక్ వచ్చి ఢీ కొట్టటంతో తీవ్ర రక్తస్రావం జరగటంతో విమ్స్ ఆస్పత్రికి తరలించారు..ఆమెను రక్షించేందుకు ఆస్పత్రి వైద్య బృందం తీవ్రంగా శ్రమించారు.. అయినప్పటికీ ఆమె ఆరోగ్యం క్షీణించడంతో బ్రెయిన్ డెడ్ అయినట్లు వైద్య బృందం ప్రకటించారు.. వైద్య బృందం వారి కుటుంబ సభ్యులకు మరియు బంధువులకు అవయవదానం గురించి అవగాహన కల్పించారు. వారు అంగీకారం తెలపటంతో ఈ సమాచారాన్ని జీవన్ దాన్ రాష్ట్ర కోఆర్డినేటర్, విమ్స్ డైరెక్టర్ డాక్టర్ కే రాంబాబు దృష్టికి తీసుకుని వెళ్ళగా ఆయన అవయవాలను స్వీకరించేందుకు అనుమతులను జారీ చేశారు.. అనంతరం బ్రెయిన్ డెడ్ అయిన ఆమె నుంచి లీవర్, ఊపిరితిత్తులు మరియు కార్నియా స్వీకరించారు. జీవన్ దాన్ ప్రోటోకాల్ ప్రకారం సీనియార్టీ లిస్టును అనుసరించి అవయవాలను పలు ఆసుపత్రులకు కేటాయించారు.ఇతరుల జీవితాల్లో వెలుగులు నింపినందుకు గర్వంగా ఉందని మృతురాలి కుటుంబ సభ్యులు తెలిపారు. స్థానిక ప్రజలు వారి కుటుంబ సభ్యులను అభినందించారు.

### సీపీ కి కృతజ్ఞతలు

గ్రీన్ ఛానల్ ద్వారా అవయవాలు తరలింపు అన్నపూర్ణ నుంచి స్వీకరించిన అవయవాలను గ్రీన్ ఛానల్ ద్వారా హైదరాబాద్ లోని ఒక ఆసుపత్రికి తరలించారు. నగర పోలీస్ కమిషనర్ సహకారంతో ప్రత్యేక ఎస్కార్ట్ ద్వారా అవయవాలను విమానాశ్రయానికి తరలించారు. అవయవాలను తరలించే సమయంలో విమ్స్ సిబ్బంది ఘన వీడ్కోలు పలికారు.

### విమ్స్ లో మరో అవయవ దానం..

డైరెక్టర్ డాక్టర్ కే రాంబాబు ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆరోగ్య రంగంలో లివర్ ట్రాన్సప్లాంటేషన్ చేసి చరిత్ర సృష్టించిన విమ్స్ ఆస్పత్రి మరో ఘనతను చేరుకుంది. రాష్ట్రంలో ఏ ప్రభుత్వ ఆసుపత్రికి సాధ్యం కాని విధంగా విమ్స్ ఆస్పత్రి ఇప్పటికే ఆరు బ్రెయిన్ డెడ్ కేసులను ప్రకటించి వారి నుంచి అవయవాలను సేకరించి పదుల సంఖ్యలో నూతన జీవితాలను ప్రసాదించింది. విమ్స్ ఆస్పత్రి నందు ప్రత్యేకంగా జీవన్ దాన్ పై అవగాహన కలిగించేందుకు ఒక బృందాన్ని ఏర్పాటు చేయటం. అవయవ దానంపై విస్తృతంగా అవగాహన కల్పించడం వల్లనే విమ్స్ ఆసుపత్రి ఈ ఘనత సాధించగలిగింది.

### అవయవ దానం చేయటం అభినందనీయం...

-డాక్టర్ కే రాంబాబు, డైరెక్టర్ విమ్స్ మరియు జీవనదాన్ రాష్ట్ర కోఆర్డినేటర్ అన్నపూర్ణ కుటుంబం తీవ్ర దుఃఖములో కూడా ఇతరుల కుటుంబాల్లో ఆనందాలు నింపాలనే ఉద్దేశంతో అవయవ దానానికి ముందుకు రావడం అభినందనీయం. అవయవ దానంపై ఇప్పుడిప్పుడే ప్రజల్లో ఉన్న అపోహలు తొలగి అవయవాలు దానం చేసేందుకు ముందుకు వస్తున్నారు. అయినా అవయవాల కోసం రాష్ట్రవ్యాప్తంగా సుమారు 5000 మంది రోగులు ఎదురుచూస్తున్నారు.. ప్రతి ఆసుపత్రుల్లో కూడా జీవనదాన్ కోసం ఒక ప్రత్యేక వైద్య బృందాన్ని ఏర్పాటు చేస్తే బ్రెయిన్ డెడ్ అయిన వ్యక్తుల నుంచి అవయవాలను స్వీకరించే అవకాశం ఉంటుంది.. తద్వారా ఎంతో మందికి నూతన జీవితాలను ప్రసాదించవచ్చు.. సేకరించిన అవయవాలను గ్రీన్ ఛానల్ ద్వారా పంపేందుకు సహకరించిన పోలీస్ శాఖకు.. అవయవదానానికి ప్రోత్సహించిన వైద్య బృందానికి.. ముందుకు వచ్చిన కుటుంబ సభ్యులకు ప్రత్యేక అభినందనలు

## నేడు జివిఎంసి లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

**విశాఖపట్నం, అక్టోబర్ 12, మేజర్‌న్యూస్:** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోను, అన్ని జోనల్ కార్యాలయాలలోనూ "ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం" 2025 సోమవారం ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు నిర్వహించబడునని విశాఖ నగర మేయర్ పీలా శ్రీనివాసరావు, జివిఎంసి కమిషనర్ కేతన్ గార్గ్ పత్రికా ప్రకటన ద్వారా ఆదివారం తెలిపారు. కావున, నగరంలో పారిశుద్ధ్యం, పట్టణ ప్రణాళిక విభాగం, నీటి సరఫరా, వీధి దీపాలు,హారికల్చర్, రెవిన్యూ, యు సి డి, ఇంజినీరింగ్ మొదలగు జీవీఎంసీ విభాగాలకు సంబంధించిన సమస్యలపై అక్టోబర్ 13 వ తేదీ సోమవారం ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో నగర ప్రజలు అర్జీల ద్వారా సమస్యలను తెలియపరుచుకోవచ్చునని నగర ప్రజలకు విశాఖ నగర మేయర్ పీలా శ్రీనివాసరావు, జివిఎంసి కమిషనర్ కేతన్ గార్గ్ తెలియచేశారు.

## లోకేష్ కు స్వాగతం పలికిన వీఎంఆర్డీఏ చైర్మన్



(మేజర్ న్యూస్, సిటీ బ్యూరో)

నగర పర్యటన లో భాగంగా ఆదివారం విశాఖ విమానాశ్రయానికి చేరుకున్న రాష్ట్ర ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి గౌరవనీయులు శ్రీ నారా లోకేష్ గారికి స్వాగతం పలికిన చైర్మన్ శ్రీ ఎం వి ప్రణవ్ గోపాల్.

## అన్నదానానికి వాసుపల్లి పదివేలు రూపాయలు వితరణ



**విశాఖపట్నం, అక్టోబర్ 12, మేజర్‌న్యూస్:** దక్షిణ నియోజకవర్గం 39వ వార్డులో దేవి శరన్నవరాత్రులు పురస్కరించుకొని నిర్వహించనున్న మహా అన్నదానానికి మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ రూ.10,000 విరాళం అందజేశారు. ఆసీలమెట్ట కార్యాలయంలో ఉత్సవ కమిటీ సభ్యులకు వైయస్సార్సీపి 39 వ వార్డు అధ్యక్షుడు ముజీబ్ ఖాన్ ఆధ్వర్యంలో పదివేల నగదును అందజేశారు. ఈ సందర్భంగా వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడుతూ కుల మతాలు అతీతంగా దక్షిణ నియోజకవర్గంలో భిన్నత్వంలో ఏకత్వంగా అన్ని పండుగలు ఘనంగా జరుగుతాయన్నారు. ఏడాది దసరా ఉత్సవాలు కూడా దక్షిణ నియోజకవర్గంలో అంబరాన్నంటాయన్నారు. వైయస్ఆర్సీపీ 39 వ వార్డు అధ్యక్షుడు, ముస్లిం విభాగం నాయకులు ముజీబ్ ఖాన్ దసరా అన్నదాన కార్యక్రమంలో భాగస్వామ్యం అవుతూ ముందుకు రావడం అభినందనీయమన్నారు. పేదవాడి ఆకలి నింపే ఏ కార్యక్రమానికైనా తాను ముందు ఉంటానని, అలాగే తనతో నడిచే వైఎస్ఆర్సిపి దక్షిణ శ్రేణులు కూడా కలిసి నడవడం ఆనందదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ సెల్ చైర్మన్ జాన్ వెస్లీ, వార్డు అధ్యక్షుడు పీతల వాసు వైఎస్ఆర్సిపి నాయకులు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.